సూర్య 18 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 9 జూన్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 227
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ట శుద్ధ త్రయోదశి ఉ.8.55, విశాఖ మ.3.19 వర్జ్యం రా.7.43 నుంచి 9.29 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.23 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.59 నుంచి 3.51 వరకు

## 11 ఏళ్లుగా ప్రభుత్వంలో
# నారీశక్తి

- సాయుధ దళాలతో సహా అన్ని రంగాలలో మహిళలు స్ఫూర్తి ప్రదాతలు
- మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- జన్ ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ కార్యక్రమాలు
- ఆడపిల్లలు ఉన్నతంగా ఎదిగేందుకు బేటీ బచావో, బేటీ పడావో
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేర్లతో ఇళ్లు
- మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు
- మరిన్ని పథకాల అమలుకు యోచన
- 11 ఏళ్లలో ఎన్డీప ప్రభుత్వం సాధించిన విజయాలెన్నో
- ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ



6 లో

మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ సర్కార్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. మహిళల నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రస్తావించారు.

## 6000 దాటిన కోవిడ్ కేసులు



6 లో

### రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు

భారతదేశంలో కోవిడ్-19 కేసులు చాప కింద నీరులా పెరుగుతున్నాయి. దేశంలో కరోనా కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది. ఆదివారం విడుదల చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత 48 గంటల్లో 769 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి,

## డెమొక్రాట్లకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు



6 లో

- ఎలాన్ మస్క్‌కు ట్రంప్ వార్నింగ్
- ఇద్దరి మధ్య మరింత ముదిరిన వివాదం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ట్రంప్ సర్కార్ తీసుకువచ్చిన బిగ్, బ్యూటిఫుల్ బిల్‌పై ఇరువురు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేసుకున్నారు.

## తమిళనాడు, బెంగాల్లో బీజేపీ సర్కార్ షురూ



- అవినీతిలో అన్ని హద్దుల్ని దాటిన డీఎంకే, సీఎం ఎంకే స్టాలిన్
- కేంద్రం హోమ్ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

వివరాలు-6లో

## ప్రాంతాలు వేరైనా
# మనమంతా ఒక్కటే

- తెలుగుజాతిని నెంబర్ వన్ చేయడమే ధ్యేయం
- దత్తాత్రేయ రాజకీయ జీవితం అందరికీ ఆదర్శనీయం
- తెలుగు రాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే
- అలయ్ బలయ్‌తో అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు
- దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణకు అతిథిగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



2 లో

ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే. తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలపడమే ధ్యేయం. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడైన పీవీ నరసింహారావు ఈ గడ్డపై పుట్టిన బిడ్డే. ఈ శిల్పకళా వేదిక పేరు వినగానే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. తెలుగుజాతిని ఏవిధంగా అగ్రస్థానంలో పెట్టాలని ఆలోచన చేసినప్పుడు హైటెక్ సిటీతో హైదరాబాద్ అభివృద్ధికి నాందిపలికాం.

## పాక్ మంకుపట్టు..

- భద్రతా మండలిలో సభ్య దేశాల అసంతృప్తి..!
- టెర్రరిజానికి చిరునామాగా ఉన్న పాకిస్థాన్‌కు వైస్ చైర్మన్ హోదానా?
- సభ్య దేశాలకు తలనొప్పిగా మారిన వ్యవహారం

6 లో

## బలూచ్ ప్రజల అణిచివేతకు కొత్త చట్టం



6 లో

- బలూచిస్తాన్ ఉద్యమాన్ని అణిచేందుకు పాకిస్తాన్ ప్లాన్
- చట్టాన్ని వ్యతిరేకిస్తున్న హక్కుల సంఘాలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాజ్‌భవన్‌లో నూతన
# మంత్రుల ప్రమాణ స్వీకారం

### మూడు సామాజిక వర్గాలకు ప్రాధాన్యత







తెలంగాణ మంత్రివర్గంలో మూడు కొత్త ముఖాలు చోటు దక్కించుకున్నాయి. ఆదివారం రాజ్‌వన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో జీవి వివేక్ వెంకట స్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.చెన్నూరు ఎమ్మెల్యే అయిన జీవి వివేక్ వెంకట స్వామి ఎస్సీ వర్గానికి చెందినవారు.

- తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ
- నూతన మంత్రులు, డిప్యూటీ స్పీకర్ నియామకం
- వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు
- శాసనసభ ఉపసభాపతిగా రామచంద్రు నాయక్ నియామకం
- ఈ నలుగురు నేతలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

వివరాలు-3లో

## కాళేశ్వరం కమిషన్ ముందుకు
# దోషిగా వెళ్లలేదు



- సాక్షిగానే వెళ్శాను
- కాంగ్రెస్ దాడిని తిప్పి కొట్టాలి
- ఎంపీ ఈటల రాజేందర్

వివరాలు-3లో

## బడుగులకే మంత్రి పదవులు
# కట్టబెట్టడం హర్షణీయం

- పార్టీ, ప్రభుత్వ పదవులలో సామాజిక న్యాయం అమలుకు రాహుల్ గాంధీ ప్రయత్నించడం అభినందనీయం
- కులగనన తర్వాత ఎవరి వాటా వారికి దక్కాలని రాహుల్ గాంధీ సంకల్పం చారిత్రాత్మకం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

3 లో

## అంతా ఇంతే!




అయితే సారుకు అన్ని దారులూ తెరిచే ఉన్నాయ్

## రాహుల్‌ను ప్రజలు
# తిరస్కరించారు



6 లో

- రాహుల్ గాంధీ రిగ్గింగ్ ఆరోపణలపై ఫడ్నవీస్ ఫైర్..
- మహారాష్ట్రని అవమానిస్తే చూస్తూ ఊరుకోం అంటూ వార్నింగ్

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం తీవ్ర విమర్శలు చేశారు.

## మాగంటి గోపీనాథ్ మృతికి
# రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పలు పార్టీల రాజకీయ నేతల సంతాపం



3 లో

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల రాష్ట్ర రాజకీయ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచిన ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేశారు. మాగంటి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మేలు కోసం పని చేసిన మాగంటి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మాగంటికి
# లోకేష్ నివాళి



ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ,ఆయన సతీమణి బ్రాహ్మణి నేడు మరణించిన మాగంటి భౌతికాయానికి నివాళులర్పించారు. జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి నివాసానికి వచ్చిన ఈ దంపతులు మాగంటి పార్థీవ దేహంపై పుష్ప గుచ్ఛలు ఉంచి అంజలి ఘటించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృాఎతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన అకాల మరణం పొందడం బాధాకరమని అన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ
# అల్లర్లు



6 లో

- 5 రోజుల పాటు ఇంటర్‌నెట్ నిషేధం

రావణకాష్టంలా రగులుతున్న మణిపుర్లో నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వం మరోసారి ఇంటర్నెట్పై నిషేధం విధించింది. మైతేయ్ నేత అరంబాయి టెంగోల్ అరెస్టు తర్వాత భారీ ఆందోళనలు చెలరేగడంతో 5 జిల్లాల్లో ఐదు రోజుల పాటు వీసాట్, సహా ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను నిలిపివేయాలని ఆదేశించింది.



# మాగంటి పార్థివ దేహానికి కేసీఆర్ శ్రద్ధాంజలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) ఆయన మాదాపూర్ నివాసానికి చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించారు. పుష్పాంజలులు అర్పించి, మాగంటి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో మునిగిన గోపీనాథ్ కుటుంబ సభ్యులను ఓదార్చిన కేసీఆర్ భార్యను, కుమారుడు వాత్సల్యానాథ్ను దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృదుస్వభావి, ఆప్త మిత్రుడైన గోపీనాథ్ మృతదేహాన్ని చూసిన కేసీఆర్ కంటతడి పెట్టారు. ఇదిలా ఉండగా, గత కొన్ని రోజులుగా మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు రావు సమీక్షిస్తూ కుటుంబానికి అండగా నిలిచారు. మృతిపై సమాచారాన్ని సమీక్షిస్తూ, వైద్యుల నుంచి వివరాలు తీసుకుంటూ ఉన్నారు. మాగంటి మృతదేహాన్ని సందర్శించిన పార్టీ కీలక నేతలు కూడా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీలు కే.ఆర్. సురేశ్ రెడ్డి, బొల్లం దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, డా. సంజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత, కొత్తా ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జోగినపల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, జీవన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు హాజరై తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇక పార్టీకి సేవలందించిన మాగంటి గోపీనాథ్ను గుర్తుచేసుకుంటూ రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చిరుమల్ల రాకేశ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రావుల శ్రీధర్ రెడ్డి తదితర నాయకులు కూడా కేసీఆర్ వెంట ఉండి నివాళులర్పించారు.

రాష్ట్ర రాజకీయ రంగానికీ తీరని లోటుగా పార్టీలో గాఢ విషాదాన్ని మిగిల్చింది.

# బీసీలను వంచిస్తే తగిన బుద్ధి చెబుతాం

- మంత్రి పదవులలో బీసీలను మోసం చేసిన సర్కార్
- బీసీ, ఎంబీసీ, డీఎన్టీ శాఖలను ఏర్పాటు చేయాలి
- 42% వాటా అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి లక్ష కోట్లు విడుదల చేయాలి
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రెండో విడత మంత్రివర్గ విస్తరణలో బీసీలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మోసం చేస్తున్నారని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం బీసీ మేలు కొలువు యాత్రలో మంత్రివర్గ విస్తరణ విషయమై జక్కని సంజయ్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలను అన్ని రంగాల్లో 42% వాటా ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేబినెట్ విషయా గతంలో రెండు, ప్రస్తుతం ఒకటే స్థానంతో మొత్తం మూడు స్థానాలతో సరిపెట్టి బీసీలను వంచిస్తుందని ఈ వైఖరిని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సరి చేసుకోవాలని లేని పక్షంలో బీసీల తిరుగుబాటును చూడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన చాలా హామీలు అమలు చేయాల్సి ఉన్నదని అన్నారు, 2023 ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు సమతుల్యమైన అభివృద్ధి ఫలాల కోసం వెనుకబడిన తరగతుల శాఖ, అత్యంత వెనుకబడిన తరగతుల శాఖ, సంచార జాతర శాఖను ఏర్పాటు చేస్తామన్నారని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి లక్ష కోట్లు ఐదు సంవత్సరాల్లో విడుదల చేస్తామన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఏబిసిడి వర్గీకరణ ద్వారా ఎన్నికల నిర్వహిస్తామని, ఇది రాష్ట్రంలో మూడు మెగా పవర్లూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారని, పవర్ లూం పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి 90% సబ్సిడీ అందజేస్తామన్నారని అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని వాటి హామీల విషయంలో మోసం చేయడమే కాక, మంత్రి పదవుల విషయంలో, కార్పొరేషన్ పదవుల విషయంలో, ప్రభుత్వ కాంట్రాక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి అంశంలో బీసీలను మోసం చేస్తూ వస్తున్నారని, గతంలో ఎమ్మెల్యే స్థానాలు, ఎంపీ సీట్లు కేటాయింపులు కూడా మోసాలు జరిగాయని, ప్రస్తుతం బీసీలను మోసం చేస్తూ 42% రిజర్వేషన్లు స్థానిక సంస్థలు అమలు చేయకుండానే ఎన్నికలు పెట్టే ఆలోచన కూడా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను వారి వైఖరిని మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. బీసీల బాగు కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ పోరాటం చేస్తుందని గత రెండు సంవత్సరాలుగా నిర్విరామ పోరాటాలు చేశామని, రాష్ట్రంలో కుల గణన కోసం 42% రిజర్వేషన్లు అమలు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశామని, దేశవ్యాప్త కుల గణన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశామని అలాగే ప్రస్తుతం బీసీల ఐక్యత కోసం గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేయడం కోసం బీసీ మేలుకొలుపు యాత్ర వాంకిడి నుంచి అలంపూర్ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యక్ష పోరాటం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల సన్నాహక సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని గత పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి వులిపలువుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. మంచిర్యాల జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు మిట్టపెల్లి మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు




ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.

**సన్నాహక కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఎనిమిది మందితో ఏర్పడిన ఈ కమిటీకి కన్వీనర్ గా మిట్టపెల్లి మధు(సూర్య), కో-కన్వీనర్లుగా సత్యగౌడ్(నేటిధాత్రి), కె.వెంకటస్వామి(ప్రజాపాలన), కె.రవి (దిశ), సభ్యులుగా ఎం. భీమయ్య (సూర్య), సుమన్(హెచ్ ఎం టీవీ), ఎం.రాజు(95టీవీ), కె.శ్రీనివాస్ (సూర్య) తదితరులున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి ఈ నెలాఖరులో జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.

# అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమ సంస్కారాలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించారు మరోవైపు ఏఐజీ హాస్పిటల్ నుంచి మాగంటి గోపీనాథ్ పార్థి దేహాన్ని మాదాపూర్ కావూరి హిల్స్లోని మాగంటి నివాసానికి తరలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆస్పత్రికి చేరుకుని గోపీనాథ్ భౌతికకాయాన్ని అక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు మాగంటి నివాసానికి తరలి వస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆయన అకాల మరణం హైదరాబాద్ నగర ప్రజలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, మాగంటి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని.. శోకార్తులైన ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కవిత అన్నారు. కూకట్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బాధాకరమని.. ఆయనతో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నుంచి తామిద్దరం కలిసి పని చేశామని.. గత నెల 22వ మాగంటి చివరిగా తనతో మాట్లాడారని తెలిపారు. ఆరోగ్య సమస్యల గురించి చెబుతూ చాలా ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మంచి రాజకీయ నాయకుడిని కోల్పోయామని, గోపీనాథ్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం అత్యంత బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని రాజ్యసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. మాగంటి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. గోపినాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని రావుల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు..ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. గోపీనాథ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే

- తెలుగుజాతిని నెంబర్ వన్ చేయడమే ధ్యేయం
- దత్తాత్రేయ రాజకీయ జీవితం అందరికీ ఆదర్శనీయం
- తెలుగు రాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే
- అలయ్ బలయ్‌తో అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు
- దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణకు అతిథిగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే. తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలపడమే ధ్యేయం. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన పీవీ నరసింహారావు ఈ గడ్డపై పుట్టిన బిడ్డే. ఈ శిల్పకళ వేదిక పేరు వినగానే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. తెలుగుజాతిని ఏవిధంగా అగ్రస్థానంలో పెట్టాలని ఆలోచన చేసినప్పుడు హైటెక్ సిటీతో హైదరాబాద్ అభివృద్ధికి నాందిపలికాం. అప్పటి ప్రధాని వాజ్‌పేయ్‌తో హైటెక్ సిటీని ప్రారంభించి ఐటీ, టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఆ సమయంలో మన వారసత్వాన్ని మరిచిపోకూడదని చెన్నారెడ్డిని కలిసి ఈ స్థలం ఇవ్వాలని కోరగా వెంటనే ఇచ్చారు. దీంతో వెంటనే శిల్పకళా వేదిక, శిల్పారామం రెండూ అభివృద్ధి చేశాం. ఓ వైపు హైటెక్ సిటీ మరోవైపు ఐటీ కంపెనీలు... మధ్యలో శిల్పకళా వేదిక, శిల్పారామం ఏర్పాటు చేశాం. బిల్ క్లింటన్ వచ్చిన సమయంలో హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు కొత్తగా సైబరాబాద్ నిర్మాణానికి రూపకల్పన చేశాం. రాజకీయాల్లో మనం చేసిన మంచి పనులతో ప్రజలకు ఫలితాలు వచ్చినప్పుడు దానికి మించిన ఆనందం ఉండదు. భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రధాని మోదీ తీసుకున్నారు. తెలుగుజాతిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనం తీసుకోవాలి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు అతిథిగా హాజరయ్యారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా పుస్తకం ఉందని సీఎం కొనియాడారు.

**అజాత శత్రువు దత్తన్న**

జెంటిల్ మేన్ ప్రతిరూపం దత్తాత్రేయ, ఆయనకు విరోధులు అంటూ ఉండరు. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా దత్తాత్రేయ ఎదిగిన తీరు ఆదర్శనీయం. ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావడం నాకు సంతోషంగా ఉంది. మీ అందర్నీ చూడగానే నాకు ఎక్కడలేని సంతోషం వచ్చింది. 40 ఏళ్ల నాటి పాతరోజులు నాకు గుర్తొచ్చాయి. ఎమర్జెన్సీ రోజుల నుంచి దివిసీమ ఉప్పెన వరకూ దత్తాత్రేయ సేవలు అందించారు. సాధారణ స్వయం సేవక్ నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారు. ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలున్నాయి. దత్తాత్రేయ పేరుకే హిందుత్వం, ఆయన మతం భారతీయం, కోరుకున్నది జనహితం, అనుసరించేది లౌకికవాదం, పాటించేది మత సామరస్యం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అలయ్ బలయ్‌తో ఐకమత్యం**

దత్తాత్రేయ ప్రతి ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమంతో అన్ని రాజకీయ పార్టీల నేతలను ఒక్క తాటిపైకి తీసుకొస్తున్నారు. ఆ కార్యక్రమాన్ని ఐక్యమత్యానికి వేదికగా చేశారు. దత్తాత్రేయకు విరోధులు ఉండరు. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు , ఆదర్శ రాజకీయ జీవితం అంటే బండారు దత్తాత్రేయ గుర్తొస్తారు. ఒక్క రాత్రిలో ప్రకృతి విలయతాండవం చేసి లక్షలాదిమందిని తుడిచిపెట్టేసిన దృశ్యాలు చూస్తానని కానీ, అక్కడ శవాలను ఏరుతూ, బతికున్న వారి దాహార్తి తీరుస్తూ కొన్ని వారాలపాటు సేవ చేయాల్సి వస్తుందని అంతకుముందెప్పుడూ ఊహించలేదు అని ఆయన ఆత్మకథలో రాశారు. ఆ మాటలు ఆయన జీవితంలో చేసిన సేవలను తెలియజేస్తాయి.

**లేఖలు రాయడంలో బ్రాండ్ అంబాసిడర్**

దత్తాత్రేయ బీజేపీ కార్యకర్తగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా, హిమాచల్ ప్రదేశ్, హర్యానా గవర్నర్‌గా సేవలందించారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే నిబద్ధత ఆయన సొంతం. అన్ని పార్టీల నేతలను కలుపుకునే హుందాతనం ఆయనది. అందుకే ఉన్నతస్థానంలో ఉన్నా ఎప్పుడూ సాధారణ కార్యకర్తగానే పనిచేస్తారు. ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జైలు జీవితం కూడా అనుభవించారు. ప్రధాని మోదీ పుస్తక సందేశంలో.... ఎమర్జెన్సీ రోజుల్లో దత్తాత్రేయ పోరాటాన్ని ప్రశంసించారు. బండారు జీవితంలో 65 ఏళ్ల ప్రజాసేవలోనే ఉన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు, ముఖ్యమంత్రులకు లేఖలు రాసేవారు. లేఖలు రాయడంలో ఆయన బ్రాండ్ అంబాసిడర్. నేను సీఎంగా ఉన్నప్పుడు దత్తాత్రేయ ఎన్ని లేఖలు రాశారో నాకే గుర్తులేదు. అని చంద్రబాబు అన్నారు.

**పదవులకే వన్నె తెచ్చిన దత్తాత్రేయ**

1991లో దత్తాత్రేయ మొదటిసారి ఎంపీ అయ్యారు. 1996లో ఏపీ బీజేపీ అధ్యక్షుడయ్యారు. 1999, 2002, 2003, 2014లో అధ్యక్షుడిగా సేవలు అందించారు. బండారు దత్తాత్రేయ 2004లో బీజేపీ జాతీయ కార్యదర్శిగా, 2013లో జాతీయ ఉపాధ్యక్షుడిగా అలాగే రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా, ఓబీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేశారు.

2021 నుంచి హర్యానా గవర్నర్ గా పనిచేస్తున్నారు. ఆయన జీవితం, దృఎక్పథం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా పుస్తకం ఉంది.

ఏదైనా మాట్లాడాలంటే వ్యక్తిత్వం ఉండాలి. ధైర్యంగా సందేశం ఇవ్వాలంటే ఒక చరిత్ర ఉండాలి. ఈ రెండూ దత్తాత్రేయకు ఉన్నాయి. ఉత్తర, దక్షిణ భారతదేశంలో పనిచేసి ప్రజలతో మమేకం అయ్యారు.





నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో

# చేప ప్రసాదం ప్రారంభం



.తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆస్తమా నివారణకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మృగశిర కార్తి సందర్భంగా చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తిని కుటుంబం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్కు చేప ప్రసాదం అందించగా, ఆయన వెంట రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, సీనియర్ నేత మధుయాష్కి గౌడ్, కర్ణాటక ఎమ్మెల్సీ మంజునాథ్ పాల్గొన్నారు. బత్తిని కుటుంబం 170 సంవత్సరాలుగా లక్షలాది మందికి చేప ప్రసాదం పంపిణీ చేస్తూ నిరంతర సేవా ధారాలో ముందుండటం పట్ల మంత్రి పొన్నం ప్రశంసలు కురిపించారు. దూద్ బౌలి వద్ద ప్రారంభమైన ఈ సంప్రదాయం ఇప్పుడు నాంపల్లి ఎగ్జిబిషన్ స్థాయికి చేరడం గర్వకారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలతో చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు మంత్రి వెల్లడించారు. భద్రత, మంచినీటి వసతి, క్యూ లైన్లు, వైద్య సదుపాయాలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో భోజన ఏర్పాట్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. మృగశిర కార్తి రోజున చేప ప్రసాదం సేవ చేస్తూ వచ్చే బత్తిని కుటుంబానికి అత్యున్నత సత్కారం దక్కాలని కోరారు. వర్షాలు సమృద్ధిగా కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. స్వచ్ఛందంగా పనిచేస్తున్న డిపార్ట్మెంట్లు, సేవా సంస్థలకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. 48 గంటల పాటు నిరంతరంగా జరిగే ఈ మహాసేవా కార్యక్రమంలో ప్రజలు శాంతిగా, ఆరోగ్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కిషన్ రెడ్డి లక్ష్యంగా ఎమ్మెల్యే రాజా సింగ్ పరోక్ష విమర్శలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పందించారు. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి పరోక్ష విమర్శలు చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ.. పరోక్ష విమర్శలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డి సహాయం అడుగుతున్న వారికి చెవులు ఉన్నా.. వినపడవని అన్నారు. నోరు ఉందని కానీ చెప్పరంటూ రాజా సింగ్ ఎద్దేవా చేశారు. అలాంటి మహానుభావులను అడిగితే ఏం సహాయం చేస్తారని ఎమ్మెల్యే రాజాసింగ్ పరోక్షంగా విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య కొంత కాలంగా కోల్డ్ వార్ జరుగుతున్నట్లు బీజేపీలో అంతర్గతంగా ఓ చర్చ నడుస్తోంది. దీనిపై పలు సందర్భాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విలేకర్లు ప్రశ్నించినా.. అలాంటివి పార్టీలో లేవని కొట్టిపారేశారు. అయితే పార్టీలో చిన్నచిన్న పొరపొచ్చాలు ఉన్నా వాటిని సరి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని తామే పరిష్కరించుకుంటామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కానీ చాలా కాలంగా కిషన్ రెడ్డి విషయంలో ఎమ్మెల్యే రాజా సింగ్ భిన్న వైఖరిని అవలంబిస్తున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనూ అభ్యర్థిని బీజేపీలో అందరూ సమర్థిస్తే.. రాజాసింగ్ మాత్రం బాహాటంగానే విమర్శించారు. దీంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యే రాజాసింగ్ను సముదాయించిన విషయం విదితమే. అనంతరం పలు సందర్భాల్లో సైతం కిషన్ రెడ్డిని రాజా సింగ్ పరోక్షంగా విమర్శించిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. అయితే వారి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ ఎటు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే. ఇంకోవైపు ఎమ్మెల్యే రాజా సింగ్ వైఖరిపై పార్టీ అగ్రనాయకత్వం గుర్రగా ఉన్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగా ఇటీవల ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నాలు సైతం జరిగాయి. ఆ క్రమంలో రాష్ట్ర నాయకత్వంతో కేంద్రంలోని పార్టీ అగ్రనాయకత్వం చర్చలు జరిపింది. కానీ ఎందుకో.. మళ్లీ అగ్రనాయకత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

# ఎస్టీలకు హాస్టళ్లు పెంచాలి

- గ్రేటర్ పరిధిలో విద్యార్థుల సంఖ్య పెరిగింది
- 15 బాలికల, 10 బాలుర హాస్టల్స్ మంజూరు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా కాలేజీ హాస్టల్ను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేక రాశారు. హైదరాబాద్ లో 15 ఎస్టీ కాలేజీ బాలికల, 10 ఎస్టీ కాలేజీ బాలుర హాస్టల్స్ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో మంజూరు చేయాలన్నారు.

**హాస్టల్ సీట్లు దొరకక చదువు మనుకుంటున్న విద్యార్థులు**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో కాలేజీ కోర్సులు చదివే ఎస్టీ అమ్మాయిల, అబ్బాయిల హాస్టల్స్ 25 లోపుగా యున్నవి ఇవి ఏ మాత్రం సరిపోవు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంజనీరింగ్, డిగ్రీ పీజీ పార్మసీ కాలేజీలు వేల సంఖ్యలో ఉన్న వి. ఎస్టీ అమ్మాయిలకు, అబ్బాయిలకు ఇవి ఏ మాత్రం సరిపోవడం లేదు. పైగా ఎస్సీ/ ఎస్టీల విద్యార్థులకు ప్రైవేట్ హాస్టల్స్ లో నెలకు 5వేల ఖర్చుపెట్టి చదివే ఆర్థిక స్తోమత లేదు. పైగా ఎస్సీ/ఎస్టీలకు అద్దె ఇల్లు కూడా ఇవ్వడం లేదు. పైగా అద్దె రూములు తీసుకొని చదవాలంటే ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కోతున్నారు సామాజిక వివక్షతో సమాజం ఇంకా చిన్న చూపు చూస్తుంది. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్య చదవడానికి ముందుకు వస్తున్నారు. వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు కొందరు హాస్టల్ సీట్లు దొరకక చదువు మానేస్తున్నారు. ఒక వైపు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను చదువుకోవడానికి అనేక పదకాలు ప్రకటిస్తుంది. కావున తమరు చొరవ తీసుకోవాలన్నారు కాలేజీ కోర్సులు చదివే, ఎస్టీ అమ్మాయిలకు హైదరాబాద్ 5, రంగారెడ్డి 4, మేడ్చల్ 4 కాలేజ్ హాస్టల్స్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిదిలో మంజూరు చేయాలి. ఎస్టీ అబ్బాయిలకు హైదరాబాద్. రంగారెడ్డి మేడ్చల్ కాలేజీ హాస్టల్ గ్రేటర్ హైదరాబాద్ పరిదిలో హైదరాబాద్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## అలక బూనిన రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎట్టకేలకు అంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన ఏడాదిన్నరకు మళ్లీ కేబినెట్ విస్తరించారు. ఆదివారం జరిగిన కేబినెట్ విస్తరణలో ముచ్చటగా ముగ్గురికే రేవంత్ రెడ్డి కేబినెట్లో చోటు దక్కింది. దీంతో తమకు మంత్రి పదవులు వస్తాయని భావించిన పలువురి ఆశలు ఆడియాసలు అయినాయి. దీంతో వారంత అలక వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రంగంలోకి దిగి బుజ్జగింపు పర్వానికి తెర తీశారు. ఆ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లు ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నివాసానికి చేరుకుని.. ఆయన్ని బుజ్జగించారు. ప్రస్తుత పరిస్థితులు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా అలకబూనిన నేతలకు బుజ్జగించే ప్రయత్నం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. మా మొరను పార్టీ అధిష్టానం వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో కొట్లాడటం జరిగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు లేకుండా మేం పని చేయలేమని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల డిమాండ్ మేరకు మంత్రి పదవి అడుగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని కాపాడింది మేమేనని సందర్భంగా ఆయన వివరించారు. మంత్రి పదవి వచ్చినా.. రాకున్నా.. పార్టీ లైన్లోనే ఉంటామని కుండ బద్దలు కొట్టారు. పొరపాట్లు చేయవద్దని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నామని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్లకు మంత్రి పదవులు ఇస్తే.. కార్యకర్తలు బాధపడతారని పేర్కొన్నారు. తప్పులు చేయకుండా పార్టీ లైన్లో పని చేయాలని ఆయన పార్టీ కేడర్కు సూచించారు. వ్యక్తిగత నిర్ణయం తీసుకోవద్దని తెలిపారు. పది ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొట్లాడి అధికారంలోకి వచ్చాక పార్టీకి నష్టం జరుగుతోందన్నారు. పార్టీకి చెప్పదలచుకున్న విషయాన్ని చెప్పానని స్పష్టం చేశారు. పదవి త్యాగానికి కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మరోవైపు మంత్రి పదవి రాకపోవడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్, మంత్రి జి వివేక్.. కోమటిరెడ్డి రాజగోపాలడ్డితో భేటీ అయ్యారు.

# రాజ్‌భవన్‌లో నూతన మంత్రుల ప్రమాణ స్వీకారం







## మూడు సామాజిక వర్గాలకు ప్రాధాన్యత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి :తెలంగాణ మంత్రివర్గంలో మూడు కొత్త ముఖాలు చోటు దక్కించుకున్నాయి. ఆదివారం రాజ్భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో జీవి వివేక్ వెంకట స్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.చెన్నూరు ఎమ్మెల్యే అయిన జీవి వివేక్ వెంకట స్వామి ఎస్సీ వర్గానికి చెందినవారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ మాదిగ వర్గానికి చెందగా, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు. సామాజిక న్యాయాన్ని నిలబెట్టే లక్ష్యంతో మంత్రివర్గ విస్తరణ చేపట్టినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు దోర్నకల్ ఎమ్మెల్యే రామచందనాయక్ శాసనసభ ఉప సభాపతిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అనుభవం, సామాజిక ప్రతినిధిత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన ఎంపిక చేశారని సమాచారం.ప్రమాణ స్వీకారానంతరం కొత్త మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పని చేయాలని వారికి సూచించారు. మంత్రివర్గ విస్తరణతో పాలనకు కొత్త ఉత్సాహం వచ్చిందని నాయకులు వ్యాఖ్యానించారు.పాలక పక్షం నుండి సామాజిక సమతుల్యతకు ఇది నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఉంటుందన్న దానికి ఈ విస్తరణ ఓ ఉదాహరణగా నిలిచిందని అభిప్రాయపడుతున్నారు.

# మాగంటి గోపీనాథ్ మృతి పట్ల రాష్ట్రవ్యాప్తంగా దిగ్భ్రాంతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల రాష్ట్ర రాజకీయ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. అనారోగ్యంతో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, రాజకీయ నేతల సంతాపం

బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచిన ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేశారు.మాగంటి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మేలు కోసం పని చేసిన మాగంటి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి గోపీనాథ్ గారు విశేష సేవలందించారని, కిందిస్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నేతగా ప్రశంసించారు. ఆయన కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు.రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి సేవలందించిన మాగంటి మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాగంటి గారి పార్థివదేహానికి నివాళులర్పించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తుదిశ్వాస విడిచిన విషయాన్ని గుర్తు చేస్తూ, రాజకీయాల్లో కిందిస్థాయి నుంచి ఎదిగిన ప్రజానాయకుడని కొనియాడారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు గోపీనాథ్ నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో పరామర్శించాను. ఆరోగ్యం మెరుగవుతోందని ఆశగా అనిపించింది. కానీ ఈ వార్త హఠాత్తా కలచివేసింది అన్నారు. మాగంటి సేవాపరివృత్తి, మానవత్వం, ప్రజల పట్ల నిబద్ధతను ఉదహరిస్తూ, ఆయన మిత్రత్వాన్ని తలచుకున్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాగంటి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... మాగంటి గారి హఠాన్మరణం తను జీర్ణించుకోలేని విషాదంగా నిలిచిందన్నారు. కింది స్థాయి నుంచి వచ్చి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.మాగంటి మరణం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికే కాక, తెలంగాణ రాజకీయ రంగానికీ తీరని లోటుగా నిలుస్తుందన్నదిలో ఎవరికీ సందేహం లేదు. ప్రజలతో అనుబంధం, వారిపట్ల నిబద్ధత ఆయనను విశిష్ట నాయకుడిగా తీర్చిదిద్దింది

# కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదు

- సాక్షిగానే వెళ్ళాను
- కాంగ్రెస్ దాడిని తిప్పి కొట్టాలి
- ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాళేశ్వరం కమిషన్ ముందు తాను దోషిగా వెళ్లలేదని, కేవలం సాక్షిగానే వెళ్లానని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యశాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేంద్ మాట్లాడుతూ 50 లక్షల ప్రజలు 30 లక్షల ఓట్లు కలిగిన జిల్లా మన మల్కాజ్గిరి జిల్లా. నన్ను అత్యధిక మెజారిటీతో కూడా గెలిపించింది మీరే అని అన్నారు.
కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద దాడి చేస్తారు ఈ దాడులను తిప్పి కొట్టే సత్తా మీకే ఉండాలి. నేను కమిషన్ దగ్గరికి దోషిగా వెళ్లలేదు సాక్షి గా వెళ్లాను.నువ్వు ఆర్థిక మంత్రిగా ఉన్నావంట కదా నువ్వు తప్పకుండా కమిషన్ ముందుకు సాక్షిగా రావాలి అన్నారు. నేను తప్పకుండా వస్తాను. మా పార్టీ ,కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాది. మోడీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ. సొంత మంత్రులే జైలుకు పోయారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు.. ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్ ను బయట పెట్టండి, మీకు చేతకాకపోతే సిబిఐ కి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తాము. ఇప్పుడున్న కమిషన్ను ఆరుసార్లు పొడిగించారు... దోషులను బయట పెట్టకపోతే నీకు శిక్ష తప్పదు.2021 లో నేను టిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాను అని అంటున్నారు కానీ నన్ను మెడ పెట్టుకొని బయటకు గెంటాడు కేసీఆర్. కరోనా కష్ట కాలంలో పరపతి మించి సర్వీస్ చేసింది గుర్తు తెచ్చుకోవాలి. ఒకటే రాత్రలో దొంగ ఎలా అయ్యానో కూడా చెప్పాలి.ఏడ్చే ప్రజలకు కన్నీరు తుడిచేదే ప్రభుత్వం. ప్రభుత్వమంటే గూడు కట్టించేది. హైడ్రా, మూసి పేరుతో ఇల్లు కూలగొడతా ఉంటే మూడు నెలలపాటు బస్తీల వెంట తిరిగి వారి ఆవేదన విన్నాము. నల్ల చెరువులో బుచ్చమ్మ సూసైడ్ చేసుకున్న తర్వాత ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమైంది. హైడ్రా, మూసి, లగిచర్ల ఇలాంటి ఘటనలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు.పేపర్లలో పిచ్చిపిచ్చి రాతలు కథనాలు రాయించుకుని తృప్తి పడుతున్నాడు. నిజాయితీతో నిబద్ధతతో ఉన్న పార్టీ మాది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీగా ప్రజల పక్షాన నిలబడి వారికి తోడుగా ఉంటూ వారికోసం పోరాటం చేస్తుంది. ఆ పార్టీని చూశాం ఈ పార్టీని చూశాం రాబోయే కాలంలో మాకు కావలసింది భారతీయ జనతా పార్టీ అంటున్నారు ప్రజలు. 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతం నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగేలా మోడీ చేశారు. రాబోయే కాలంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని నాకు నమ్మకం ఉంది. మోడీ నాయకత్వంలో ఏ సుదూరమైన కలలు కంటున్నామో అవన్నీటికి మనం చేరువులో ఉన్నాము.ప్రజలు మీటింగ్లు పెడితే లీడర్లు అవ్వరు వాళ్ల సమస్యల్లో మనం ఇన్వాల్వ్ అయితే మనల్ని



నమ్ముతారు. ప్రజలకు అవసరమైన పని ఏదైనా ఉంటే నాట్ పాసిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండొద్దు మనం ఎప్పుడు వారికి అందుబాటులో ఉండాలి. నా డివిజన్ అధ్యక్షుడు నార్త్ లో ఒక ఎమ్మెల్యే కంటే ఎక్కువ. వారు 24 గంటలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోతే ఆ డివిజన్ లో పార్టీ వృద్ధి చెందడానికి ఆస్కారం లేదు. గుర్తుపెట్టుకోండి ఎప్పుడు మనం నిప్పులాగా ఉండాలి సందర్భం వస్తే మాత్రం పులిబిడ్డ లాగా మాట్లాడాలన్నారు.

## సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూలో నిర్భయంగా ముందుకు సాగాలి

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సివిల్ సర్వీసెస్ లో ఎంపికైన అభ్యర్థులు నిర్భయంగా ముందుకు వెళ్లి సక్సెస్ సాధించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు సూచించారు. ఆదివారం కృష్ణ ప్రసాద్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఇటీవల సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన అభ్యర్థులు భవిష్యత్తులో వెళ్లే ఇంటర్వ్యూలకు హాజరయ్యే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవలంబించాల్సిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో ఐఏఎస్ అధికారులు ఎం గోపాలకృష్ణ, బీపీ ఆచార్య, వి.ఎన్ విష్ణు, చక్రపాణి, డాక్టర్ అనంత పద్మనాభరావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీ గణేష్, డాక్టర్ భవాని శంకర్, పి కృష్ణ ప్రసాద్, ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన అభ్యర్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ సర్వీసులకు వెళ్లేవారు తీసుకోవలసిన జాగ్రత్తలు ఓరల్ ఇంటర్వ్యూలో చెప్పాల్సిన జవాబులు ఏ విధంగా ఇవ్వాలనే విషయాలను సూచించారు. సివిల్ సర్వీసెస్ కి వెళ్లే అభ్యర్థులు ఉద్యోగుల కోసం కాకుండా బాధ్యతతో కూడిన విధంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఈ విషయాలను ఇంటర్వ్యూలకు వెళ్లే అభ్యర్థులు గమనించాలని సూచించారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కష్టపడి సివిల్ సర్వీసెస్ ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. సీనియర్ ఐఏఎస్లు సూచించిన మాక్ ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# దేశవ్యాప్త కులగణనతో బీసీల కల సహకారం

- 1902 సంవత్సరములో కొల్లాపూర్ సంస్థానంలో జనాభా ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది
- 1871లో బ్రిటిష్ ఇండియాలో కులగనన జరిగింది
- ఈ దేశ స్వాతంత్ర అనంతరము జనన జన గణన జరిగింది గాని కులగనన జరగలేదు
- ప్రధాని మోడీ చారిత్రాత్మక నిర్ణయం
- బీజేపీ రాష్ట్ర ఓబిసి సెల్ నాయకుడు కర్నాటి శ్రీధర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్త కుల గణన బీసీల చిరకాల ఆకాంక్ష సహకారం కానుందని బిజెపి ఓబీసీ సెల్ నాయకులు కర్నాటి శ్రీధర్ తెలిపారు. దేశవ్యాప్త కుల గణనతో దేశ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి కుల గణన జరగాలని అనేక బీసీ సంఘాలు బీసీ మేధావులు అనేక రాజకీయ పార్టీలు వివిధ రూపాల్లో డిమాండ్ చేస్తూ వచ్చినాయి. దేశానికి స్వాతంత్రం వచ్చినటువంటి ఏ పార్టీలు కూడా కులగనన చేయడానికి ఈ దేశంలో ఉన్నటువంటి కులగనున జరగాలని కులగన్న జరగాలని నిర్ణయంతో యావత్ ఓబీసీ లందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. 1891లో ఆనాటి బ్రిటిష్ ఇండియాలో కులగనన జన గణన రెండు జరిగినాయి 7 సార్లు ఆనాటి బ్రిటిష్ ఇండియాలో కులగన్న చేయడం జరిగింది చివరిగా 1931లో కులగనున నిలిపివేయడం జరిగింది. మండల్ 1980 కమిషన్ ఇచ్చినటువంటి 1931 కులగనన ఆధారంగానే మండల కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీలకు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఓబీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించడం జరిగింది దేశ స్వాతంత్ర అనంతరం దేశవ్యాప్తంగా మొదటిసారిగా కులగనన ప్రారంభమవుతుంది. ఇప్పటికే దేశంలో ఉన్నటువంటి బీసీల కులగన్న చేయడం జరిగింది. ముందుగానే అంతకన్నా ముందుగానే తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సమగ్ర కుటుంబ సర్వే చేసి బీసీలకు ఉద్యోగాలలో విద్య ఉద్యోగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగింది. బీసీల రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి ఎక్కడ కూడా అవి అమలు కాలేదు దానికి గల ప్రధాన కారణాన్ని పరిశీలించినట్లయితే కులపరంగా ఇచ్చే50% రిజర్వేషన్లు ఉండరాదు అని ఒక నిబంధన ఉండడం వల్ల రిజర్వేషన్లు అమలు కాలేదు. కొన్ని రాష్ట్రాల్లో తమిళనాడులో రాష్ట్రాల్లో 60 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు అవుతున్న అమలు అవుతున్నాయి. ప్రభుత్వం వారిని 9 షెడ్యూల్లో చేర్చడం వల్ల ఆయా రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఈ దేశవ్యాప్త కులగన్న ద్వారా ఓబీసీల యొక్క వాస్తవ స్థితిగతులు ఉద్యోగ ఉపాధి విద్యా ఉద్యోగ ఉపాధి వ్యాపార రాజకీయ రంగాలలో వాస్తవిక స్థితిగతులను తెలియజేస్తాయి. కాబట్టి న్యాయమైన ఈ కులగనున ఎంతగానో దోహదపడడం జరుగుతుంది. ఓబీసీ లందరికీ నరేంద్ర మోడీ పైన భారతీయ జనతా పార్టీ పైన పూర్తి విశ్వాసం ఉంది. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చినటువంటి అనేక అనేక సమస్యలను పరిష్కరించినటువంటి చరిత్ర ఘనత బిజెపికి నరేంద్ర మోడీకి దక్కింది 370 ఆర్టికల్ రద్దు అయిన రామాలయ నిర్మాణము చట్టసభలలో మహిళా బిల్లు త్రిబుల్ తలాక్ బిల్లు ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కారం ఓబీసీల కలగూడా దేశంలో ఉన్నటువంటి ఓబీసీలందరూ విశ్వసిస్తున్నారు.స్వాతంత్రాన్ని కంటే ముందు ఈ దేశంలో జన గణన అధికారికంగా నిర్వహించారని, అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కుల గణన చేపడుతామని అందులో జన గణన సైతం చేపట్టి దేశంలోని ఆయా రాష్ట్రాలకు ఏ విధంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమని స్పష్టం చేశారు. జన గణనలో కుల గణన చేపట్టే సమయంలో ప్రభుత్వ అధికారులకు పౌరులు సహకరించాలని కోరారు.

**అగ్రకుల పార్టీ బి ఆర్ ఎస్ :** టిఆర్ఎస్ పార్టీలో అగ్రకులాలకు ఒక న్యాయం బీసీలకు ఇంకొక న్యాయమా ? టిఆర్ఎస్ పార్టీకి మేము కూడా ఓనర్లమే అని అన్నా ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుండి మెడలు పట్టి గెంటి వేశారని, అదేవిధంగా పార్టీ నియమాలని ఉల్లంఘించారని టైగర్ నరేంద్ర విజయశాంతి లను పార్టీ నుండి బహిష్కరించారని ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాదేనని అంటూ పార్టీని నియమాలను ఉల్లంఘిస్తున్న కేసీఆర్ కూతురు కవితను ఎందుకు పార్టీ నుండి ఎందుకు గెంటి వేయడం లేదని కర్నాటి శ్రీధర్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నియమావళి అందరికీ ఒకే తీరుగా ఉండద అని ఆయన ప్రశ్నించారు టిఆర్ఎస్ పార్టీలో బిడ్డకు ఒక న్యాయం,బడుగులకు ఇంకొక నీతినా నాని ఆయన నిలదీశారు. బహిరంగంగా టిఆర్ఎస్ పార్టీ నియమాల్ని ఉల్లంఘించి మాట్లాడుతున్న కవితను కెసిఆర్ పల్లెత్తు మాట అనకు ఉండడంలో అంతర్యం ఏమిటని కవిత లాగానే టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలు మాట్లాడితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇలాగే మౌనంగా ఉండేదా అని ఆయన నిలదీశారు. టిఆర్ఎస్ పార్టీలో 60 లక్షల మంది సభ్యత్వం తీసుకున్న సాధారణ కార్యకర్త కైనా కేసిఆర్ సొంత కూతురు కైనా నియమావళి ఉండాలి.

### చారిత్రక కాచిగూడ రైల్వేస్టేషన్‌కు లైటింగ్ సొబగులు

## నేడు ప్రారంభించనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రూ. 2.23 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఫసాడ్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి వాటి వెలుగులతో చారిత్రక కట్టడాలకు నూతన శోభను తీసుకువచ్చి ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం ద్వారా ఆయా కట్టడాల ప్రాముఖ్యతను గురించి తెలుసుకునేలా ప్రజలను ప్రేరేపించే చర్యలు ఇటీవలి కాలంలో చూస్తూ ఉన్నాం. అందులో భాగంగానే ఎంతో చారిత్రక నేపథ్యం కలిగి ఉన్న కాచిగూడ రైల్వేస్టేషన్ కు రూ.2.23 కోట్ల వ్యయంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఫసాడ్ లైటింగ్ వ్యవస్థను ఈ నెల 9 న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. నిజాంల ఏలుబడిలో 1916 లో గోతిక్ శైలిలో కాచిగూడ రైల్వేస్టేషన్ నిర్మాణం జరుపుకుంది. కాచిగూడ రైల్వేస్టేషన్ కు ఉన్న ఈ చారిత్రక నేపథ్యాన్ని, అద్భుతమైన నిర్మాణ శైలిని మరింత ఆకర్షణీయంగా చూపించడానికి మొత్తం 785 ఇల్యుమినేషన్ లైట్లను ఏర్పాటు చేశారు. ఇకపై ఈ ఇల్యుమినేషన్ లైట్ల వెలుగులో కాచిగూడ రైల్వేస్టేషన్ బిల్డింగ్ ఎంతో చూడముచ్చటగా కనిపించనుంది. నగరం మధ్యలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ రైల్వేస్టేషన్ నుంచి ప్రతి రోజూ వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు. ఫసాడ్ లైటింగ్ వ్యవస్థ ద్వారా వీరందరికీ కాచిగూడ రైల్వేస్టేషన్ చారిత్రక ప్రాముఖ్యత తెలియయనుంది. కాచిగూడ రైల్వేస్టేషన్ చారిత్రక నేపథ్యం కలిగి ఉండటమే కాకుండా గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకుంటూ పర్యావరణ పరిరక్షణలో కూడా తనవంతు పాత్రను పోషిస్తోంది. గ్రీన్ రైల్వే స్టేషన్లకు రేటింగ్ ఇచ్చే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా కాచిగూడ రైల్వేస్టేషన్ కు ప్లాటినం రేటింగ్ ఇవ్వబడింది. అంతేకాకుండా, భారతీయ రైల్వేలలో ఎనర్జీ ఎఫిషియంట్ స్టేషన్ గా కాచిగూడ రైల్వేస్టేషన్ నిలిచింది. భారతీయ రైల్వేలలో మొట్టమొదటి డిజిటల్ పేమెంట్ సేవలను కాచిగూడ రైల్వేస్టేషన్ లోనే ప్రారంభించారు. ఇలా ఎన్నో రకాలుగా ప్రాముఖ్యతను సంతరించుకున్న కాచిగూడ రైల్వేస్టేషన్ ను రూ.421.66 కోట్లతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేయనున్నారు.

## బడుగులకే మంత్రి పదవులు కట్టబెట్టడం హర్షణీయం

- పార్టీ, ప్రభుత్వ పదవులలో సామాజిక న్యాయం అమలుకు రాహుల్ గాంధీ ప్రయత్నించడం అభినందనీయం
- కులగనన తర్వాత ఎవరి వాటా వారికి దక్కాలని రాహుల్ గాంధీ సంకల్పం చారిత్రాత్మకం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన తర్వాత జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పం చాలా గొప్పదని, అందులో భాగంగానే పార్టీ మరియు ప్రభుత్వం పదవుల్లో సామాజిక న్యాయం అమలు చేయడంలో భాగంగానే ఈరోజు బడుగులకు మంత్రి పదవులు కేటాయింపు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు మొన్న ఎమ్మెల్సీలుగా మొత్తం పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మరియు మహిళకు కేటాయించారని, అలాగే నిన్న కాంగ్రెస్ పార్టీ అత్యున్నత పదవుల్లో 66 మందికి గాను, అందులో 40 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పదవులు కేటాయించారని, నేడు ముగ్గురు మంత్రులను కూడ ఎస్సీ ఎస్టీ బీసీలకే కేటాయించడం హర్షణీయమని, కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అమలు కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ,జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీఎం ఏ రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలువుతు నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా సామాజిక న్యాయం సంపూర్ణంగా అమలు చేయాలంటే ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులలో, వివిధ పదవుల భర్తీలో, అన్ని నియమాకాలలో జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు అతి త్వరలోనే రాహుల్ గాంధీని కలిసి బీసీలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని కోరుతామని అదేవిధంగా కులగణన సాధించడనికి సహకరించినందుకు, సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తున్నందుకు కలిసి కృతజ్ఞత చెప్పనున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## అది ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు

- కాళేశ్వరం అవినీతిపై ఆరోపణలకుపార్టీ కట్టుబడి ఉంది
- కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. ఈటల స్టాండ్. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎస్లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వివరణతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జి.కిషనెడ్డి చెప్పారు. కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎస్లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తనకు తెలిసినదేమిటో కమిషన్ ఎదుట చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా విచారణకు వెళ్లారు అని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కమిషన్ను కలుస్తామని, తమ వైఖరి చెబుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ బయటికి వచ్చి ప్రాజెక్టు ఎంతవరకు ఉపయోగకరమో చెప్పాలని సవాల్ చేశారు.

## ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

### ఎంబిఆర్‌పిఎఫ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముస్లిం మైనారిటీ ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి దోహద పడిన ముస్లిం లకు మంత్రి వర్గం లో చోటు ఇవ్వకుండా అవమాన పరచిందని రేవంత్ సర్కార్ కు సరైన గుణపాఠం తప్పదు అని భారత్ మైనార్టీస్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ హెచ్చరించారు , ఎన్నికల ముందు మైనార్టీ డిక్లరేషన్ హామీలు,వాగ్దానాలను తుంగలో తొక్కి మోస పూరిత వైఖరి అవలంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరో సారి బట్ట బయలు అయ్యిందని ఇక మైనార్టీల ఆగ్రహం చవి చూడక తప్పదనిఅన్నారు. ఏడాదిన్నర పాలనలో ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం చేసింది శూన్యం అని రాజకీయంగా లబ్ది పొంది ప్రభుత్వం లో భాగం చేసే దగ్గర తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ కు రాజకీయంగా బుద్ధి చెప్పాలని ముస్లిం సమాజం నిర్ణయం తీసుకుంటుందని వ్యాఖ్యానించారు, ఇందిరా గాంధీ పేరుచెప్పి మైనార్టీ ల ఓటు బ్యాంకు ను వాడుకుంటున్న వాళ్లు రాజకీయంగా,పభ్రుత్వంలో, సంక్షేమ పథకాలు అమలు చేయడం లో మైనార్టీ వర్గాల పట్ల చిన్న చూపుతో ఉన్నారని ఆక్షేపించారు భవిష్యత్ లో రాజ్యాధికారం, హక్కుల సాధన కోసం, సంక్షేమ ఫలాలు దక్కించు కోవడం కోసం మైనార్టీ లు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు, రెండో విడతలో కూడా మంత్రి వర్గం లో చోటు ఇవ్వకుండా చేసిన కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 9 జూన్ 2025

suryaeditpage@gmail.com

## ఏది నిజం!

భూమి ఎలా ఏర్పడిందని
ఆమె నడిగాను
నమ్మకంతో చెప్పింది
వ్యోమ సీమ లోని ప్రేమ భావమంతా
ఘనీభవించి పృథివి గా మారిందట
అందుకే అంతటా వింత కాంతులేనట.
నిజమేనా అని అతడిని అడిగాను
అదేమీకాదని వాదన చేశాడు
హృదయమేదో విస్ఫోటమై
విశ్వమై మిగిలిందట
సకలమూ శకలాలై,
అనంత శూన్యంలో చెదిరేనట
నిశీధిలో పయనమే జీవన విధానమట
ఏది నిజం?
ఆశ,నిరాశల నాణెం లో
ఏది మీ ముఖం?

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## అల్లిక ఆవిష్కరణ



ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి కవితా సంపుటి

' అల్లిక ' పుస్తక ఆవిష్కరణ జూన్ 15 ఆదివారం సాయంత్రం 5 గంటలకు బాలోత్సవ్ భవన్ ,రెండో అంతస్తు , విజయవాడలో జరగనుందని నిర్వాహకులు బహుజన రచయితల వేదిక , కుసుమ ధర్మన్న సాహిత్య వేదిక , సామాజిక పరివర్తన కేంద్రం, సామాజిక న్యాయంపోరాట సమితి . వెల్లడించాయి. ఇందులో వక్తలు గా జి.లక్ష్మినరసయ్య , శిఖామణి, యాకూబ్ , గూడురు సీతామాలక్ష్మి, నూకతోటి రవికుమార్ , షేక్ కరీముల్లా , దుప్పల రవికుమార్ , నరేష్ కుమార్ సూఫీ , కాసుల రవికుమార్ , పేరూరి మురళీ కుమార్ , వున్నవ వినయ్ కుమార్, మల్లవరపు ప్రభాకరరావు మరికొంతమంది కవుల , రచయితలు పాల్గొంటారు.

## పుడమి పులకరింత

నిన్నటి వరకు పగుళ్లతో
నోరెళ్ళ పెట్టిన నేల
నీటిచుక్కకై నిరీక్షణతో!
తొలకరి జల్లుకు
తడిసి ముద్దయి
తలంటు పోసుకున్నట్లు!
మెత్తగా పొత్తిళ్ళతో
విత్తడానికి అనుగుణంగా
ఒళ్ళంతా పులకరింతతో!
రైతును స్వాగతించింది
సేద్యం చేయుమని
అది తనకే సాధ్యమని!
ఆశీర్వదించింది
నవ్వులు పండాలని
సంతోషాలు నిండాలని!

**జగ్గయ్య. జి**
**9849525802**

## సైనికుడంటే..!

దేశ సరిహద్దులలో
శత్రుసేనలు, ఉగ్రవాదులు
చొరబడకుండా
మన బ్రతుకుల భద్రతకోసం
సదా సావధానుడై
రేయింబవళ్ళు డేగ కళ్ళతో
పహరాకాసే రక్షకుడు.
అన్నపానాలు లేకున్నా
చలి ఎముకలు కొరుకుతున్నా
శత్రువుల తూటాలు
గుండెల్లో దిగుతున్నా
ప్రాణాలొడ్డి ముందుకు సాగే
ఓ సాహసవంతుడు.
కన్నవాళ్ళు, కట్టుకున్నవాళ్ళ
కన్నా
దేశమే ముఖ్యమని భావించి
దేశరక్షణ కోసం తన
ప్రాణాన్ని
తృణప్రాయంగా
అర్పించేవాడు.
యుద్ధరంగంలో కదం
తొక్కుతూ
శత్రుదేశాల వ్యూహాలు,
కుట్రలను
యుక్తితో భగ్నంచేస్తూ
ధైర్యపు కవచంతో రణం
సాగిస్తూ
ఎల్లవేళలా దేశాన్ని, దేశ
ప్రజలను
ప్రాణాన్ని ఫణంగా పెట్టి
కంటికి రెప్పలా
కాపాడే వీర, ధీర జవాను.
అలుపెరుగని పోరాటాల
విధి నిర్వహణలోవిధి
వక్రించి
అసువులు బాసినాఅమరుడై
కోట్లాది భారతీయుల
గుండెల్లో
చిరస్మరణీయుడుగా
నిలిచిపోయే ధన్యజీవి.

**పి.వి.ప్రసాద్**
**9440176824**

## సిరులుగల్ల నేల నా తెలంగాణ

గునుగుపూలు తంగేడు పూలు
కలువపూలు కట్లపూలు
పట్టుకుచ్చులు కనకాంబరాలు
గోరంట రుద్రాక్ష పువ్వులు
పూలు కొలిచే నేల తెలంగాణ
సిరులుగల్ల నేల నా తెలంగాణ
చిందు యక్షగానాలు
గొల్ల సుద్దులు ఒగ్గు కథలు
జమడిక దెబ్బలు తీన్మార్
సప్పుల్లు
పేరిణి నృత్యం గుస్సాడి
నృత్యం
కళలు అంటేనే తెలంగాణ
సిరులుగల్ల నేల నా తెలంగాణ
రామప్ప పాకాల చెరువు
గండిపేట దుర్గం చెరువు
లక్నవరం ఘనపురం చెరువు
ఎల్లమ్మ చెరువు మైలారం
చెరువు
గొలుసుకట్టు చెరువుల
తెలంగాణ
సిరులుగల్ల నేల నా తెలంగాణ
బెల్లం బువ్వ బెల్లప్పలూ
సత్తు పిండులు సత్తు ముద్దలు
పలాపురం మలీదముద్దలు
చిలకల పేరు చెక్కర కుడుకలు
మిఠాయి అంటేనే తెలంగాణ
సిరులుగల్ల నేల నా తెలంగాణ
సిరాగోని కచ్చకాయలు
చార్పత్తి పచ్చీస ఆటలు
దాల్దడి దశన్న పొడులు
కాశపుల్ల చిక్కుడు ఆటలు
ఆటపాటలు అంటేనే
తెలంగాణ
సిరులుగల్ల నేల నా
తెలంగాణ
నిర్మల్ బొమ్మలు ముత్యాల
గాజులు
బిద్రివేర్ నకాశి బొమ్మలు
డోక్రా బొమ్మలు హస్త కళలు
ఫిలిగ్రీ సొగసులు పెంబర్తి
కళలు
కళాకృతులు అంటేనే
తెలంగాణ
సిరులుగల్ల నేల నా తెలంగాణ
ఉస్మాన్ సాగర్ హిమాయత్
సాగర్
శ్రీరాంసాగర్ నాగార్జునసాగర్
నిజాం సాగర్ హుస్సేన్ సాగర్
నీటికి లేదు ఇక్కడ ఫికర్
నిండుకుండ నా తెలంగాణ
సిరులుగల్ల నేల నా తెలంగాణ

**బొల్లం బాలకృష్ణ,**
**9989735216**

# ప్రహ్లాద చరిత్ర, నృసింహావతారం, హిరణ్య కశిపుడి సంహారం

## శ్రీ మహాభాగవత కథ-39





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

హిరణ్యకశిపుడుకీ–లీలావతికీ అద్భుత చరిత్రకలిగిన నలుగురు కొడుకులు పుట్టారు. వారిలో ప్రహ్లాదుడు ఒకడు. ప్రహ్లాదుడు జన్మించి పుట్టుకతోనే విష్ణు భక్తుడు అవుతాడు. అతడు భగవంతుడైన విష్ణువును అనుదినం ఆరాధిస్తూ, ధ్యానిస్తూ ఉండేవాడు. సదా విష్ణు చింతనలో, విష్ణు ధ్యాసలో వుంటూ, అన్నీ మరచిపోయి నిశ్చేష్టుడి లాగా, జడుడిలా కనిపించేవాడు. నిరంతరం శ్రీమన్నారాయణుడిని పాదపద్మద్వయాన్ని ధ్యానించడం వల్ల ఈ బాహ్య ప్రపంచాన్ని మరిచాడు.

ఇది చూసి చింతించిన ఆతడి తండ్రి, తన కొడుకు విద్య నేర్చుకుంటేనే కాని బాగుపడడని భావిమ్చాడు. హిరణ్యకశిపుడు రాక్షసుల గురువైన శుక్రాచార్యుడి కొడుకులు చండుడు, అమర్కుడులను పిలిపించి తన కొడుక్కు విద్య నేర్పి, నీతిశాస్త్రంలో నేర్పరిని చేయమని కోరాడు. గురువులకు కొడుకును అప్పగించాడు. వారు అతడిని తీసుకునిపోయి చదవాల్సిన అనేక శాస్త్రాలను చదివించారు. ప్రహ్లాదుడు గురువులు చెప్పినవన్నీ నేర్చుకున్నప్పటికీ విష్ణుభక్తి మాత్రం మానలేదు. గురువులు ఏవిధంగా బోధన చేస్తే, ఆ విధంగానే చదివాడు కాని వారికి అడ్డు చెప్పలేదు. కొడుకు ఎలా చదువుతున్నాడో తెలుసుకుందామని ఒకనాడు ప్రహ్లాదుడిని గురువులతో సహా పిలిచాడు. ఆయన చదివిన విషయాలు చెప్పమనగా విష్ణు సంబంధమైన విషయాలనే చెప్పాడు ప్రహ్లాదుడు. "హరి, గిరి అంటూ అంధకారంలో ఎందుకు పడ్డావు" అని ప్రశ్నించాడు కొడుకును. జవాబుగా ప్రహ్లాదుడు:

సీ: మందార మకరంద మాధుర్యమున దేలు, మధుపంబు పోవునే మదనములకు ?
నిర్మల మందాకినీ వీచికల దూగు, రాయంచ చనునే ? తరంగిణులకు
లలిత రసాల పల్లవ ఖాది యై చొక్కు కోయిల సేరునే కుటజములకు ?
బూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరకం, బరుగునే సాంద్రనీహారములకు?
తే: నంబుజోదర దివ్య పాదారవింద, చింతనా మృత పాన విశేషమత్త
చిత్త మేరీతి నితరంబు జేర నేర్చు? వినుత గుణశీల ! మాటలు వేయునేల ?

ఇది విన్న హిరణ్యకశిపుడు, గురువులని చూసి, కొడుకును తీవ్రంగా దండించి మరీ చదువు నేర్పమన్నాడు. ఆ గురువులు ప్రహ్లాదుడికి, అసుర సంప్రదాయం ప్రకారం సర్వ శక్తులు ఒడ్డి ధర్మార్థకామాలను బోధించసాగారు. సామ దాన భేద దండోపాయాలన్నీ ఉపయోగించి శిష్యుడికి బోధించారు. రాజనీతిలో అతడు సుశిక్షితుడైనాడని నమ్మకం కుదిరిన తరువాత ఆ విషయాన్ని తల్లి లీలావతికి చెప్పారు. ఆమె ప్రహ్లాదుడిని తండ్రి దగ్గరికి వెళ్లమని చెప్పింది. గురువులు ఆమె సలహా మేరకు ప్రహ్లాదుడిని ఆయన తండ్రి గారి దగ్గరకు తీసుకుపోయారు. విష్ణు సంబంధమైన విషయాలు రాక్షస రాజు దగ్గర వల్లె వేయవద్దని అతడిని బ్రతిమిలాడి మరీ చెప్పారు. రాక్షసరాజు సముఖంలో శత్రువైన విష్ణు ధర్మాలను ప్రస్తావించవద్దని అన్నారు. కుమారుడి విద్యా కౌశలాన్ని పరిశీలించమని రాజును కోరారు. ధర్మ శాస్త్రాలు, అర్థ శాస్త్రాలు అనేకం గురువుల దగ్గర నేర్చుకున్నాననీ, చదువులలోని రహస్యార్థమంతా గ్రహించాననీ, హరి భక్తి లేని వారి జీవితం వ్యర్థమనీ, దాని ప్రకారం శ్రీహరిని నమ్ముకోవడమే క్షేమకరమనీ, ఇలా అంటాడు ప్రహ్లాదుడు తండ్రితో.

సీ: కమలాక్షు నర్చించు కరములు కరములు, శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ,
సురరక్షకునిఁ జూచు చూడ్కులు చూడ్కులు, శేషశాయికి మ్రొక్కు శిరము శిరము,విష్ణునాకర్ణించు వీనులు వీనులు, మధువైరిఁ దవిలిన మనము మనముబీ భగవంతు వలగొను పదములు పదములు, పురుషోత్తముని మీఁది బుద్ధి బుద్ధి
తే. దేవదేవుని జింతించు దినము దినము, చక్రహస్తునిఁ బ్రకటించు చదువు చదువు,
కుంభినీధవుఁ జెప్పెడి గురుఁడు గురుఁడు, తండ్రి! హరిఁ జేరు మనియెడి తండ్రి తండ్రి!

ఇంకా ఇలా అంటాడు:

సీ: కంజాక్షునకుఁ గాని కాయంబు కాయమే? బీ పవన గుంఫిత చర్మభస్త్రి గాకబీ
వైకుంఠుఁ బొగడని వక్త్రంబు వక్త్రమే? బీ ఢమఢమధ్వనితోడి ఢక్క గాక!
హరిపూజనము లేని హస్తంబు హస్తమే? బీ తరుశాఖనిర్మిత దర్వి గాక!
కమలేశుఁ జూడని కన్నులు కన్నులే? బీ తనుకుడ్యజాలరంధ్రములు గాక!
ఆ: చక్రిచింత లేని జన్మంబు జన్మమే?, తరళ సలిలబుద్బుదంబు గాక!
విష్ణుభక్తి లేని విబుధుండు విబుధుఁడే?, పాదయుగముతోడి పశువు గాక!

తన మార్గానికి రాని కొడుకును హిరణ్యకశిపుడు అనేక విధాలుగా హింసించాడు. కొడుకును తిరస్కారం కొద్దీ రాక్షసరాజు తన ఒడిలోనుండి కిందకు పడేశాడు. వాడిని వెంటనే వధించమని మంత్రులను ఆజ్ఞాపించాడు. వెంటనే అనేకమంది రాక్షసులు అతడిని దండించడం ప్రారంభించారు. చిత్రహింసలు పెట్టారు. సముద్రంలో తోశారు. విషాన్నం పెట్టారు. అయినా ప్రహ్లాదుడిలో మార్పు రాలేదు. మళ్లీ తీసుకెళ్లి గురుపుత్రులు అతడికి త్రివర్గాన్ని (ధర్మ, అర్థ, కామాలు) ఉపదేశించారు. ఈ సారి తనతోటి రాక్షస బాలురను నేర్పుగా చేరదీశాడు. రహస్యంగా విష్ణు తత్త్వాన్ని వారికి బోధించాడు. తాను ఈ పరమార్థ జ్ఞానాన్ని, భాగవత ధర్మాన్ని నారద మహర్షి ద్వారా విన్నానని వారికి చెప్పాడు. అదెలా జరిగిందో వారికి వివరించాడిలా:

"నా తండ్రి ఘోరతపస్సు చేస్తున్నప్పుడు ఆయన లేని సమయం చూసి దేవతలు దండెత్తి వచ్చారు. అప్పుడు రాక్షసులు పారిపోయారు. ఇంద్రుడు మా తల్లి లీలావతిని చెరబట్టాడు. ఆమెను తీసుకుపోతున్నప్పుడు దైవ వశాత్తు నారదుడు చూశాడు. గర్భవతైన ఆమెను విడవమని బోధించాడు. ఆమె గర్భంలో పెరుగుతున్నది విష్ణు భక్తి మహిమకలవాడని చెప్పాడు. ఇంద్రుడు మా అమ్మను విడిచాడు. నారదుడు మా తల్లిని తన ఆశ్రమానికి తీసుకుపోయాడు. నారదుడు మా అమ్మ అక్కడున్న సమయంలో ఆమె గర్భంలో వున్న నన్ను ఉద్దేశించి జ్ఞానాన్ని ఉపదేశించాడు" అని నారదుడు బోధించిన విషయమంతా రాక్షస బాలకులకు వివరంగా చెప్పాడు. చెప్పి, చదువు నేర్పే గురువులు తమకు తెలిసిన విషయాలనే చెప్తారు కానీ విష్ణు సన్నిధి చేరే మార్గాన్ని చెప్పరని అన్నాడు. ఇలా ప్రహ్లాదుడు రహస్యంగా సమయం దొరికినప్పుడల్లా రాక్షస బాలురకు మోక్షమార్గాన్ని తెలియపర్చేవాడు. ఇది తెలుసుకున్న గురువులు ఇక ఆయన కుమారుడిని ఆయనే చక్కదిద్దుకోవాలని హిరణ్యకశిపుడికి చెప్పారు. చివరకు తండ్రీ–కొడుకులకు మధ్య శ్రీహరి విషయంలో సంవాదం జరిగింది. విసిగిపోయిన హిరణ్యకశిపుడు తన తమ్ముడిని చంపిన నారాయణుడి కొరకు ఎంత వెతికినా కనపడలేదని, మరి వాడు ఎక్కడున్నాడురా! అని ప్రహ్లాదుడిని నిలదీశాడు. జవాబుగా ప్రహ్లాదుడు ఇలా చెప్పాడు:

మ: కలడంభోధి గలండు గాలి, గల డాకాశంబునం. గుంభినిం
గల డగ్నిన్ దిశలం బగళ్ళ నిశలన్ ఖద్యోతచంద్రాత్మలం
గల, డోంకారమునం ద్రిమూర్తుల ద్రిలింగవ్యక్తులం దంతటం
గల దీశుండు గలండు తండ్రి! వెదకంగా నేల యీ యా యెడన్
క: ఇందు గల డందు లేడని, సందేహము వలదు, చక్రి సర్వోపగతుం,
డెం దెందు వెదకి చూచిన, నందందే కలడు, దానవాగ్రణి ! వింటే.

భగవంతుడైన శ్రీహరి లేనిచోటు ఈ విశ్వంలో లేదన్నాడు. ఈశ్వరుడు అంతా వ్యాపించి వున్నాడని చెప్పాడు. ఇలా అనగానే పక్కనే వున్న స్తంబాన్ని చూపించి అందులో ఉన్నాడా అని అడిగాడు. ఉన్నాదని చెప్పగానే ఆ స్తంబాన్ని గట్టిగా పగలగొట్టాడు హిరణ్యకశిపుడు. వెంటనే ఆ స్తంబాన్ని చీల్చుకుంటూ శ్రీ నరసింహదేవుడు ఆవిర్భవించాడు. ఆయనది అప్పుడు మానవ రూపం కాదు, సింహాకృతీ కాదుబీ మానవ–సింహ రూపంగా ఉన్నది. విష్ణుమాయ వల్ల నిర్మితమైన దివ్యరూపం అది. ఆ ఆకృతిని చూడగానే తన మరణం తథ్యం అనిపించింది హిరణ్యకశిపుడికి. అయినా తన బలశౌర్యాలు ప్రదర్శించాడు. చివరకు నరసింహుడికి హిరణ్యకశిపుడు లొంగిపోయాడు. అతడిని పట్టుకుని తన తొడల మీదకు చేర్చి తన గోళ్లతో హిరణ్యకశిపుడి హృదయాన్ని చీల్చి వేశాడు. గర్వంతో అతడి ప్రేగులను మెడలో హారంలాగా ధరించాడు. కాసేపటికి బ్రహ్మాది దేవతలు వచ్చి నృసింహుడిని స్తుతించారు. ప్రహ్లాదుడు నరసింహమూర్తిని స్తోత్రం చేసి శాంతపరిచాడు. తన నరసింహావతారాన్ని, ప్రహ్లాదుడి స్తుతి గీతికలను మననం చేసినవారికి పునర్జన్మ ఉండదని చెప్పి నరసింహస్వామి అంతర్థానం అయ్యాడు.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)

## "మీది తెనాలిబి మాది తెనాలి"కామెడీ కథలు

ఆర్ సి కృష్ణ స్వామి రాజు గారి కలం నుండి జాలువారిన మరో కథల సంకలనం "మీది తెనాలి మాది తెనాలి "ఇది కొసమెరుపులతో కూడిన కామెడీ కథలు. ఈ కథలు పాఠక ప్రియులను కడుపుబ్బ నవ్వించకపోయినా నవ్వించడం మాత్రం ముమ్మాటికి వాస్తవం. ఆర్ సి కె రాజుగారు రాసినటువంటి ఈ కథల సంకలనంలో మొత్తం 20 కథలు చాలా బాగున్నాయి ఒకక్కో కథకు సంబంధించి శీర్షిక ఒక్కో రకంగా వైవిధ్యభరతంగా ఉన్నాయి.

"కళ్యాణ కట్ట "మొదలుకొని "బంగారు చెట్టు "వరకు ఆసక్తికరంగా చదివించే కథలుగా మలిచినారు రాజుగారు. ఇదే ఆయన ప్రత్యేకత .

"మీది తెనాలి మాది తెనాలి" కథలో సౌండ్ స్లీప్ కి అసలైన అర్థాన్ని తెలియజేయడం బాగుంది. అంటే "గురక' పెట్టి నిద్రపోవడం. ఈ కథలో చిన్న విషయాలు పెద్దవి చేస్తే సంసారంలో సమస్యలు వస్తాయనే సందేశాన్ని ఈ కథలో రచయిత చెప్పకనే చెప్పాడు. చివరకు విడిపోదామనుకున్న దంపతులిద్దరూ మీది తెనాలి మాది తెనాలి అని నవ్వుకున్నారు. కథ చాలా బాగుంది.

మరొక కథ "కళ్యాణ కట్ట ". కాబోయే అల్లుడిని, అత్త అంచనా వేయడం, తిరుపతి లో గుండు కొట్టించుకోవడం, ఇలా అర్థం చేసుకున్నటువంటి అల్లుడే తనకు కావాలనుకోవడం రచయిత కథను చాలా చక్కగా మలిచినాడు. కథ చాలా నవ్విస్తుంది. "చత్రపతి" కథలో హీరో దగ్గర పని చేసే రాజశేఖర్ సొంత గ్రామానికి వస్తే ,అందరూ ప్రేమ ఆప్యాయత ఒలకపోస్తూ జై జైలు పలకడం



రాజశేఖర్ కు చాలా సంతోషాన్ని కలిగిస్తుంది . అతడిని ప్రజలందరూ ఊరేగింపుగా తీసుకెళ్లడం పూల వర్షం కురిపించడం లాంటివి దండలు వేయడం రాజ శేఖర్ కు ఆనందాన్నీ ఇచ్చాయి .ఇంకా తదుపరి కథ తెలుసుకోవాలనుకుంటే కథను చదవాల్సిందే.

ఇలా ప్రతి ఒక్క కథ ఒక ప్రత్యేకతను కలిగి ఉండి హాస్యాన్ని చక్కటి సందేశాన్ని అందించినవిగా చెప్పవచ్చు .ప్రతి ఒక కథ సమకాలీన సంఘటనలకు అనుగుణంగా ఉన్నట్టు . పాఠక ప్రియులను అలరిస్తుంది. ఇలాంటి కథలు మరెన్నో రచయిత రాయాలని ఆశిద్దాం.ఈ సంపుటిలో ఉన్నటువంటి కథలే కాదు ఈయన రాసిన ఇతర సంపుటాలను పరిశీలిస్తే ఈ ప్రత్యేకతను స్పష్టంగా తెలుస్తాయి ఎవర్ని అనుకరించకుండా తనదైన శైలిలో కృష్ణస్వామి రాజుగారు చాలా చక్కగా ఈ కథలను సాహిత్య ప్రియులకు అందించారు ఈ కథలన్నింటిలో రచయిత గారు మాండలికంతో కూడినటువంటి పదాలను ఉపయోగించాడు. తెలంగాణ ప్రాంత వాసిగా కొన్ని పదాలు నాకు అర్థం కాకపోయినా అర్థం చేసుకునే ప్రయత్నం చేశాను. టమాటోలను "తక్కాళి పండ్లుగా కొత్త అర్థంగా తెలుసుకున్నాను. ఆర్ సి కె రాజుగారు తన బాల్యం నుండి పుట్టి పెరిగిన పల్లెటూరి వాతావరణం లాగా ప్రతి కథను చక్కగా తీర్చి దిద్దినారనిపిస్తుంది. ప్రతి కథలోని పాత్రలను పేర్లను కూడా మన ఇరుగుపొరుగు వారేమోననిపిస్తుంది. రచయిత ఏలాంటి విసుగు లేకుండా పాఠక ప్రియులను చదివించే ప్రయత్నం చేశాడు అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదనిపిస్తుంది . కథను చదువుతున్న కొద్దీ ఇంకా తదుపరి విషయాన్ని తెలుసుకోవాలని ఆసక్తి కలుగుతుంది. అంతేకాకుండా సామెతలను కూడా రచయిత ఈ కథలలో వాడడం జరిగింది. ఇలాంటి కథలు ఎన్నో ఆర్సీ కృష్ణస్వామి రాజు గారి కలం నుండి జాలువారాలని కోరుకుంటూ అభినందనలు ,శుభాకాంక్షలు తెలియజేద్దాం

పుస్తక ముఖ చిత్రాన్ని అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కథలో స్పృశించేలా చిత్రం ఉంది.

పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య160.

పుస్తకం ధర 140రూపాయలు

## బాలసభామృత గుళికలు మా బాలల రచనలు



బాల్యం అమూల్యమైనది. అనిర్వచనీయమైనది. చెట్టు, పుట్ట, మట్టి, నీరు, నిప్పు ఏదైనా ప్రకృతిలో విహరిస్తూ నింగి, నేలకు నిచ్చిన వేసే పరుగుల తరంగం బాల్యం.

అట్టి బాల్యం నుంచి బడికి వచ్చిన విద్యార్థి తరంగ విహంగ వికాస గీతికగా అందిస్తున్న అక్షరాల తోరణం "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" (బాలల రచనలు).

అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల వద్ద ఊ కొడుతూ నిద్రలోకి జారే కథలు నేడు మా పాఠశాల చిన్నారులు రాయడం చెప్పలేనంత సంతోషకరం.మా పాఠశాలలో సుమారు 20 గ్రామాల బాలల మణిహారం.

బడిలో బాలలు బాలసభల ద్వారా మమ్ముల్ని ఎంతగానో ఆకట్టుకొని, సాంస్కృతిక వెలుగులు విరజిమ్ముతూ వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుతున్నారు.

పలు దిన, వార, మాసపత్రికలలో కథలు కవితలతో పాటుగా అందమైన చిత్రాలు కనిపిస్తుంటే నాకు చెప్పలేని ఆనందం కలుగుతుంది.

ఇది మా బాల మేధావుల బహుముఖ ప్రజ్ఞను గుర్తించి చిన్నప్పుడే రచనా వ్యాసంగంపై అడుగులు వేయిస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి. పాఠశాలలో తెలుగు, గణిత, సైన్స్, క్రీడా దినోత్సవాల సందర్భంగా మేళాలు, కార్యక్రమాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆకట్టుకుంటున్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఒకరికి ఒకరు పోటీగా విద్యాబోధన చేస్తుండడం శుభపరిణామం. ఇగ "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" పుస్తక సంకలనం ముచ్చటకు వస్తే, మా పాఠశాలలో మేము విద్యార్థులకు చెప్పున్నటువంటి అంశాలే కథల రూపాలలో కనువిందు చేస్తుండడం సంతోషం అనిపిస్తుంది.

ఒకరోజు నేను డాక్టర్ పూర్తి గూర్చి చెప్పగా విని చిన్నచూపు అని కథ ద్వారా సనా తబస్సుమ్ నిరూపించింది. మా సైన్సు ఉపాధ్యాయులు రసాయన ఎరువులు వాడవద్దని చెప్తే మూగ అక్షయ "సహజమైన ఎరువులు" అంటూ కథను నిర్మించింది."పట్టుదల" కథలలో నిఖిత తన ఆశను ఏ విధంగా నెరవేర్చుకుంటుందో చక్కగా వివరించడం జరిగింది. ప్రతి తరగతిలో జరిగే సంఘటనలను రేణుక "స్నేహం" కథ ద్వారా నిరూపించింది. రైతు బిడ్డను అంటూ మాలోతు లక్ష్మణ్ రాయగా, చెట్ల మహిమ గురించి కీర్తన ప్రతి ఇంటికి మొక్క నాటాలని తెలిపింది. నేటి విద్యార్థుల పేదరికాన్ని అర్పిత కండ్లకు కట్టినట్టు చూపించింది.

ఆలోచన, వలలో కోతి, సహాయం అంటూ కథలు సాగగా, నీటి వృధా కథ ద్వారా ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని కృష్ణవేణి నిరూపించింది. మాయ కుండ తో శ్రీనివాస్ కొత్త రకంగా రాయగా, పక్షుల ప్రేమ అంటూ శ్రావణి కథలో కొత్త నిర్వచనాన్ని పలికించింది. అలాగే అమ్మ, నాన్న, గురువు, పావురం, అక్షరం ఓటు అంటూ విద్యార్థులు కవితలు రాసి ఒక చక్కని పుస్తకాన్ని ఈరోజు మనకు అందిస్తున్నారు.

మా ఉన్నత పాఠశాల హవేలి ఘణపూర్ గూర్చి ఎంత చెప్పినా తక్కువనే, ఎందుకంటే నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం విద్యా బోధనతో పాటుగా వినూత్న ఆలోచనలతో విజ్ఞానమందిస్తున్నారు. ఇట్టి "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" (బాలల రచనలు) పుస్తకం ప్రచురితం కావడానికి మా బాల కవి ఉంద్రాళ్ళ రాజేశం, కంద కవి నల్ల అశోక్ తెలుగు ఉపాధ్యాయుల కృషి అమోఘం.

చివరగా ఒకే మాట మా పాఠశాల నిరంతర సృజనాత్మక, వినూత్న ప్రయోగశాల అందుకు కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తూ, చిన్నారి బాల రచయితలను ఆశీస్సులందిస్తున్నాను. భవిష్యత్తులో ఏ రంగంలో నిలిచిన ఇట్టి "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.

**ఆడెపు కరుణాకర్**
**98482 14166**

## 'జీవన సౌరభాలు' ఆవిష్కరణ సభ



జూన్ 15 ఆదివారం సాయంత్రం 5:30 నిమిషాలకు ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి పద్య కవితా సంపుటి 'జీవన సౌరభాలు' ఆవిష్కరణ సభ విజయవాడలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ మీటింగ్ హాల్లో జరుగుతుంది.

కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత జరిగే సభలో 'జీవన సౌరభాలు'ను అవనిగడ్డ శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరిస్తారు.

డాక్టర్ గుమ్మ సాంబశివరావు పుస్తక సమీక్ష చేస్తారు. ప్రముఖ వైద్యులు, రచయిత డాక్టర్ జీ.వి. పూర్ణచందు గౌరవ అతిథిగా పాల్గొంటారు.

## మహిళల మనోభావాలకు అద్దం పట్టిన కథలు

'దారి తెలిసిన మేఘం' సంపుటిలోని కథలన్నీ చదివాక వీటిలో స్త్రీ ప్రధాన కథలెన్ని ఉన్నాయని లెక్కిస్తే ఇరువైలో పదమూడు కథలు అవే.

పల్లెటూరి అమ్మాయి నుండి అధునాతన మహిళ దాకా, చాదస్తపు భార్య నుండి సాధించే మామూలు పడతి దాకా..

ఇలా ఎన్నెన్నో రకాల స్త్రీ పాత్రలు ఈ కథల్లో కనబడ్డాయి. చాలా పాత్రలు నిజాయితీ, స్త్రీవాద దృక్పథం, సాహసాలకు ప్రతీకల్లా ఉన్నాయి.

'దారి తెలిసిన మేఘం' కథలో రచయిత మత సామరస్యానికి, అభ్యుదయ ఆలోచనలకు ముడి పెట్టిన విధానం మెచ్చదగినది. విద్య , ఉత్తమ గుణం మనిషిని మతాల గీతలను దాటిస్తాయనే సందేశం ఈ కథలో ఉంది.

ఉన్నత చదువుల కోసం ఢిల్లీ చేరిన హిందూ మహిళ, ముస్లిం యువకుడి మధ్య ఏర్పడ్డ బంధం ఎంత సున్నితమైందో, అంత దృఢమైంది.

ఈ కథ రాయడానికి రచయిత కొంత సాహసమే చేశారనవచ్చు. ఎంగిలి కథనైతే ఎవరికివారు చదివి ఆస్వాదించవలసిందే కానీ వివరణకు అందదది.

ముద్దుకు, స్త్రీ మనసుకు ఉన్న అమలిన బంధాన్ని రచయిత ఎంతో మృదువుగా చెప్పారు.కథ పూర్తయ్యాక ఆ చర్య తప్పా ఒప్పా అనే మీమాంసలో కొద్దిసేపు అలాగే ఉండిపోతాం.

'మరక మంచిదే' మరో స్త్రీవాద కథ. నెలసరి పీరియడ్స్ తో ఇబ్బంది పడే ఆడవారికి ఆ సమయంలో లేని పోని కండిషన్స్ పెట్టి సతాయించే సమాజాన్ని నిలదీసే కథ ఇది.

ప్రధాన పాత్ర సుమ చేసే సాహసానికి మహిళాలోకం జేజేలు పలకాల్సిందే. పేదింటి ఇద్దరమ్మాయిలు పండుగకి ఇంటికొచ్చిన సందర్భంలో జరిగిన విస్మయ



సంఘటనల సమ్మేళనం పండుగ కథ.

బంధాలు– అనుబంధాలు, జానకి విముక్తి కథలు యాభై ఏళ్ల క్రిందటి సామాజిక పరిస్థితులను చూపుతాయి.

ఈ రెండు కథల్లో పడుపు వృత్తియే జీవనాధారంగా బతికే కుటుంబాల్లో స్త్రీల వెతలను మనసుల్ని కదిలించేలా విప్పి చెప్పారు రచయిత.

సెరిబ్రల్ పాల్సీ అనే మెదడు ఎదుగుదలకు అడ్డుపడే రుగ్మతతో పుట్టిన బిడ్డను నిర్లిప్తతతో వదిలేయక.. నిర్విరామ శ్రమ, పట్టుదలతో ఓ తల్లి పడ్డ ఆరాటమే 'రబ్బరుబొమ్మ' కథ.

'వరశాపం' సులోచన, సుందర్రాజుల అపురూప ప్రేమకావ్యం.

సుందర్రాజు త్యాగం, పల్లె పడచు సులోచన ఔదార్యం మనసులో నిలిచిపోతుంది.

'సుమిత్ర' కూడా యువత గుండెల్ని తడిమే వింతైన ప్రేమ కథ. పెళ్లిళ్లు వేర్వేరుగా అయినా అంతిమంగా ప్రేమ ఎలా నిలిచిపోతుందో నిరూపించే కథ ఇది.

'ఎనిమిదో అడుగు' వర్తమాన కథ.

ఆధునిక మహిళ జీవిత భాగస్వామిని ఎంచుకొనే తీరును సమర్థించే తల్లి, సర్దుకుపోయే తండ్రి మధ్య జరిగే సన్నివేశాలు కథను నడిపిస్తాయి.

ఒక రచనపై అభిప్రాయం చెప్పేప్పుడు పాఠకుడి సామాజికత, ఆలోచనా సరళి, భావజాలం, జీవన నేపథ్యం తప్పకుండా ప్రభావితం చేస్తాయి. ఒక పాఠకుడిగా నాకు ఈ సంపుటిలో నచ్చిన అంశాలివి.

**వొల్లాల చిరంజీవి నరసయ్య,**
**9440358811**

## పుస్తకాల తోటలో (42)

**డా: అమ్మిన @ 77298 83223**

సిద్దిపేట జిల్లాలో వస్తున్న బాలసాహితీ చైతన్యం తెలుగు బాల సాహితీ క్షేత్రానికి మకుటాయమానం అనవచ్చు, అందులో భాగంగానే జిల్లాకు చెందిన మద్దూరు మండలం నర్సాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడి పిల్లలు రాసిన "మా ఊరి మర్రి" కథల సంకలనం ఒకటి. ఈ బడిలో కథలు రాసేవారితో పాటు బొమ్మలు గీసే పిల్లలు ఉండటం విశేషం.

ఇందులోని 14 కథలు అచ్చమైన ఇంటి భాషలో సాగటం మరో విశేషం పాఠశాల తెలుగు అధ్యాపకులు గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ గారి నేతృత్వంలో వెలువడిన ఈ కథా సంకలనంలో పిల్లలు తమ మనోభావాలు ఆలోచనలు వారి వారి అక్షర పరిజ్ఞానం మేరకు వ్యక్తపరిచే ప్రయత్నంలో సఫలం అయ్యారు.

"చెలిమి" కథ నుంచి "భూతం సాయం" వరకు గల ఈ కథలు అన్నీ చిన్ని చిన్ని సందేశాలతో ఉండి ఆలోచింపచేసేలా ఉన్నాయి.

స్నేహితులను విడదీసే తంపుల మారితనం వారు అన్నిచోట్ల ఉంటారు, కానీ అసలు విషయం తెలుసుకుని తమదైన మంచి స్నేహం కొనసాగించుకోవాలి అనే అసలు సత్యం చాటారు శ్వేత వెన్నెల అనే అమ్మాయిలు, ఎంతో అన్యోన్యంగా ఉండే వీరి మధ్య తగువు పెట్టి విడగొట్టాలని ప్రయత్నించిన రమ్య ప్రయత్నాన్ని కావ్య అనే అమ్మాయి ఎలా ఛేదించింది తెలియాలి అంటే గట్టు శ్వేత వ్రాసిన "చెలిమి" కథ చదవాలి.

పిల్లల్లో వాస్తవ దృష్టితో పాటు అబ్బురపరిచే అద్భుత రస ప్రధానమైన ఆలోచనలు వస్తాయి అనడానికి ఉదాహరణగా ఇందులో తనుష్, శనిగరం రాము, వ్రాసిన మాట్లాడే బొమ్మ, రెక్కల సైకిల్, కథలను చెప్పవచ్చు. ఈ కథలు అద్భుతంగా నడిచి అందులో కష్టానికి తగిన ఫలితం ఉంటుందని, పర్యావరణ పరిరక్షణ ద్వారా కలిగే లాభం గురించిన చక్కని సందేశాలను సైతం పిల్లలు తమ కథల్లో అన్వయించడం అభినందనీయం. మనకు సాయం చేసిన వారికి తిరిగి విధిగా సాయం చేయాలనే మంచి నీతిని అందించిన మరో కథ "భూతం సాయం"తో పాటు బసవరాజు వెన్నెల రాసిన "మాబడి" వ్యాసం పోలిన కథలో పాఠశాల నిర్వహణ తీరును కళ్ళకు కట్టింది, జాహ్నవి రెడ్డి వ్రాసిన "మాఊరి మర్రి" బుల్లి కథ చెట్ల అవసరాన్ని అందంగా చెప్పింది,



తనదైన అలసత్వంతో అఖిల్ అనే పిల్లాడు తప్పు పనులు చేసి జైలు పాలై చివరకు జీవితం మీద విరక్తితో చనిపోవాలనుకుంటాడు కానీ వినయ్ అనే స్నేహితుని భరోసాతో తన గుణం మార్చుకుని కష్టపడి చదివి పోలీస్ ఉద్యోగం పొంది తనను ఛీదరించుకున్న జనంతోనే సెల్యూట్ చేయించుకున్న అఖిల్ స్ఫూర్తిగాథ రచయిత్రి చిత్రకారురాలు అయిన వెన్నెల రాసిన "మార్పు" కథ ద్వారా చదవవచ్చును.

ప్రతి మనిషికి పశ్చాత్తాపం ఎంత అవసరమో అది స్నేహ గుణాన్ని ఎంతగా బలోపేతం చేస్తుందో చక్కగా తెలిపిన కథ "స్కూల్ డ్రెస్", స్నేహితులను విడదీసే వారికి బుద్ధి చెప్పిన మరో మంచి కథ "స్నేహం"తో పాటు తుమ్మల అరవింద్ అనే ఏడవ తరగతి విద్యార్థి గిరిజన నక్కల భాషతో తెలుగు లిపిలో వ్రాసిన కథ "తీన్ జన దోస్తులే" ఈ పుస్తకానికి అదనపు ఆకర్షణగా ఉంది.

ఇందులోని కథలన్నీ విద్యార్థుల జీవితాల్లోని అంశాలతోనే ముడిపడి ఉంటాయి, కథల్లోని పాత్రల పేర్లు కూడా పిల్లల పేర్లు పెట్టుకోవడంలో బాల రచయితల్లోని స్థానిక వాస్తవ దృష్టిని అర్థం చేసుకోవాలి, ఇందులో చాలా కథలకు బొమ్మలు సైతం కథలు వ్రాసిన పిల్లలు వేయడం విశేషం, మరికొన్ని కథలకు ఆ పాఠశాల పిల్లలే బొమ్మలు గీయడం ఒక నూతన ఒరవడికి నాంది పలికినట్టు అయింది. నర్సాయపల్లి బడి పిల్లల ఈ కథా కృషిని అందరూ విధిగా చదవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మాఊరి మర్రి (బడి పిల్లల కథలు) పేజీలు: 35,వెల: అమూల్యం, ప్రతులకు: గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, సెల్:9490003295

# బిజినెస్

## బ్రాండెడ్ కలర్ కోటెడ్ షీట్ల తయారీ సామర్థ్యం పెంచిన కామధేను లిమిటెడ్

హైదరాబాద్ : తెలంగాణలో తన బ్రాండ్ 'కామధేను కలర్ మాక్స్ షీట్' మార్కెట్ వాటా మరియు ఉనికిని తిరిగి బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక చర్యలో భాగంగా, భారతదేశంలో అతిపెద్ద బ్రాండెడ్ టిఎంటి బార్ల తయారీదారు మరియు రిటైల్ విక్రేత అయిన కామధేను లిమిటెడ్, ఒక సంవత్సరం లోపు తన తయారీ సామర్థ్యాన్ని 25% పెంచాలని తన ప్రణాళికలను ప్రకటించింది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్కు అనుగుణంగా కొత్త వ్యాపార వ్యూహాన్ని అభివృద్ధి చేశారు. కామధేను లిమిటెడ్ ఈ డిమాండ్ను వచ్చే ఏడాదిలోగా 2400 మెట్రిక్కుం టన్స్ డి 3000 మెట్రిక్కుం టన్స్ కి పెంచాలని భావిస్తోంది. తయారీ కర్మాగారం తెలంగాణలోని సిద్దిపేటలో ఉంది.

కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ మాట్లాడుతూ, "నేడు, కామధేను కలర్ కోటెడ్ను అనేక ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ప్రాజెక్టులలో ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలో నిరంతరం పెరుగుతున్న గృహ మరియు మౌలిక సదుపాయాల రంగం ద్వారా మా ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను చూసి, మా అధిక నాణ్యత గల కలర్ కోటెడ్ షీట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. తెలంగాణలో స్థిరమైన ఆర్థిక వృద్ధిని మేము గమనిస్తున్నాము, గృహ మరియు మౌలిక సదుపాయాల రంగం ప్రీమియం స్టీల్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుదలను ఎదుర్కొంటోంది. ఈ వృద్ధిని తీర్చడంపై మేము దృష్టి సారించాము మరియు తదనుగుణంగా మా వ్యాపార వ్యూహాలను సమలేఖనం చేసాము." అన్నారు.




## తాడేపల్లిలో రామరాజ్ షోరూమ్ ప్రారంభం



"గౌరవనీయులకు" అనే ముద్రతో అమ్ముడవుతున్న రామరాజ్ కాటన్ దుస్తుల కంపెనీ. ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా, తాడేపల్లిలో షోరూమ్ను ప్రారంభించింది. విశ్వహిందూ పరిషత్ పారిశ్రామికవేత్త జాతీయ ధర్మకర్త, డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్కుమార్ ిఓరూం ప్రారంభించగా శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, మాజీ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రాంరావు జ్యోతి ప్రజ్వలన చేసారు.
బక్షి మోటార్స్ అధినేత సత్ప్రీత్ సింగ్ లం మొదటి కొనుగోలు చేసారు. రామరాజ్ కాటన్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ శ్రీ కె.ఆర్. నాగరాజన్ సభకు ఘనస్వాగతం పలికి బాక్టీరియల్ మరియు వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మనలను రక్షించడానికి రామ్రాజ్ కొత్తగా యాంటీ బాక్టీరియల్ ధోతీలను ప్రారంభించారు.

## శ్రీకాకుళంలో బోయింగ్ హెల్త్కేర్ ఇనీషియేటివ్



శ్రీకాకుళం : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బోయింగ్ హెల్త్ కేర్ ఇనీషియేటివ్ను ప్రారంభించారు. డాక్టర్స్ ఫర్ యూ (డీఎఫ్వై) భాగస్వామ్యంతో, బోయింగ్ చేపడుతున్న ఈ చొరవ.. రోగులకు అందించే సేవలను మెరుగుపరచడానికి, వైద్య సిబ్బందికి సహాయం అందించడానికి ఉపయోగపడుతుంది. అలాగే, ఎప్పటికప్పుడు ఆరోగ్యరంగంలో ఎదురవుతున్న సరికొత్త సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన రోగ నిర్ధారణ, చికిత్సా సాధనాలను కూడా ఈ కేంద్రం అందిస్తుంది. సుమారు 28 లక్షల మంది గ్రామీణ ప్రజలకు సేవలందించే రీతిలో, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఈ ప్రాంతంలోని వెనుకబడిన వర్గాల వారికి వైద్య, ఆరోగ్య సేవలందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది.
డాక్టర్స్ ఫర్ యూ (డీఎఫ్వై)తో భాగస్వామ్యంతో బోయింగ్ సంస్థ ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అత్యవసర పరికరాలు అందజేసింది. వాటిలో ప్రధానంగా అత్యవసరమైన రోగనిర్ధారణ, చికిత్స పరికరాలు ఉన్నాయి. వాటివల్ల మరింత మెరుగైన రోగుల చికిత్స అందుతుంది. దానికితోడు సహాయ సిబ్బంది కూడా ఉండడంతో ఈ కేంద్రం మరింత బలోపేతం అయ్యి, ఎప్పటికప్పుడు సరికొత్తగా వస్తున్న ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం వస్తుంది

## గోదావరిలో ఓలా ఎలక్ట్రిక్ రోడ్స్టర్ ఎక్స్ డెలివరీల ప్రారంభం



భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే ఈవీ కంపెనీ అయిన ఓలా ఎలక్ట్రిక్, గోదావరిలో దాని రోడ్స్టర్ ఎక్స్ పోర్ట్ఫోలియో మోటర్సైకిళ్ల డెలివరీలను ఈరోజు ప్రారంభించినట్లు వెల్లడించిన. దాని రైడ్ ది ఫ్యూచర్ ప్రచారంలో భాగంగా మొదటి 5,000 మంది కస్టమర్లకు రూ. 10,000 విలువైన ఆఫర్లను కూడా కంపెనీ ప్రకటించింది. వీటిలో పొడిగించిన వారంటీ, మూవ్ఓఎస్ం మరియు ఎసెన్షియల్ కేర్ భాగంగా ఉంటాయి.
ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్ మరియు ఎండి భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, "స్కూటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. రోడ్స్టర్ ఎక్స్ అనేది మోటర్సైక్లింగ్ విభాగంలోకి మా ప్రవేశాన్ని గుర్తించే ఒక సాహసోపేతమైన ముందడుగు. భవిష్యత్ బైక్ను నడపాలనుకునే తరం కోసం రోడ్స్టర్ ఎక్స్భారతదేశంలో రూపొందించబడింది, ఇంజనీరింగ్ చేయబడింది మరియు నిర్మించబడింది. నేటి నుండి డెలివరీలు ప్రారంభమవుతుండటంతో, రోడ్స్టర్ ఎక్స్ 2 వీలర్ కేటగిరీలో ఈవీ ల నిజమైన సామర్థ్యాన్ని వెల్లడి చేస్తుంది, ఈవీ స్వీకరణ మరియు చ ఎండ్ ఐస్ లజ్ కి వ్యాప్తిని వేగవంతం చేస్తుంది" అని అన్నారు.

## సోలార్ ఇన్స్టాలేషన్తో మోండెలెజ్ ఇండియా ఒప్పందం



శ్రీసిటీ, తిరుపతి : స్థిరత్వం మరియు స్వచ్ఛమైన శక్తికి దాని దీర్ఘకాలిక నిబద్ధతను బలోపేతం చేస్తూ, మోండెలెజ్ ఇండియా తన శ్రీ సిటీ ఫ్యాక్టరీలో 6.251 ఎం విఏ క్యాప్టివ్ సోలార్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేసింది. ప్రపంచవ్యాప్తంగా మోండెలెజ్ కోసం ఇది అతిపెద్ద క్యాప్టివ్ సోలార్ ప్లాంట్లలో ఒకటి. బాధ్యతాయుతమైన తయారీ మరియు పర్యావరణ అనుకూల సరఫరా గొలుసును నిర్మించడంపై కంపెనీ నిరంతర దృష్టిని ఈ చొరవ నొక్కి చెబుతుంది. ఈ చొరవ గురించి , మొండేలెజ్ ఇండియా సరఫరా గొలుసు ఉపాధ్యక్షుడు వెంకట్ వేనేపల్లి మాట్లాడుతూ "మొండేలెజ్ ఇండియాలో మా కార్యకలాపాలలో స్థిరత్వం ప్రధానమైనది. మా శ్రీ సిటీ ఫ్యాక్టరీలోని సౌర ప్లాంట్ మా సరఫరా గొలుసులో పునరుత్పాదక శక్తిని అనుసంధానించడం ద్వారా బాధ్యతాయుతమైన వృద్ధిపై నిరంతర దృష్టికి నిదర్శనం. వ్యాపార కొనసాగింపు మరియు మా దీర్ఘకాలిక పర్యావరణ లక్ష్యాలు రెండింటికీ మద్దతు ఇచ్చే స్థితిస్థాపక సరఫరా నెట్వర్క్ను నిర్మించే దిశగా ఇది ఒక అడుగు." అన్నారు. ఈ మైలురాయిని జరుపుకోవడానికి, సౌర ప్లాంట్ను ముఖ్య అతిథి శ్రీ సిటీ ఎండి శ్రీ రవి సన్న రెడ్డి, మొండేలెజ్ ఇండియా నుండి సరఫరా గొలుసు ఉపాధ్యక్షుడు వెంకట్ వేనేపల్లితో కలిసి ప్రారంభించారు.

## మొటిమల ఉపశమనం కోసం ఎమ్ముటిక్స్ ఫ్లావ్ లిజో

ముంబై ఎమ్కుర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన ఎమ్ముటిక్స్ బయోఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, ఫ్లావ్లిజో ఎక్నర్ట్ యాక్నే కేర్ను ప్రారంభించడంతో యాంటీ-మొటిమల చర్మ సంరక్షణ విభాగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. ఈ శ్రేణిలో సైన్స్ ఆధారిత మరియు లక్ష్య విధానంతో మొటిమల సంరక్షణను పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ శ్రేణిలో ఫ్లావ్లిజో యాక్నే స్పాట్ కరెక్టర్, మూడు నుండి ఐదు రోజుల్లోపు ప్రారంభ మొటిమలను దృశ్యమానంగా తగ్గిస్తుందని నిరూపించబడిన వేగవంతమైన-నటన బైఫాసిక్ సొల్యూషన్ మరియు ఫ్లావ్లిజో యాక్నే కేర్ మాయిశ్చరైజింగ్ జెల్, మొటిమల బారిన పడే చర్మాన్ని రంధ్రాలు మూసుకుపోకుండా హైడ్రేట్ చేయడానికి సహజ సారాలతో సుసంపన్నమైన నాన్-కామెడోజెనిక్ ఫార్ములేషన్ ఉన్నాయి. రెండు ఉత్పత్తులు సురక్షితమైన, ప్రభావవంతమైన మరియు సౌకర్యవంతమైన రోజువారీ ఉపయోగం కోసం అభివృద్ధి చేయబడ్డాయి, సైన్స్ ఆధారిత చర్మ సంరక్షణ పరిష్కారాల పెరుగుతున్న డిమాండ్ను తీరుస్తాయి.కొత్త శ్రేణి గురించి ఎమ్ముటిక్స్ బయోఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ సిఈఓ సత్య నారాయణన్ మాట్లాడుతూ, "ఎమ్యూటిక్స్లో, క్లినికల్ ఎఫిషియసీతో రోజువారీ చర్మ సంరక్షణ అవసరాలను తీర్చడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఫ్లావ్లిజో శ్రేణితో, వ్యక్తులు మొటిమలను సులభంగా నిర్వహించడానికి శక్తినిచ్చే సైన్స్ ఆధారిత, వినియోగదారు-స్నేహపూర్వక ఉత్పత్తులను అందించడం మా లక్ష్యం. ఈ శ్రేణి పరిచయం భారతదేశం అంతటా అధిక-నాణ్యత చర్మసంబంధ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనే మా దృష్టికి నిదర్శనం. అన్నారు

# సంస్కృతి,సమైక్యత మేళవింపుగా.. జీ తెలుగు 'ప్రేమతో..'!




హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో 83 మిలియన్ల ప్రేక్షకులను,24 మిలియన్ల ఇళ్లకు చేరువైన జీ తెలుగు తన కొత్త గుర్తింపు'ప్రేమతో.. జీ తెలుగు'తో నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తోంది.'ప్రేమతో.. జీ తెలుగు' క్యాంపెయిన్లో భాగంగా, జీ తెలుగు ఛానల్ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను అద్భుతంగా ఆవిష్కరించేబ్రాండ్ ఫిల్మ్ను ప్రసారం చేసింది. 'మమతతోనే మాట మధురం' అనే సిద్ధాంతంతోరూపొందిన ఈ ఫిల్మ్, తెలుగు సంస్కృతి, సమాజం, సమిష్టి భావాల సంగమం.
ఈ వేడుకలో జీ తెలుగు సీరియల్స్ నటీనటులైన జగద్ధాత్రి-కేదార్, అరుంధతి, భాగమతి, అమరేంద్ర, చామంతి-ప్రేమ్, ఆద్య-శ్రీను, రామలక్ష్మి-శౌర్య,భూమితోపాటు మరికొందరు సందడి చేశారు. ఈ బ్రాండ్ ఫిల్మ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రేక్షకులతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి మనసు దోచేలా ఉంది.
ఈ సందర్భంగా జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ.. ''ప్రేమతో.. జీ తెలుగు'క్యాంపెయిన్తెలుగు సంస్కృతి, సంప్రదాయాలే ప్రధానంగా సాగుతుంది. తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొనేందుకు జీ తెలుగు ఎల్లప్పుడూ ముందుంటుంది. మన వివాహ పద్ధతిలోని సౌందర్యాన్ని కళ్లకి కట్టినట్లు చూపించే ఈ బ్రాండ్ ఫిల్మ్ తెలుగు సంస్కృతి, విలువలు, ఆచారాలను ఆవిష్కరిస్తుంది. ఇది కేవలం రీబ్రాండింగ్ మాత్రమే కాదు, ప్రేక్షకులతో జీ తెలుగు అనుబంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది. ఎప్పటిలాగే తెలుగు ప్రేక్షకులు జీ తెలుగు నూతన ప్రయాణాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అన్నారు.

# దేశంలోని రెండు గొప్ప రైల్ ఇంజనీరింగ్ అద్భుతాలు

## ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సహకారం



ముంబై జూన్ 2025: ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా దేశంలోని అత్యంత ప్రసిద్ధ రైల్వే వంతెనలలో రెండుంటికి కీలకమైన ఉక్కును సరఫరా చేయడం ద్వారా భారతదేశ మౌలిక సదు-పాయాల పరివర్తనలో తన పాత్రను గర్వంగా బలోపేతం చేసింది, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ వంతెనకు 70% ఫ్లాట్ స్టీల్ను మరియు భారతదేశంలోని మొట్టమొదటి కేబుల్-స్టేడ్ రైల్వే వంతెన అయిన అంజి ఖాడ్ వంతెనకు 100% ఉక్కును సరఫరా చేసింది.
గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐకానిక్ అంజి మరియు చీనాబ్ వంతెనలను అంకితం చేయడం 2047 నాటికి విక్షిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడంలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ ఇంజనీరింగ్ అద్భుతాలు నిజంగా కొత్త భవిష్యత్తును నిర్మించాలనే భారతదేశం యొక్క సంకల్పం మరియు సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియాఇండియా ప్రపంచ స్థాయి ఉక్కును సరఫరా చేయడం ద్వారా ఈ కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు దోహదపడినందుకు వినయంగా మరియు గర్వంగా ఉంది, ఇది భారతదేశం యొక్క ముందుకు సాగడానికి శక్తినిస్తుంది.
చీనాబ్ వంతెనలో ఉపయోగించిన మొత్తం ఉక్కులో 70% వాటా కలిగిన ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ఇండియా 25,000మెట్రిక్ టన్ ల అధిక-బలం కలిగిన స్ట్రక్చరల్ స్టీల్ను సరఫరా చేసింది. ఇందులో వివిధ భాగాల కోసం ప్రత్యేకమైన స్టీల్ గ్రేడ్లు, వంపు కోసం అధిక-బలం కలిగిన స్టీల్ మరియు స్తంభాల కోసం టైలర్డ్ చేయబడిన గ్రేడ్లు ఉన్నాయి, ఈ స్థాయిలో భారతదేశంలో మొదటిసారిగా ఈ ఘనత సాధించబడింది.
భారతదేశంలోని రెండు గొప్ప రైల్ ఇంజనీరింగ్ అద్భుతాలను పూర్తి చేయడంలో విజయం సాధించడంపై, ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా డైరెక్టర్ మరియు సేల్స్ %డ% మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రంజన్ ధర్ మాట్లాడుతూ : " ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ఇండియా చేపట్టిన ఈ చొరవ 'విక్షిత్ భారత్' దార్శనికతకు నిజమైన నిదర్శనంగా నిలుస్తుంది. చీనాబ్ మరియు అంజి ఖాడ్ వంతెన కేవలం ఇంజనీరింగ్ అద్భుతం కాదు, భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న స్వావలంబన మరియు పారిశ్రామిక బలానికి చిహ్నం. ఈ మైలురాయి ప్రాజెక్టుకు మా సహకారం గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో మా లోతైన సమన్వయాన్ని ప్రతిబింబిస్తుంది." అన్నారు.



# వోక్స్ వ్యాగన్ గ్రూప్కు ఒప్పో సెల్యులార్ స్టాండర్డ్ లైసెన్స్

OPPO | VOLKSWAGEN AKTIENGESELLSCHAFT

ప్రముఖ స్మార్ట్ పరికర సంస్థ ఒప్పో 5 తో సహా సెల్యులార్ స్టాండర్డ్-ఎసెన్షియల్ పేటెంట్ల పోర్ట్ఫోలియోను గ్రూప్కు లైసెన్స్ ఇవ్వడానికి వోక్స్ వేగన్ )తో గ్లోబల్ పేటెంట్ లైసెన్సింగ్ ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది. ఒప్పందం ప్రకారం, ఇది దాని గ్లోబల్ ఉత్పత్తి శ్రేణిలో దాని కనెక్ట్ చేయబడిన వాహన సమర్పణల కోసం వినియోగదారు అనుభవాలను పెంచుతుంది.
"ఈ పేటెంట్ లై సెన్సింగ్ ఒప్పందం ద్వారా వోక్స్వ్యాగన్తో సహకరించడానికి మేము సంతోషిస్తున్నాము" అని ఒపకపో లో పేటెంట్ లైసెన్సింగ్ హెడ్ విన్సెంట్ లిన్ అన్నారు. "ఈ సహకారం విలువను గుర్తించడంలో వోక్స్ వ్యాగన్ ఐపి బృందం కృషి మరియు దూరదృష్టి ఎంతో ప్రశంసనీయం. ఈ భాగస్వామ్యం సెల్యులార్ టెక్నాలజీ ఆవిష్కరణలో ఒప్పోనాయకత్వానికి మరియు దీర్ఘకాలిక ఆవిష్కరణ మరియు పరిశ్రమ వృద్ధికి శక్తినిచ్చే దీర్ఘకాలిక, ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన మేధో సంపత్తి పర్యావరణ వ్యవస్థను సృష్టించాలనే మా నిబద్ధతకు మరింత గుర్తింపు." అనొఇ అన్నారు.

# కొత్త 2025 యెజ్డి అడ్వెంచర్ వచ్చేసింది



పూణే : జావా యెజ్డి మోటార్ సైకిల్స్ యెజ్డి అడ్వెంచర్ యొక్క 2025 ఎడిషన్ను ఆవిష్కరించింది, ఇది భారతదేశ అవార్డు గెలుచుకున్న అడ్వెంచర్ టూరర్ అనే సాధారణ నిజంపై నిర్మించబడింది: భారతదేశంలో, సాహసం అనేది ఒక మనస్తత్వం. పర్వత మార్గాల గురించి కలలు కనే మరియు నగర గందరగోళాన్ని ప్రతిరోజూ నావిగేట్ చేసే రైడర్ల కోసం రూపొందించబడిన ఈ కొత్త అడ్వెంచర్, కలకాలం ఉండే డిజైన్లో చుట్టబడిన నమ్మకమైన సామర్థ్యాన్ని అందిస్తుంది.
2025 యెజ్డి అడ్వెంచర్ దాని కమాండింగ్ ట్విన్ ఎల్ ఈడీ హెడ్లైట్లు మరియు విలక్షణమైన ర్యాలీ-ప్రేరేపిత ముక్కుతో క్లాసిక్-%ూణం% స్టైలింగ్ను స్వీకరించి, స్పష్టమైన రహదారి ఉనికిని సృష్టిస్తుంది. దీని ఇంధన ట్యాంక్ యెజ్డి యొక్క అడ్వెంచర్-టూరింగ్ వారసత్వానికి నిదర్శనం. దీని ఇంటిగ్రేటెడ్ ప్రధాన పంజరం సంసిద్ధతను సూచిస్తుంది, దాని పట్టణ-మొదటి వైఖరి సామర్థ్యాన్ని వాగ్దానం చేస్తుంది మరియు దాని సిల్హౌట్ దృఢత్వం మరియు స్థిరత్వాన్ని ప్రకటిస్తుంది.
"మీకు అవార్డు గెలుచుకున్న అడ్వెంచర్ టూరర్ ఆఫ్ ది ఇయర్ ఉన్నప్పుడు మీరు ఏమి చేస్తారు? మీరు దాని పరిమితులను దాటుతారు" అని జావా యెజ్డి మోటార్సైకిల్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ తరేజా అన్నారు. "మేము భారతదేశంలో అత్యంత నిజాయితీగల అడ్వెంచర్ టూరింగ్ మోటార్సైకిల్ను సృష్టించాము మరియు మేము దానిని మా సిగ్నేచర్ శైలిలో చేసాము - ఇది ఒక క్లాసిక్, ఇది ఒక యెజ్డి. ఇదిగో భారతీయ అడ్వెంచర్ బైకర్లు ఎదురుచూస్తున్న మోటార్సైకిల్ - భారతీయ రోడ్ల నుండి పుట్టిన డిజైన్, టెక్ మరియు పనితీరు యొక్క సరైన కలయిక. ఉదయం ట్రాఫిక్ నుండి వారాంతంలో తప్పించుకునే వరకు ఆ కలల మోటార్సైకిల్ సాహసం వరకు భారతీయ రైడర్లు ఎదుర్కొనే వాటిని ఇది నమ్మకంగా నిర్వహిస్తుంది." అన్నారు.

## కోయంబత్తూరులో జి స్క్వేర్ గ్రూప్ మెగా టౌన్షిప్




హైదరాబాద్ : ప్రముఖ దక్షిణ భారత రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు మరియు మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విస్తారమైన టౌన్షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్ను ప్రకటించింది. రాకిండో నుండి ₹707 కోట్లకు 714 ఎకరాల ప్రాజెక్ట్ను కొనుగోలు చేయడం, కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే ప్రధాన పెట్టుబడుల శ్రేణిలో తాజాది. ఆస్ట్రియా రియల్ ఎస్టేట్ డెవలపర్స్ (ఫీనిక్స్ మిల్స్ అనుబంధ సంస్థ) రిటైల్ అభివృద్ధి కోసం 9.03 ఎకరాల కొనుగోలు, ప్రపంచ స్థాయి ఐటీ పార్క్ కోసం ఎల్ అండ్ టి నిబద్ధత మరియు ఎల్కాట్ సెజ్లో 1,500 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించడం వంటి ఈ ప్రాంతంలోని ఇతర ఇటీవలి పెట్టుబడుల తర్వాత ఇది వస్తుంది.కోవై హిల్స్ ప్రాజెక్ట్, ఇప్పుడు జి స్క్వేర్ సెవెన్ హిల్స్ గా పేరు మార్చబడింది జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ బాల రామజేయం మాట్లాడుతూ, "కోయంబత్తూరులో మా మెగా సెవెన్ హిల్స్ ప్రాజెక్ట్ను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. అపారమైన సంభావ్యత మరియు ప్లాట్లకు బలమైన డిమాండ్ ఉన్న నగరంలో వృద్ధి మరియు అభివృద్ధిని అన్లాక్ చేయడానికి మా నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుంది. రియల్ ఎస్టేట్లో విస్తరిస్తున్న ఆటగాడిగా, కీలకమైన ప్రదేశాలలో ప్రీమియం, నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లను అందించడమే మా లక్ష్యం. కోయంబత్తూరు యొక్క వేగవంతమైన వృద్ధి మరియు పెట్టుబడిదారుల విశ్వాసం దీనిని మా వ్యాపార ప్రణాళికలకు సరైన మార్కెట్గా చేస్తాయి. మేము వ్యూహాత్మక పద్ధతిలో విస్తరించడానికి కట్టుబడి ఉన్నాము మరియు ఈ ప్రాజెక్ట్ యొక్క తదుపరి దశ వృద్ధి కోసం ఎదురు చూస్తున్నాము. ఈ 714 ఎకరాల టౌన్షిప్లో వాణిజ్య మరియు నివాస అభివృద్ధిని అభివృద్ధి చేయడంలో పాల్గొనడానికి పెద్ద జెవి భాగస్వాములకు జి స్క్వేర్ కూడా తెరిచి ఉంది." అన్నారు.

## కొత్త ఎస్ ఎక్స్ ప్లస్ వేరియంట్తో హ్యుందాయ్ ఫెరోషియస్ వెర్నా




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దాని ఫ్యూచరిస్టిక్కు కొత్త ఎస్ ఎక్స్ ప్లస్ వేరియంట్ను పరిచయం చేయడం ద్వారా దాని ఉత్పత్తి శ్రేణిని మరింత పెంచింది. ఫెరోషియస్ సెడాన్, హ్యుందాయ్ వెర్నా. మాన్యువల్ మరియు విస్తృతంగా ప్రశంసలు పొందిన హ్యుందాయ్ ఐవిటి ట్రాన్స్మిషన్ రెండింటిలోనూ అందుబాటులో ఉన్న వెర్నా ఎస్ ఎక్స్ ప్లస్ కస్టమర్లకు మరింత బహుముఖ మరియు ఫీచర్-రిచ్ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

వెర్నా శ్రేణిని విస్తరించడంతో పాటు, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ఏడు మోడళ్లలో - గ్రాండ్ ఐ10, ఎన్ ఐఓఎస్, ఎక్స్టెర్ వెర్నా ఔరా, వెన్యూ, వెన్యూ ఎన్ లైన్ మరియు అల్కాజర్ లలో సజావుగా వైర్లెస్ యాపిల్ కార్ ప్లే మరియు ఆండ్రాయిడ్ ఆటో యాక్సెస్ను అందించడానికి రూపొందించబడిన కొత్త వైర్డ్ టు వైర్లెస్ అడాప్టర్ను కూడా పరిచయం చేసింది. ఈ ఆవిష్కరణ దాని కస్టమర్ల కోసం డిజిటల్ మరియు కనెక్ట్ చేయబడిన కార్ అనుభవాలను మెరుగుపరచడానికి నిబద్ధతను మరింత బలపరుస్తుంది.

కొత్త వెర్నా వె ఎస్ ఎక్స్ ప్లస్ ట్రిమ్ %డ% వైర్డ్ టు వైర్లెస్ అడాప్టర్ పరిచయంపై వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, " , 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' మరియు కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణల దృక్పథం ద్వారా మేము స్థిరంగా నడిపించబడుతున్నాము. కొత్త వెర్నా ఎస్ ఎక్స్ ప్లస్ వేరియంట్ పరిచయం ప్రీమియం ఫీచర్లను ప్రజాస్వామ్యీకరించడం మరియు మా కస్టమర్లకు యాజమాన్య అనుభవాన్ని పెంచడం అనే మా లక్ష్యంతో సరిపెట్టుకుంటుంది. అదనంగా, వైర్డ్ టు వైర్లెస్ అడాప్టర్ మా ఉత్పత్తి శ్రేణిలో యాక్సెస్ చేయగల మరియు అధునాతన కనెక్టివిటీ పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఈ జోక్యాలను మా కస్టమర్లు అభినందిస్తారని మేము విశ్వసిస్తున్నాము." అని అన్నారు.

## భారత్లో 26 కొత్త కార్లు లాంచ్కు హ్యుందాయ్ ప్లాన్!



భారతదేశ ప్యాసింజర్ వాహన మార్కెట్లో విపరీతమైన పోటీ నెలకొంది. దీంతో హ్యుందాయ్ తన పట్టును బలోపేతం చేసుకోవడానికి రెడీ అవుతోంది. 2030 నాటికి కంపెనీ 26 కొత్త మోడళ్లను భారతదేశంలో విడుదల చేయనుంది. ఇందులో కొత్త కార్లు, ఫేస్ లిఫ్ట్ వెర్షన్లు, హైబ్రిడ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు ఉంటాయి.

హ్యుందాయ్ చాలా కాలంగా భారతదేశంలో గట్టి పోటీని ఎదుర్కొంటోంది. టాటా, మహీంద్రాలాంటి కంపెనీల వేగవంతమైన వృద్ధి సవాలుగా మారింది. అటువంటి పరిస్థితిలో హ్యుందాయ్ దేశీయ డిమాండ్ను తీర్చడమే కాకుండా, దక్షిణ కొరియా తరువాత అతిపెద్ద ఎగుమతి కేంద్రంగా చేయాలనుకుంటోంది.

హ్యుందాయ్ బయాన్ (2026) హ్యుందాయ్ ఐ20 ఆధారిత క్రాసోవర్ మారుతి ఫ్రాంక్స్కు ప్రత్యర్థిగా ఉంటుంది. ధర రూ.10 లక్షల నుంచి ప్రారంభమై రూ.12 లక్షల వరకు ఉంటుంది. ఇది 2026 మధ్య నాటికి లాంచ్ కానుంది.

న్యూ-జెన్ వెన్యూ (అక్టోబర్ 2025) కొత్త డిజైన్, ప్రీమియం ఇంటీరియర్లను పొందుతుంది. ప్రతి నెలా 10,000 యూనిట్లకు పైగా అమ్మకాల లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది.

కొత్త ఐ20, అల్కాజార్ (2027-28) అద్భుతమైన స్టైలింగ్ పొందుతాయి. ఇది కాకుండా అనేక అద్భుతమైన ఫీచర్లు, భద్రతలో పెద్ద మార్పులు ఉంటాయి.

ఎక్స్టర్ ఫేస్లిఫ్ట్ 2026 మధ్య నాటికి తీసుకువస్తుంది. హ్యుందాయ్ ఎక్స్టర్ ఫేస్లిఫ్ట్ మోడల్ టాటా పంచ్తో పోటీపడుతుంది. ఇది ప్రీమియం ఎక్స్టీరియర్, ఇంటీరియర్ను పొందుతుంది.

హ్యుందాయ్ వెర్నా ఫేస్లిఫ్ట్ ఏప్రిల్ 2026 నాటికి విడుదల కానుంది. భారత్లో అంతగా రాణించకపోయినా ఎగుమతుల్లో వెర్నా టాపర్ గా నిలిచింది. ఇది కొత్త తరం వోక్స్ వ్యాగన్ విర్టస్, స్కోడా స్లావియా వంటి మోడళ్లకు గట్టి పోటీ ఇవ్వనుంది.

న్యూ జనరేషన్ క్రెటా (2028) హ్యుందాయ్ మొత్తం అమ్మకాలలో 40 శాతం క్రెటా నుండి మాత్రమే వస్తుంది. కొత్త మోడల్ పెట్రోల్, డీజిల్, ఈవీ, హైబ్రిడ్ ఆప్షన్లలో లభిస్తుంది. ఇది 2028 ఫిబ్రవరి నాటికి లాంచ్ కానుంది.

హ్యుందాయ్ లాంచ్ ప్లాన్ భారతదేశాన్ని కేవలం మార్కెట్గా కాకుండా ప్రపంచ కార్యకలాపాల కేంద్రంగా మార్చాలని కంపెనీ కోరుకుంటోంది. రాబోయే 2-3 సంవత్సరాలలో మీరు కొత్త కారు కొనాలని ఆలోచిస్తుంటే హ్యుందాయ్ ఈ లైనప్ మీకు అనేక ఆప్షన్స్ ఇస్తుంది.

## రూ. 1లక్షకు చేరువలో పసిడి ధరలు..



దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వెండి ధరలు సైతం స్థిరంగా కొనసాగుతున్నాయి. దేశంలో బంగారం ధరలు జూన్ 8, ఆదివారం స్థిరంగా ఉన్నాయి. దిల్లీలో 10గ్రాముల పసిడి(24క్యారెట్లు) ధర రూ. 99,76గా కొనసాగుతోంది. శనివారం కూడా ఇదే ధర పలికింది. ఇక 100 గ్రాముల(24క్యారెట్లు) బంగారం ధర రూ. 9,97,630గా ఉంది. 1 గ్రామ్ గోల్డ్ ప్రస్తుతం 9,976గా ఉంది. మరోవైపు దిల్లీలో 22 క్యారెట్ల బంగారం(10గ్రాములు) ధర సైతం స్థిరంగా రూ. 91,463గా కొనసాగుతోంది. క్రితం రోజు కూడా ఇదే ధర పలికింది. అదే సమయంలో 100 గ్రాముల(22క్యారెట్లు) పసిడి ధర రూ. 9,14,630గా ఉంది. 1 గ్రామ్ గోల్డ్ ధర రూ. 9,146గా ఉంది. ఇక దేశంలోని కీలక ప్రాంతాల్లో సైతం పసిడి రేట్లు ఆదివారం స్థిరంగా ఉన్నాయి. కోల్కతాలో 22 క్యారెట్ల పసిడి ధర రూ. 91,315గాను.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 99,615గా ఉంది. ముంబైలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ. 91,317 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 99,617గా ఉంది.

కాగా.. చెన్నైలో 22క్యారెట్ల గోల్డ్ ధర రూ. 91,311గాను, 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,611గా ఉంది. ఇక బెంగళూరులో 22 క్యారెట్ల గోల్డ్ రూ. 91,305గాను.. 24 క్యారెట్ల పసిడి రూ. 99,605గాను ఉంది. హైదరాబాద్లో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 91,319గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,619గా నమోదైంది. విజయవాడలో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 91,325గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,625గా నమోదైంది. విశాఖపట్నంలో రేట్లు వరుసగా రూ. 91,327- రూ. 99,627గా ఉన్నాయి. అహ్మదాబాద్లో.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 91,371గా.. 24 క్యారెట్ల పసిడ ధర రూ. 99,671గా కొనసాగుతోంది. భువనేశ్వర్లో 22 క్యారెట్ల బంగారం రేటు రూ. 91,310గా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610గా ఉంది.

**వెండి కూడా..**

దేశంలో వెండి ధరలు కూడా ఆదివారం స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం.. దిల్లీలో 100 గ్రాముల వెండి ధర రూ. 11,200గా ఉంది. ఇక కేజీ వెండి రూ. 1,12,000గా కొనసాగుతోంది. శనివారం కూడా ఇదే ధర పలికింది. కాగా.. హైదరాబాద్లో కేజీ వెండి ధర రూ. 1,21,400 పలుకుతోంది. వెండి ధరలు కోల్కతాలో రూ. 1,11,000.. బెంగళూరులో రూ. 1,09,200గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో రేట్లు వరుసగా రూ. 1,22,200- రూ. 1,19,800 గా ఉన్నాయి.



# తమిళనాడు, బెంగాల్లో బీజేపీ సర్కార్ షురూ

- డీఎంకే, సీఎం ఎంకే స్టాలిన్ అవినీతిలో అన్ని హద్దుల్ని దాటింది
- కేంద్రం హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

చెన్నై : తమిళనాడులో పర్యటిస్తున్న కేంద్రం హోం మంత్రి అమిత్ షా, అధికార పార్టీ డీఎంకేపై విరుచుకుపడ్డారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆయన పార్టీ డీఎంకే నాలుగేళ్లలో అవినీతికి సంబంధించి అన్ని పరిమితుల్ని దాటిందని ఆదివారం అన్నారు. మధురైలో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన అమిత్ షా.. 2026లో పశ్చిమ బెంగాల్, తమిళనాడులో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రతిజ్ఞ చేశారు.తమిళనాడులో డీఎంకే అవినీతికి కేంద్రంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం అందించిన రూ. 450 కోట్ల పోషకాహార కిట్లను ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పగించడం ద్వారా వారు భారీ కుంభకోణానికి పాల్పడ్డారని, పేదలకు ఆహారం అందకుండా చేశారని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వం రూ. 4600 కోట్ల ఇసుక కుంభకోణానికి పాల్పడిందని, దీని వల్ల రాష్ట్రంలోని పేద ప్రజలు అధిక ధరలకు ఇసుక కొనుగోలు చేయాల్సి వచ్చిందని అన్నారు.
తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) కుంభకోణాన్ని హోంమంత్రి కూడా విమర్శించారు. దీని వల్ల రాష్ట్ర ఖజానాకు రూ. 39,000 కోట్లు నష్టం వాటిల్లిందని, లేకుంటే ఈ నిధులతో రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలకు అదనంగా రెండు గదులు నిర్మించడానికి ఈ నిధులను ఉపయోగించవచ్చని చెప్పారు.

# 11 ఏళ్లుగా ప్రభుత్వంలో నారీశక్తి

- సాయుధ దళాలతో సహా అన్ని రంగాలలో మహిళలు స్ఫూర్తిప్రదాతలు
- మహిళల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం
- జన్ ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ కార్యక్రమాలు
- ఆడపిల్లలు ఉన్నతంగా ఎదిగేందుకు 'బేటీ బచావో, బేటీ పడావో'
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేర్లతో ఇళ్లు
- మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు
- మరిన్ని పథకాల అమలుకు యోచన
- 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలెన్నో
- ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ



దిల్లీ: మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ సర్కార్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. మహిళల నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రస్తావించారు. కేంద్రంలో వరుసగా మూడోసారి మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలోనే 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.
"విద్యా, క్రీడలు, స్టార్టప్, సైన్స్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా మన దేశ కీర్తిని పెంచుతున్నారు. అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. స్వచ్ఛ భారత్ ద్వారా వారి గౌరవాన్ని కాపాడడం నుంచి జన్ధన్ ఖాతాలతో వారిని ఆర్థికంగా బలోపేతం చేసేంత వరకు ఎన్నో పథకాలు అమలు చేశాం.
పేద మహిళల ఆరోగ్యం దృష్ట్యా 'ఉజ్వల్ యోజన' పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించాం. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'తో పేదలకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ప్రతి ఆడబిడ్డను రక్షించేందుకు, వారు ఉన్నతంగా ఎదిగేందుకు 'బేటీ బచావో, బేటీ పడావో'ను అమలు చేశాం. పేదలు, రైతులు, యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మీరంతా చూశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా 11 ఏళ్లుగా కృషి చేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం నుండి జన్ ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ కార్యక్రమాలు, మన నారీ శక్తికి సాధికారత కల్పించడంపై దృష్టి కేంద్రీకరించబడింది:
మహిళల నేతృత్వంలోని అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడాన్ని నొక్కి చెబుతూ, అభివృద్ధి చెందిన భారతదేశం వైపు ప్రయాణంలో మహిళలు పోషించిన పరివర్తనాత్మక పాత్రను హైలైట్ చేశారు.మన తల్లులు, సోదరీమణులు మరియు కుమార్తెలు ప్రతి అడుగులోనూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన సమయాలను చూశారని ప్రధానమంత్రి అన్నారు. కానీ నేడు వారు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క సంకల్పంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, విద్య నుండి వ్యాపారం వరకు ప్రతి రంగంలోనూ ఉదాహరణలుగా నిలుస్తున్నారు. గత 11 సంవత్సరాలలో నారీ శక్తి విజయాలు అందరు పౌరులకు గర్వకారణమని మోదీ అన్నారు.
ఎన్డీఏ ప్రభుత్వం ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని పునర్నిర్వచించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం, జన్ ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక మరియు అట్టడుగు స్థాయిలో సాధికారత వీటిలో ఉన్నాయి.
ఉజ్వల యోజన అనేక ఇళ్లకు పొగ లేని వంటశాలలను తీసుకువచ్చిన ఒక మైలురాయిగా ఆయన పేర్కొన్నారు. ముద్రా రుణాలు లక్షలాది మంది మహిళలు వ్యవస్థాపకులుగా మారడానికి మరియు వారి కలలను స్వతంత్రంగా కొనసాగించడానికి ఎలా దోహదపడ్డాయో కూడా ఆయన హైలైట్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేర్లతో ఇళ్ల ఏర్పాటు వారి భద్రత మరియు సాధికారత భావనపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపింది.
బేటీ బచావో బేటీ పఢావో ప్రచారాన్ని కూడా ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు, దీనిని ఆడపిల్లలను రక్షించడానికి జాతీయ ఉద్యమంగా ఆయన అభివర్ణించారు.
సైన్స్, విద్య, క్రీడలు, స్టార్టప్లు మరియు సాయుధ దళాలతో సహా అన్ని రంగాలలో – మహిళలు రాణిస్తున్నారని మరియు అనేక మందికి స్ఫూర్తిదాయకంగా ఉన్నారని శ్రీ మోదీ ధృవీకరించారు.
వివిధ కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం నుండి జన్ ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు, మా నారీ శక్తికి సాధికారత కల్పించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. ఉజ్వల యోజన అనేక ఇళ్లకు పొగ రహిత వంటశాలలను తీసుకువచ్చింది. ముద్రా రుణాలు లక్షలాది మంది మహిళా పారిశ్రామికవేత్తలు తమ సొంత నిబంధనలపై కలలు కనేలా చేశాయి. లో మహిళల పేరుతో ఇళ్ళు ఆవాస్ యోజన కూడా అద్భుతమైన ప్రభావాన్ని చూపిందన్నారు. బేటీ బచావో బేటీ పఢావో ఆడపిల్లలను రక్షించడానికి ఒక జాతీయ ఉద్యమాన్ని రగిలించింది. సైన్స్, విద్య, క్రీడలు, స్టార్టప్లు మరియు సాయుధ దళాలతో సహా అన్ని రంగాలలో, మహిళలు రాణిస్తున్నారు మరియు అనేక మందికి స్ఫూర్తినిస్తున్నారు.

## పాక్‌లో ఉగ్రవాదాన్ని పోత్సహిస్తే ప్రమోషన్లు

### కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్ర ఆక్షేపణ



వాషింగ్టన్:ప్రపంచంలోనే కరుడ ుగట్టిన ఉగ్రవాది, అల్రె?దా అగ్రనేత ఒసామా బిన్లాడెన్ ను పట్టించడంలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)కి సాయం చేసిన డాక్టర్ షకీల్ అఫ్రీదీపై పాకిస్థాన్ కఠిన చర్యలు తీసుకోవడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. షకీల్ అఫ్రీదిని విడుదల చేయాలంటూ అమెరికా చట్టసభ సభ్యుడు బ్రాడ్ షెర్మన్ చేసిన డిమాండ్ సరియైనదేనన్నారు. షకీల్ అఫ్రిదీని విడుదల చేయాలని పాకిస్థాన్ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అదే జరిగితే.. 9/11 నాటి ముంబయి ఉగ్రదాడుల బాధితులకు న్యాయం జరగడంలో కీలక ముందడుగు పడినట్లవుతుందన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్టు చేశారు.
పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించేందుకు శశిథరూర్ నేతృత్వంలోని అఖిలపక్ష కమిటీ.. అమెరికాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం జరిగిన సమావేశంలో బ్రాడ్ షెర్మన్.. పాకిస్థాన్ వైద్యుడి ప్రస్తావన తీసుకొచ్చారు. దీనిపై తాజాగా శశిథరూర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. " బ్రాడ్ షెర్మన్ డిమాండ్ను స్వాగతిస్తున్నాం. బిన్ లాడెన్కు పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. ఆయన ఎక్కడ ఉన్నాడన్న సమాచారాన్ని లీక్ చేశాడన్న కారణంతో ఓ వైద్యుడిని అక్రమంగా అరెస్టు చేసి, చిత్ర హింసలు పెడుతోంది. ఒక వేళ ఆ వ్యక్తే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే అవార్డులు, రివార్డులు వచ్చేవి." అంటూ పాక్ సైన్యాధ్యక్షుడిగా ఉన్న జనరల్ ఆసిం మునీర్కు.. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా పాక్ ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించిన విషయాన్ని పరోక్షంగా దుయ్యబట్టారు.
అఫ్రీదీ పాకిస్థాన్కు చెందిన వైద్యుడు. లాడెన్ కుటుంబసభ్యులకు సంబంధించిన డీఎన్ఏ నమూనాలను సేకరించేందుకు సీఐఏ పోలియో టీకా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయన సాయం చేశారు. ఈ క్రమంలో 2011లో అబొట్టాబాద్ మిలిటరీ కంటోన్మెంట్ శివారులోని ఓ సురక్షిత ప్రాంతంలో ఉన్న లాడెన్పై అమెరికా దాడి చేసి హతమార్చింది. ఇదంతా అఫ్రీదీ వల్లనేనని భావించిన పాక్ అధికారులు వెంటనే అఫ్రీదిని అరెస్టు చేశారు. 2012లో అక్కడి కోర్టు ఆయనకు 33 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అప్పటి నుంచి అతడు జైల్లోనే ఉంటున్నారు.

# బలూచ్ ప్రజల అణిచివేతకు కొత్త చట్టం

- బలూచిస్తాన్ ఉద్యమాన్ని అణిచేందుకు పాకిస్తాన్ ప్లాన్
- చట్టాన్ని వ్యతిరేకిస్తున్న హక్కుల సంఘాలు



పెషావర్: పాకిస్తాన్ పాలనకు, అణచివేతకు వ్యతిరేకంగా బలూచిస్తాన్ ప్రజలు ఉద్యమిస్తున్నారు. ప్రత్యేక దేశం కోసం బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి సంస్థలు ఆయుధాలతో పోరాటం చేస్తున్నాయి. అయితే, ఈ ఉద్యమాలను అణచివేసేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం కొత్త పథకాలను ప్రారంభించింది. జూన్ 4న బలూచిస్తాన్ అసెంబ్లీ ఉగ్రవాద నిరోధక (బలూచిస్తాన్ సవరణ) చట్టం 2025ను ఆమోదించింది. ఇది ఆ ప్రావిన్సులో పనిచేస్తున్న భద్రతా బలగాలకు విస్తృత అధికారాలను కట్టబెడుతోంది. ఈ చట్టంపై హక్కుల సంఘాలు, న్యాయ నిపుణులు, పౌర సంఘాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ చట్టం ఈ ప్రాంతంలో అణచివేత, అశాంతిని మరింతగా పెంచుతుందని హెచ్చరించారు.

**కొత్త చట్టం ఏం చెబుతోంది..?**

ఈ చట్టం పాకిస్తాన్ సైన్యం, ఐఎస్ఐతో సహా సైనిక, నిఘా సంస్థలు, ఎటువంటి అధికారిక అభియోగాలు దాఖలు చేయకుండా లేదా కోర్టులో హాజరుపర్చకుండా 90 రోజుల వరకు వ్యక్తుల్ని నిర్భంధించేందుకు అనుమతిస్తుంది. అనుమానం ఉంటే చాలు ఆ వ్యక్తుల్ని ఖైదు చేయవచ్చు. న్యాయ ప్రక్రియ జోక్యం చేసుకోకుండా చట్టాన్ని రూపొందించారు. సోదాలు, ఆస్తుల్ని జప్తు చేయడానికి ముందస్తు న్యాయ అనుమతి లేకుండా ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

**వివాదాస్పదంగా బిల్లు..**

ఈ చట్టం సివిల్ పోలీసింగ్, సైనిక కార్యకలాపాల మధ్య అధికార పరిమితుల్ని చెరిపివేస్తుంది. ముఖ్యంగా బలూచ్ జనాభాను లక్ష్యంగా చేసుకుని సామూహిక నిఘా, అణచివేతకు మార్గం సుగమం చేస్తుందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు.పాకిస్తాన్ మానవ హక్కుల కమిషన్ (%ఎ=జూ%) అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్ మరియు స్థానిక వాచ్డాగ్లు వంటి మానవ హక్కుల సంస్థలు ఈ చట్టాన్ని ఖండించాయి. ఇది రాజ్యాంగ రక్షణల్ని, అంతర్జాతీయ చట్టాలను, పాకిస్తాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 10ని ఉల్లంఘిస్తుంది.

**ఇప్పటికే బెలూచిస్తాన్లో అపహరణలు..**

స్వాతంత్ర్యం, హక్కుల కోసం నినదిస్తున్న బలూచ్ ప్రజల్ని పాక్ సైన్యం, ఐఎస్ఐ అపహరిస్తుంది. చాలా మంది కనిపించకుండా పోయారు. వారు ఎక్కడ ఉన్నారనే విషయాలు కూడా తెలియడం లేదు. తప్పిపోయిన వారిలో కొందరు 15-20 ఏళ్ుగా కనిపించలేదు. కొత్త చట్టం ఇప్పుడు ఈ అపహరణాల్ని చట్టబద్ధం చేసింది. చైనాలో ఉయ్ఘర్ ముస్లింలపై ఎలా అణచివేత కొనసాగుతుందో, ఇప్పుడు బలూచిస్తాన్లో అదే విధంగా ప్రజలపై దారుణాలు సాగుతాయి.

**చట్టాన్ని సమర్థిస్తున్న పాక్..**

ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలను బలోపేతం చేయడం అవసరమని వాదిస్తూ ప్రభుత్వం చట్టాన్ని సమర్థించింది. ఈ బిల్లు రాష్ట్ర వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారిని మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుందని, చట్టాన్ని గౌరవించే పౌరులు భయపడాల్సిన అవసరం లేదని ఒక ప్రాంతీయ ప్రతినిధి పేర్కొన్నారు.

## డెమొక్రాట్లకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు

- ఎలాన్ మస్క్‌కు ట్రంప్ వార్నింగ్
- ఇద్దరి మధ్య మరింత ముదిరిన వివాదం



వాఁఇంగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ట్రంప్ సర్కార్ తీసుకువచ్చిన "బిగ్, బ్యూటిపుల్ బిల్"పై ఇరువురు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేసుకున్నారు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ట్రంప్ ఎలాన్ మస్క్కి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వివాదాస్పద బిల్లుకు ఓటు వేసే రిపబ్లికన్లను శిక్షించడానికి ప్రయత్నిస్తే "తీవ్ర పరిణామాలు" ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించారు.
ప్రపంచంలో అతిశక్తివంతమైన దేశాధినేత, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడికి మధ్య విభేదాలు రావడంపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. గతేడాది అమెరికా ఎన్నికల్లో ట్రంప్ కి మస్క్ మద్దతు ప్రకటించడమే కాకుండా, బిలియన్ డాలర్లు ఫండింగ్ చేశాడు. అయితే, ఇప్పుడు వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు నెలకున్నాయి. అమెరికా ప్రతిపక్ష పార్టీ అయిన డెమొక్రాట్లకు నిధులు ఇవ్వకూడదని ట్రంప్ మస్క్ని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో వాళ్లకు మద్దతు ఇస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు.

# మణిపూర్‌ల్లో మళ్లీ అల్లరు



ుడిస్పూర్ : రావణకాష్టంలా రగులుతున్న మణిపుర్లో నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వం మరోసారి ఇంటర్నెట్పై నిషేధం విధించింది. మైతేయ్ నేత అరంబాయి టెంగోల్ అరెస్టు తర్వాత భారీ ఆందోళనలు చెలరేగడంతో 5 జిల్లాల్లో ఐదు రోజుల పాటు వీసాట్, %వూచీ% సహా ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కాక్చింగ్ జిల్లాల్లో అరాచక శక్తులు సోషల్మీడియాను ఉపయోగించి ప్రజలను రెచ్చగొట్టే చిత్రాలు, విద్వేష ప్రసంగాలు, వీడియో సందేశాలను ప్రసారం చేసే అవకాశం ఉందని పోలీసులు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా అంతర్జాలంపై నిషేధం విధించింది.
మైతేయి నాయకుడు అరంబాయి టెంగోల్ అరెస్ట్ తర్వాత వెల్లువెత్తిన నిరసనలతో మణిపూర్లో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. దీంతో ఇంటర్నెట్ బ్యాన్తో పాటు ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు, తౌబల్, బిష్ణుపూర్, కాక్చింగ్ జిల్లాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. నిరసనకారులు రోడ్లపైకి వచ్చి టైర్లు, పాత ఫర్నిచర్ తగలబెట్టారు. తమ నేతను విడదల చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి పలు చోట్ల మైతేయి మద్దతుదారులు, భద్రతా బలగాలతో ఘర్షణకు దిగారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖురై లామ్లాంగ్లో ఒక బస్సుకు నిప్పుపెట్టారు. రాజ్భవన్ సహా కీలక ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.

**రాష్ట్రపతి పాలనలో మణిపుర్**

కాగా, ఇప్పటికే మణిపుర్లో రాష్ట్రపతి పాలన విధించారు. జాతుల ఘర్షణల నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్సింగ్ ఇటీవల రాజీనామా చేయడంతో కేంద్ర హోంశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మణిపుర్ ప్రభుత్వ అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్కు దఖలుపరుస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు ఇచ్చారని నోటిఫికేషన్ విడుదల చేసింది. శాసనసభను సుప్తచేతనావస్థలో ఉంచినట్లు వివరించింది.

**ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ ప్రయత్నాలు**

బీరెన్సింగ్ రాజీనామా అనంతరం ఇటీవలె ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించింది. కొత్త సర్కార్ను ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నట్లు గవర్నర్కు చెప్పారు బీజేపీ నేతలు. రాజ్భవన్లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసిన తర్వాత మాట్లాడిన బీజేపీ నేత రాధేశ్యామ్, తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.
ప్రస్తుతం మణిపుర్ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అసెంబ్లీలో 60 మంది సభ్యులు ఉండగా, అందులో ఒక స్థానం ఖాళీగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో 44 మంది ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో 37 మంది బీజేపీకి చెందినవారు ఉన్నారు. మరోవైపు, మే 2023లో జరిగిన రెండు వర్గాల మధ్య జరిగిన హింసలో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# పాక్ మంకుపట్టు

- ఉగ్రవాద నిరోధక కమిటీ వైస్ పదవికోసం
- భద్రతా మండలిలో సభ్య దేశాల అసంతృప్తి..!
- టెర్రరిజానికి చిరునామాగా ఉన్న పాకిస్థాన్ కు వైస్ చైర్మన్ హోదానా?
- సభ్య దేశాలకు తలనొప్పిగా మారిన వ్యవహారం




దిల్లీ: టెర్రరిజానికి చిరునామాగా ఉన్న పాకిస్థాన్ కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో ఉగ్రవాద నిరోధక కమిటీకి వైస్ ఛైర్మన్ హోదాను కట్టబెట్టడం విమర్శలకు దారి తీస్తోంది. ఇస్లామాబాద్కు తాలిబన్ల ఆంక్షల కమిటీ బాధ్యతలను కూడా అప్పగించడంపై ప్రపంచ దేశాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు భద్రతా మండలి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కౌన్సిల్లోని మిగిలిన సభ్యులు సైతం వ్యతిరేకిస్తున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జనవరిలో జరగాల్సిన ఐక్యరాజ్య సమితి కమిటీల కేటాయింపు ప్రక్రియ కేవలం పాక్ డిమాండ్లపై ఏకాభిప్రాయం లేకపోవడంతోనే ఐదు నెలలు ఆలస్యమైందని అధికారులు పేర్కొన్నారు.
పాకిస్థాన్ మంకుపట్టు, అహేతుక డిమాండ్లపై మండలిలోని ఇతర సభ్యులు విసిగిపోయారని అధికారులు తెలిపారు. దీంతో ఉగ్రవాదంపై భారత్ను లక్ష్యంగా చేసే పాక్ ప్రయత్నాలకు ఇతర సభ్యులు మద్దతు పలికేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. యూఎన్ఎస్సీ శాశ్వత సభ్యులు చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, అమెరికా ఏ కమిటీకీ నాయకత్వం వహించడానికి ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఎందుకంటే ఆ దేశాలకు హోదాలతో పని లేదని..అవన్నీ ఏకాభిప్రాయంతో పనిచేస్తాయని అధికారులు తెలిపారు. అయితే పాక్కు కేటాయించిన స్థానం అంత ముఖ్యమైనది కాదని.. కేవలం నామమాత్రమైందేనన్నారు. కానీ.. తాలిబన్ ఆంక్షల కమిటీ పగ్గాలను దక్కించుకోవడం వల్ల ఇస్లామాబాద్, కాబుల్ మధ్య అభిప్రాయభేదాలు తగ్గేందుకు అవకాశం ఉందన్నారు.
మొదట భద్రతా మండలిలోని 1267 ఆంక్షల కమిటీ, 1540 (నాన్-ప్రొలిఫరేషన్) ఆంక్షల కమిటీ, 1988 తాలిబాన్ కమిటీ, 1373 ఉగ్రవాద నిరోధక కమిటీ ( ల అధ్యక్ష పదవులను పాక్ డిమాండ్ చేసింది. అయితే యూఎన్ఎసీ ఆ దేశానికి తాలిబాన్ కమిటీతో పాటు, ఉగ్రవాద నిరోధక కమిటీకి వైస్ ఛైర్మన్ హోదాలను ఇచ్చింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి అడ్డా అనేది జగమెరిగిన సత్యం. ప్రపంచవ్యాప్తంగా 850 మంది వ్యక్తులను, సంస్థలను ఐరాస భద్రతా మండలి ఉగ్రజాబితాలో చేర్చగా.. అందులో 146 పాకిస్థానీయులే ఉండటం గమనార్హం. 2008 ముంబయి దాడుల సూత్రధారి, లష్కరే తయ్యిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ మహమ్మద్ సయీద్, జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్ వంటి ఎంతో మంది కరడుగట్టిన ఉగ్రవాదులు అక్కడ ఆశ్రయం పొందుతున్నారు.

## లాస్ ఏంజిల్స్‌లో హైటెన్షన్

### ఆందోళకారులకు ట్రంప్ వార్నింగ్




వాఁఇంగ్టన్ అమెరికాలోని అక్రమ వలసదారుల ఏరివేత నేపథ్యంలో ఫెడరల్ అధికారులు లాస్ ఏంజిల్స్ లో చేపట్టిన ఆకస్మిక తనిఖీలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో తాజాగా యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళనకారులను తీవ్రంగా హెచ్చరించారు. ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు.. అందులో కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ తమ బాధ్యతలను నిర్వర్తించలేరనే.. విషయం అందరికీ తెలుసు అని రాసుకొచ్చారు. ఇక, ఫెడరల్ ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుంది అని తేల్చి చెప్పారు. నిరసనకారులు, దోపిడీదారుల సమస్య వలే పరిష్కరిస్తామని ట్రంప్ వెల్లడించారు.
ఇక, లాస్ ఏంజెలెస్ ఘటనపై శ్వేత సౌధం డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ తీవ్రంగా మండిపడ్డారు. ఇవి అమెరికా చట్టాలకు, సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పెద్ద సంఖ్యలో అక్రమ వలసదారులను బహిష్కరిస్తుందని తేల్చి చెప్పారు. కాగా, లాస్ ఏంజిల్స్ లో రెండో రోజు కూడా ఆందోళనలు కొనసాగాయి. మరోవైపు, లాస్ ఏంజిల్స్ లో మొత్తం 44 మంది అక్రమ వలసదారులతో సహా తమను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఫెడరల్ అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అక్కడ పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగాయి. వందల మంది నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్ల మీదకి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి లాఠీఛార్జి, టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు.

# రాహుల్‌ని ప్రజలు తిరస్కరించారు

- రాహుల్ గాంధీ "రిగ్గింగ్" ఆరోపణలపై ఫడ్నవీస్ ఫైర్
- మహారాష్ట్రని అవమానిస్తే చూస్తూ ఊరుకోం అంటూ వార్నింగ్



ముంబై:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం తీవ్ర విమర్శలు చేశారు. "రాహుల్ గాంధీని ప్రజలు తిరస్కరిం చినప్పటికి నుంచి ఆయన ప్రజాస్వామ్య ప్రక్రియను పదే పదే అవమానిస్తున్నారు" అని ఆరో పించారు. "రాహుల్ గాంధీ నిరంతరం ప్రజాస్వామ్య ప్రక్రియను అవమానిస్తున్నారు. ఆయన ప్రజాతీర్పును పదే పదే అగౌరపరుస్తున్నారు. ప్రజలు రాహుల్ గాంధీని తిరస్కరించారు. ప్రతీకారంగా ఆయన ప్రజల్ని తిరస్కరిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీని మరింత క్షీణతలోకి నెట్టివేస్తుంది" అని ఫడ్నవీస్ అన్నారు.దీనికి ముందు, శనివారం రోజు రాహుల్ గాంధీ ఒక వార్తా పత్రిక కథనంలో.. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు "ప్రజాస్వామ్యాన్ని మోసగించడానికి ఒక ప్రణాళిక" అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో "మ్యాచ్ ఫిక్సింగ్" జరిగినట్లు బీహార్ లో కూడా చేస్తారని ఆయన ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ వాదనల్ని 'పూర్తిగా అసంబద్ధం" అని కేంద్రం ఎన్నికల సంఘం తోసిపుచ్చింది.
దీనికి కౌంటర్గా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం వార్తా కథనంలో రాహుల్ గాంధీ తీరును ప్రశ్నించారు. "ప్రజాస్వామ్య ప్రక్రియ, రాజ్యాంగ సంస్థలపై నిరంతరం సందేహాలు వ్యక్తం చేయడం ద్వారా, దేశాన్ని ఎటు వైపు తీసుకెళ్తున్నారు..? ఎలాంటి విషాన్ని వ్యాపి ంపచేస్తున్నారు..?" అని అడిగారు. "మహారాష్ట్రలో ఓటమి ఎంత తీవ్రంగా బాధించిందో నాకు అర్థమైంది. కానీ మీరు రైతులు, మహిళలు, పౌరులు,మహారాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని ఇలా అవమానించడం కొనసాగిస్తే, రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు.
ముఖ్యమంత్రిగా, ప్రజా సేవకుడిగా, మహారాష్ట్ర ప్రజలకు జరిగిన ఇటువంటి అవమానాన్ని నేను ఎల్లప్పుడూ ఖండిస్తాను" అని ఫడ్నవిస్ అన్నారు.
గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 288 సీట్లకు గానూ 235 సీట్లను గెలుకుంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లోని కాంగ్రెస్-16, శివసేన (ఠాక్రే)-20, శరద్ పవార్ ఎన్సీపీ-10 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఆరు దశాబ్ధాలలో తొలిసారిగా ప్రతిపక్ష నాయకుడి హోదా పొందలేకపోయారు.

# గాజాలోని ఆసుపత్రి కింద హమాస్ సొరం




గాజా : గాజా పై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఖాన్ యూనిస్లోని ఒక కీలకమైన ఆస్పత్రి కింద హమాస్ సొరంగం కనుగొన్నట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు పేర్కొన్నాయి. యూరోపియన్ హాస్పిటల్ కాంపౌండ్లో ఓ సొరంగాన్ని గుర్తించామని.. హమాస్ సీనియర్ కార్యకర్తలు దానిని కమాండ్-అండ్-కంట్రోల్ సెంటర్గా, ఇజ్రాయెల్పై దాడులకు ప్రణాళికలు రచించే స్థావరంగా ఉపయోగిస్తున్నారని సైన్యం వెల్లడించింది. సొరంగానికి సంబంధించి వీడియోను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఓ సొరంగంలో ఆయుధాలు, నిఘా సామగ్రి ఇతర పరికరాలు ఉంచిన కంట్రోల్ రూములు కూడా ఉన్నాయి. ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ మార్గదర్శకత్వంలో గోలన్ బ్రిగేడ్, యాహలోమ్ యూనిట్, ప్రత్యేక దళాలు చేసిన ఆపరేషన్లో ఈ వీడియోను సేకరించినట్లు ఐడీఎఫ్ పేర్కొంది.
హమాస్ తన ప్రయోజనాల కోసం గాజాలోని ఆసుపత్రులను స్థావరాలుగా వాడుకుంటూ పౌరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోందని ఆరోపించింది. 2023లోనూ ఇదే విధంగా గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్ షిఫా కింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఐడీఎఫ్ పేర్కొంది. వాటిని ధ్వంసం చేయడానికి తాము దాడులు చేసినప్పుడు అక్కడ ఉన్న అమాయకులు సైతం ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపింది. అయితే.. ఇజ్రాయెల్ వాదనలు అసత్య ప్రచారాలని పాలస్తీనా అధికారులు, వైద్య సిబ్బంది కొట్టిపడేశారు.

## దేశంలో 6000 మార్కును దాటిని కోవిడ్ కేసులు

### రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ : భారతదేశంలో కోవిడ్-19 కేసులు చాప కింద నీరులా పెరుగుతున్నాయి. దేశంలో కరోనా కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది. ఆదివారం విడుదల చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత 48 గంటల్లో 769 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి, భారతదేశంలో యాక్టివ్ కోవిడ్ కేసుల సంఖ్య 6,000 మార్కును దాటినట్లు ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 6133.కేరళ అత్యంత ప్రభావితం రాష్ట్రంగా కొనసాగుతోందని, ఆ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్స్, వెంటిలేటర్లు, మందుల లభ్యతను నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది.గత 24 గంటల్లో దేశంలో మరో ఆరు మరణాలు నమోదైనట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా వరకు కేసుల లక్షణాలు చాలా తేలికగా ఉన్నాయని, ఇంట్లోనే వారి ఆరోగ్యం మెరుగవుతోందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు నమోదయ్యాయి. కోవిడ్ పరిస్థితి, సంసిద్ధత చర్యలను అంచనా వేయడానికి జూన్ 2, 3 తేదీలలో ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన సాంకేతిక సమీక్ష సమావేశాలు జరిగాయి.



# బీచ్ ఫెస్టివల్‌కి ఊహకు అందని స్పందన మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మచిలీపట్నం మసులా బీచ్ ఫెస్టివల్‌కు ఊహకు అందని విధంగా పర్యాటకులు వచ్చారని, బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. టూరిజం అభివృద్ధికి ఈ బీచ్ ఫెస్టివల్ తొలి మెట్టు అని, గతంలో బీచ్ ఫెస్టివల్ అంటే గోవాకు, శ్రీలంకకు వెళ్లాల్సి వచ్చేదని... ఇప్పుడు ఆ అవసరం లేదన్నారు. అమరావతి నిర్మాణానికి మచిలీపట్నం బీచ్ దగ్గరగా ఉందని, పోర్టు కూడా త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి తెలిపారు.

**ఓటుతో ప్రజలు ఛీ కొట్టినా..**

కాగా అమరావతి మహిళలపై జరుగుతున్న దుష్ప్రచారంపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. దుర్మార్గమైన వ్యక్తులు ఇటువంటి మాటలు మాట్లాడతారని, ఓటుతో ప్రజలు ఛీ కొట్టినా వారికి సిగ్గు రాలేదని అన్నారు. మహిళలు అనే గౌరవం కూడా వారికి లేదని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్‌ను ఎంతో అద్భుతంగా చేస్తున్నారని, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారని, ఇక్కడికి వచ్చిన తర్వాత తాను రిలాక్స్ అయ్యానని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. 80 అడుగుల ఎత్తుతో గేట్ వే ఆఫ్ నిర్మాణం చేశారని, 10 ఏళ్ల వరకు ఎవరు కదపలేని విధంగా నిర్మాణ చేశారన్నారు. రోల్డ్ గోల్డ్, కలంకారి, వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చారని, సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. 24 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వచ్చారని, 2018లో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్‌కు 10 లక్షల మంది వచ్చారని.. ఈసారి 20 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి అన్నారు.

# ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే



**• తెలుగుజాతిని నెంబర్ వన్ చేయడమే ధ్యేయం • దత్తాత్రేయ రాజకీయ జీవితం అందరికీ ఆదర్శనీయం • తెలుగు రాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే • అలయ్ బలయ్‌తో అన్ని పార్టీల నేతలను ఏకతాటిపైకి తెచ్చారు • దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణకు అతిథిగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రాంతాలు వేరైనా తెలుగుజాతి ఒక్కటే. తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలపడమే ధ్యేయం. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన పీవీ నరసింహారావు ఈ గడ్డపై పుట్టిన బిడ్డే. ఈ శిల్పకళా వేదిక పేరు వినగానే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. తెలుగుజాతిని ఏవిధంగా అగ్రస్థానంలో పెట్టాలని ఆలోచన చేసినపుడు హైటెక్ సిటీతో హైదరాబాద్ అభివృద్ధికి నాందిపలికాం. అప్పటి ప్రధాని వాజ్‌పేయ్‌తో హైటెక్ సిటీని ప్రారంభించి ఐటీ, టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఆ సమయంలో మన వారసత్వాన్ని మరిచిపోకూడదని చెన్నారెడ్డిని కలిసి ఈ స్థలం ఇవ్వాలని కోరగా వెంటనే ఇచ్చారు. దీంతో వెంటనే శిల్పకళా వేదిక, శిల్పారామం రెండూ అభివృద్ధి చేశాం. ఓ వైపు హైటెక్ సిటీ మరోవైపు ఐటీ కంపెనీలు... మధ్యలో శిల్పకళా వేదిక, శిల్పారామం ఏర్పాటు చేశాం. బిల్ క్లింటన్ వచ్చిన సమయంలో హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు కొత్తగా సైబరాబాద్ నిర్మాణానికి రూపకల్పన చేశాం. రాజకీయాల్లో మనం చేసిన మంచి పనులతో ప్రజలకు ఫలితాలు వచ్చినప్పుడు దానికి మించిన ఆనందం ఉండదు. భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రధాని మోదీ తీసుకున్నారు. తెలుగుజాతిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనం తీసుకోవాలి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు అతిథిగా హాజరయ్యారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా పుస్తకం ఉందని సీఎం కొనియాడారు.

**అజాత శత్రువు దత్తన్న**

జెంటిల్ మేన్ ప్రతిరూపం దత్తాత్రేయ, ఆయనకు విరోధులు అంటూ ఉండరు. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు అంటే దత్తన్నే. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా దత్తాత్రేయ ఎదిగిన తీరు ఆదర్శనీయం. ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావడం నాకు సంతోషంగా ఉంది. మీ అందర్నీ చూడగానే నాకు ఎక్కడలేని సంతోషం వచ్చింది. 40 ఏళ్ల నాటి పాతరోజులు నాకు గుర్తొచ్చాయి. ఎమర్జెన్సీ రోజుల నుంచి దివిసీమ ఉప్పెన వరకూ దత్తాత్రేయ సేవలు అందించారు. సాధారణ స్వయం సేవక్ నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారు. ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలున్నాయి. దత్తాత్రేయ పేరుకే హిందుత్వం, ఆయన మతం భారతీయం, కోరుకున్నది జనహితం, అనుసరించేది లౌకికవాదం, పాటించేది మత సామరస్యం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అలయ్ బలయ్‌తో ఐకమత్యం**

దత్తాత్రేయ ప్రతి ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమంతో అన్ని రాజకీయ పార్టీల నేతలను ఒక్క తాటిపైకి తీసుకొస్తున్నారు. ఆ కార్యక్రమాన్ని ఐక్యమత్యానికి వేదికగా చేశారు. దత్తాత్రేయకు విరోధులు ఉండరు. తెలుగురాష్ట్రాల్లో అజాతశత్రువు , ఆదర్శ రాజకీయ జీవితం అంటే బండారు దత్తాత్రేయ గుర్తొస్తారు. ఒక్క రాత్రిలో ప్రకృతి విలయతాండవం చేసి లక్షలాదిమందిని తుడిచిపెట్టేసిన దృశ్యాలు చూస్తానని కానీ, అక్కడ శవాలను ఏరుతూ, బతికున్న వారి దాహార్తి తీరుస్తూ కొన్ని వారాలపాటు సేవ చేయాల్సి వస్తుందని అంతకుముందెప్పుడూ ఊహించలేదు అని ఆయన ఆత్మకథలో రాశారు. ఆ మాటలు ఆయన జీవితంలో చేసిన సేవలను తెలియజేస్తాయి.

**లేఖలు రాయడంలో బ్రాండ్ అంబాసిడర్**

దత్తాత్రేయ బీజేపీ కార్యకర్తగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా, హిమాచల్ ప్రదేశ్, హర్యానా గవర్నర్‌గా సేవలందించారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే నిబద్ధత ఆయన సొంతం. అన్ని పార్టీల నేతలను కలుపుకునే హుందాతనం ఆయనది. అందుకే ఉన్నతస్థానంలో ఉన్నా ఎప్పుడూ సాధారణ కార్యకర్తగానే పనిచేస్తారు. ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జైలు జీవితం కూడా అనుభవించారు. ప్రధాని మోదీ పుస్తక సందేశంలో.... ఎమర్జెన్సీ రోజుల్లో దత్తాత్రేయ పోరాటాన్ని ప్రశంసించారు. బండారు జీవితంలో 65 ఏళ్లు ప్రజాసేవలోనే ఉన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు, ముఖ్యమంత్రులకు లేఖలు రాసేవారు. లేఖలు రాయడంలో ఆయన బ్రాండ్ అంబాసిడర్. నేను సీఎంగా ఉన్నప్పుడు దత్తాత్రేయ ఎన్ని లేఖలు రాశారో నాకే గుర్తులేదు. అని చంద్రబాబు అన్నారు.

**పదవులకే వన్నె తెచ్చిన దత్తాత్రేయ**

1991లో దత్తాత్రేయ మొదటిసారి ఎంపీ అయ్యారు. 1996లో ఏపీ బీజేపీ అధ్యక్షుడయ్యారు. 1999, 2002, 2003, 2014లో అధ్యక్షుడిగా సేవలు అందించారు. బండారు దత్తాత్రేయ 2004లో బీజేపీ జాతీయ కార్యదర్శిగా, 2013లో జాతీయ ఉపాధ్యక్షుడిగా అలాగే రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా, ఓబీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేశారు.

2021 నుంచి హర్యానా గవర్నర్ గా పనిచేస్తున్నారు. ఆయన జీవితం, దృక్పథం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా పుస్తకం ఉంది.

ఏదైనా మాట్లాడాలంటే వ్యక్తిత్వం ఉండాలి. ధైర్యంగా సందేశం ఇవ్వాలంటే ఒక చరిత్ర ఉండాలి. ఈ రెండూ దత్తాత్రేయకు ఉన్నాయి. ఉత్తర, దక్షిణ భారతదేశంలో పనిచేసి ప్రజలతో మమేకం అయ్యారు.





## అమరావతిలో స్టేడియం నిర్మాణానికి 65 ఎకరాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతిలో అతి పెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణంపై ఏపీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నా మని ఆంధ్రా క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. అయితే అమరావతిలో అత్యుత్తమ వసతులతో భారీ స్టేడియం నిర్మించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశించారని గుర్తు చేశారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ)కు త్వరలో స్థలం రాగానే నిర్మాణం చేపడతామని ఆయన చెప్పారు. ఆదివారం విజయవాడలోని ఓ హోటల్‌లో ఆంధ్రా క్రికెట్ అసోసియేష్న్ వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో స్టేడియం కోసం 65 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరామన్నారు. లక్ష మంది కూర్చునేలా అంతర్జాతీయ స్థాయి స్టేడియం నిర్మించాలని భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున చాలా కష్టపడుతున్నామని స్పష్టం చేశారు. 45 రోజుల్లోనే విశాఖపట్నంలో 2 ఐపీఎల్ మ్యాచ్‌లు విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

## గత జన్మ పుణ్యఫలమే ఉద్యోగ అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత జన్మలో చేసిన పుణ్యం లోని బ్యాలెన్స్ ఉండటం వల్లే ఈ జన్మలో మనం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నామని వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం. టి.కృష్ణబాబు చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కరించడాన్ని ఉద్యోగులు ఎంత భాధ్యతగా తీసుకుంటారో అదే రీతిలో ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఏపీ ఎన్జీజీవో పూర్వపు అధ్యక్షులు కె.వి.శివారెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి ప్రసంగించారు. లక్షలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులలో అతి తక్కువ మందికి మాత్రమే ఉద్యోగ సంఘంలో నాయకులుగా పనిచేసే అవకాశం వస్తుందన్నారు. ఇటువంటి అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ తమ పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా పని చేయాలన్నారు. ఏపీ ఎన్జీజీవో పూర్వపు అధ్యక్షులు కె.వి. శివారెడ్డి తనకు రెండు దశాబ్దాల కాలంగా తెలుసన్నారు. ఉద్యోగుల ప్రయోజనం మినహా సొంత ప్రయోజనాల కోసం ఏనాడూ తన వద్దకు వచ్చింది లేదన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా శివారెడ్డితో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. . శాసన మండలి మాజీ సభ్యులు, సంఘం పూర్వ అధ్యక్షులు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనాకాలంలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను వివరించాలంటే ఒక రోజు చాలదన్నారు. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా శివారెడ్డి ధైర్యం కోల్పోకుండా తన ముక్కుసూటితనంతో ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు శాయశక్తులా కృషి చేశారన్నారు. పూర్వపు అధ్యక్షులు కె.వి. శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల శ్రేయస్సు కోసం పని చేయడాన్ని ఇష్టంగా చేశానన్నారు.

## అమరావతి మహిళలపై వ్యాఖ్యలు బాధ్యులపై కఠిన చర్యలు



అమరావతి, జూన్ 08: రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలతో మహిళలను అవమానిం చారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డారు. సాక్షి మీడియాలో ఓ చర్చ సందర్భంగా అమరావతి ప్రాంత మహిళలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను ఉపముఖ్యమంత్రి ఖండించారు. రాజధానిపై కుట్రలు చేసే వారిపై చర్యలు తప్పవన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. జర్నలిస్ట్ ముసుగులో అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ప్రజలు, అధికారులు విశ్లేషించాలని అభిప్రాయపడ్డారు. ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదంటూ సాక్షి ఛానల్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. కులముద్రలు వేసి మహిళలను అవమానిస్తున్నారంటూ ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇక్కడ విలసిల్లిన బౌద్ధాన్నీ అవహేళన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి ప్రాంతానికి బలమైన చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ ధర్మ నేపథ్యం ఉన్న విషయాన్ని విస్మరించవద్దని చెప్పుకొచ్చారు. రాజధాని కోసం భూములిచ్చిన వారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ.. 14 శాతం బీసీ రైతులు ఉన్నారని వివరించారు.

## 'అస్త్రం'తో ట్రాఫిక్‌కు చెక్

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. హోం మంత్రి వంగలపూడి అనిత 'అస్త్రం' యాప్‌ను ప్రారంభించారు. విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. మూడు నెలల్లో ఈ యాప్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లా పోలీసులు విజయవాడలో అస్త్రం యాప్‌ను ప్రారంభించారు. ఇది ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడానికి ఉపయోగపడుతుంది. ట్రాఫిక్ కష్టాలకు చెక్.. అస్త్రం యాప్ ప్రారంభం.. ట్రాఫిక్ కష్టాలకు చెక్పెట్టేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సాంకేతికత సాయంతో వాహనదారుల ఇబ్బందులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అస్త్రం యాప్‌ను ప్రారంభించారు.

## కాకాణిని నెల్లూరు జైలుకు తరలించిన పోలీసులు

**• అక్రమ మైనింగ్ కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీస్ కస్టడీ పూర్తి • మూడు రోజుల పాటు కృష్ణపట్నం పోర్టు పోలీసుల విచారణ • ముత్తుకూరులో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు • న్యాయమూర్తి ఆదేశాలతో కాకాణికి జ్యుడీషియల్ రిమాండ్ • నెల్లూరు జిల్లా జైలుకు తరలించిన పోలీసులు • సోమవారం హైకోర్టులో కాకాణి బెయిల్ పిటిషన్‌పై విచారణ**



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న నెల్లూరు జిల్లా వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీస్ కస్టడీ ముగిసింది. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు ఆయన్ను మూడు రోజుల పాటు విచారించారు. విచారణ అనంతరం, పోలీసులు గోవర్ధన్‌రెడ్డికి ముత్తుకూరులో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత ఆయన్ను నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు,

పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కాకాణిని నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు. ఇదిలా ఉండగా, గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో వెలువడే తీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కరూర్ వైశ్యా బ్యాంకులో రూ.9.20 కోట్లు గోల్‌మాల్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరి పట్టణంలోని కరూర్ వైశ్యా బ్యాంకులో గత రెండు నెలల క్రితం వెలుగులోకి వచ్చిన 9 కోట్ల 20 లక్షల గోల్డ్ గోల్మాల్ విషయం పై పట్టణ పోలీసులు 50 మంది పై కేసు నమోదు చేశారు. ఇందులో ప్రధాన సూత్రధారులుగా అనుమానిస్తున్న రాజశేఖర్ రెడ్డి ప్రకాష్ మదన్ కుమార్ తో పాటు మరో 47 మంది ఖాతాదారులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. గత రెండు నెలల క్రితం కరూర్ వైశ్యా బ్యాంకులో 47 మంది ఖాతాదారులు నాణ్యత తగ్గిన బంగారాన్ని కుదువ పెట్టి 9 కోట్ల 20 లక్షలు రుణం పొందినట్లు ప్రస్తుతం మేనేజర్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ విషయంలో గోల్డ్ అప్రైజర్ మదన్ కుమార్ తో పాటు మరో ఇద్దరు ప్రమేయం ఉన్నట్లు నూతన మేనేజర్ ఫిర్యాదు చేసిన సంగతి విధితమే. ఈ విషయంలో దర్యాప్తు చేసిన పోలీసులు 50 మంది పై కేసు నమోదు చేసినట్లుగా తెలిసింది. దీనిపై పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## జోగి... యూటర్నా.. ధిక్కార స్వరమా?



ఏపీ స్టేట్ బ్యూరో : మాజీ మంత్రి జోగి రమేష్ స్టేట్మెంట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కు వ్యతిరేకంగా మాట్లాడేందుకు ఎవరూ సాహసించరు. ఎటువంటి స్టేట్ మెంట్ ఇవ్వరు. అయితే ఆదివారం నాటి జోగి స్టేట్ మెంట్ ఎటు నుంచి ఎటువైపునకు పరిస్థితులు దారితీస్తాయో చూడాలి మరి. వైసీపీ ఓటమికి రాజధాని అమరావతి కూడా ఓ కారణం.. మా ప్రాంతం వారికి రాజధాని ఇక్కడే ఉండాలని ఉంది. ఈ విషయాన్ని మా నేత జగన్ దృష్టికి తీసుకెళ్తాం.. చివరికి మా నాయకుడు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాం. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే జగన్ 3 రాజధానుల నిర్ణయం.. మళ్లీ జగన్ సీఎం అయ్యాక అమరావతి రాజధాని నిర్మాణం చేస్తారు. చంద్రబాబు కూడా మేం చెప్పినట్టే విశాఖ ఆర్థిక రాజధాని అంటున్నారు.

## మాగంటికి లోకేష్ నివాళి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ,ఆయన సతీమణి బ్రాహ్మణి నేడు మరణించిన మాగంటి భౌతికకాయానికి నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి నివాసానికి వచ్చిన ఈ దంపతులు మాగంటి పార్థీవ దేహంపై పుష్ప గుచ్చులు ఉంచి అంజలి ఘటించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన అకాల మరణం పొందడం బాధాకరమని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే మాగంటి గోపీనాథ్ రాజకీయ ప్రస్థానం మొదలైందన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేశారని అన్నారు. 2014లో టీడీపీ తరవున ఎమ్మెల్యేగా గెలుపొందారని.. ఎమ్మెల్యేగా వరుసగా మూడు సార్లు విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ఆయన కృషి చేశారని కొనియాడారు. మాగంటి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు.

ప్రజల మనిషిగా మాగంటి నిలిచిపోతారు..

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషిగా నిలిచిపోతారని, మూడు సార్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గంకు ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆషామాషీ కాదని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. అనారోగ్యంతో ఉన్నా ప్రజల కోసం పనిచేశారని, మంచి నాయకుడిని పార్టీ కోల్పోయిందని అన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి పార్టీ తరవున కృషి చేస్తామని చెప్పారు. మాగంటి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని నామా నాగేశ్వరరావు అన్నారు. కాగా కాంగ్రెస్ నేత అజహారుద్దీన్.. మాగంటి గోపీనాథ్ భౌతికకాయానికి నివాళులర్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాగంటిపై అజహారుద్దీన్ కాంగ్రెస్ అభ్యర్థిగా జూబ్లీహిల్స్‌లో పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే

మాగంటి నివాసం వద్ద ఆందోళన..

మాగంటి గోపీనాథ్ నివాసం వద్ద ఆయన అభిమానులు ఆందోళన చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ వచ్చిన సమయంలో కాంగ్రెస్ నేత బాబా ఫసియుద్దీన్ డౌన్ డౌన్ అంటూ.. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. మాగంటి మృతితో తమకు దిక్కెవరు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బోరబండకు ఒక్కసారి వచ్చి వెళ్లాలంటూ సర్దార్ కుటుంబ సభ్యులు కేసీఆర్‌ను వేడుకున్నారు.

# జర్నలిస్ట్ కృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలి

**• రాజధాని మహిళలు • మహిళా కమిషన్‌కు వినతి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతిపై జర్నలిస్ట్ కృష్ణంరాజు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని రాజధాని అమరావతి రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి ఛానల్‌లో కృష్ణంరాజు అనే వ్యక్తి నీచంగా మాట్లాడారని మండిపడ్డారు. అమరావతిపై ఏవరూ కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయరని చెప్పారు. రాజధాని మహిళలు అంటే నాలుగు జిల్లాల వారే ఉన్నారని తెలిపారు. ఈ ఘటనను సాక్షి యాజమాన్యం కనీసం ఖండించలేదని చెప్పారు. సాక్షి మీడియాతో పాటు, కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజుల్పై పోలీసులకి ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో అమరావతి రైతులు మాట్లాడారు. ఆదివారం మహిళా కమిషన్‌ను కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని.. వారిని శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. రాజధాని ప్రాంత మహిళలు 1630 రోజులు ఉద్యమం చేశారని తెలిపారు. మళ్లీ అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయని చెప్పారు. సీఎం చంద్రబాబు దేవతల రాజధాని అంటే.. కృష్ణంరాజు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ఖండించాల్సిన కొమ్మినేని శ్రీనివాసరావు సిగ్గు లేకుండా సెటైర్లు వేశారని ధ్వజమెత్తారు. ఈ వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు అమరావతి రైతులు. మహిళా కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. మహిళలపై ఇంత నీచంగా మాట్లాడితే చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకని ప్రశ్నించారు. తమ భూములు రాజధాన్కోసం ఇచ్చి అడ్డమైన వాళ్లతో తిట్టించుకుంటున్నామని అన్నారు. ఐదేళ్లుగా అమరావతిని చంపిన వైసీపీ నేతలు ఇంకా కుట్రలు చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌ను ధీటుగా ఎదుర్కొన్న మహిళల పోరాట పటిమని గుర్తించాలని కోరారు. అక్కసుతోనే ఇప్పుడు ఇలాంటి నీచ వ్యాఖ్యలను సాక్షి మీడియాలో మాట్లాడిస్తున్నారని అమరావతి రైతులు ఫైర్ అయ్యారు. కొమ్మినేని, కృష్ణంరాజు ఇళ్లల్లో ఆడవాళ్లు ఉంటారనే విషయాన్ని వారు మరచిపోయారా అని నిలదీశారు. తమ మహిళలు చేసిన పోరాటాలు, ఎదుర్కొన్న లాఠీఛార్జి, కేసులు ఎన్నో ఉన్నాయని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా అమరావతిపై నీచంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడారని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు జగన్‌కి బుద్ధి చెప్పినా... ఇంకా అలాగే మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఎందుకు ఇంకా కృష్ణంరాజుని అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం, పోలీసులు ఈ విషయంపై స్పందించాలని కోరారు. అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజధాని రైతులు డిమాండ్ చేశారు.

**అనంతపురంలో తెలుగు మహిళల ఆందోళన**

అనంతపురంలోని సాక్షి కార్యాలయం వద్ద ఇవాళ(ఆదివారం) తెలుగు మహిళలు ఆందోళన చేపట్టారు. తెలుగింటి ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు చేయించిన సాక్షి ఛానల్‌ని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి తెలుగు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిపై విమర్శలు చేసిన యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజులపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సాక్షి కార్యాలయం వద్ద సాక్షి పేపర్లను నిప్పంటించి తెలుగు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. సాక్షి చైర్మన్ వైఎస్ భారతిరెడ్డి తెలుగు మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భూములు ఇచ్చిన తల్లులను కూడా అలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. జగన్‌కు సిగ్గులేదు.. మహిళల పట్ల ఇంత నీచంగా మాట్లాడిస్తావా అని మండిపడ్డారు తెలుగు మహిళలు.



వైసీపీని 150 సీట్ల నుంచి 11 సీట్లకు దింపినా జగన్మోహన్ రెడ్డికి ఇంకా సిగ్గు రాలేదంటూ తెలుగు మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి కార్యాలయం వద్ద గేట్లు ఎక్కడానికి తెలుగు మహిళలు ప్రయత్నించారు. సాక్షి ఆఫీసులోకి వెళ్లడానికి ప్రయత్నించిన మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు తెలుగు మహిళలకు మధ్య తోపులాట జరిగింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సాక్షి ఛానల్, జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ తెలుగు మహిళలు నినాదాలు చేశారు. ఆందోళన వ్యక్తం చేస్తున్న తెలుగు మహిళలను అరెస్టు చేసి స్టేషన్‌కి పోలీసులు తరలించారు.

సూర్య కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
సోమవారం
9 జూన్ 2025


# దేశంలోకి దూసుకువస్తున్న స్టార్ లింక్



**భారతదేశంలో డేటా వినియోగం భారీగా ఉంటుంది. ముఖ్యంగా దేశంలో జియో రాకతో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. అయితే ఏళ్లుగా భారతీయులు ఎలోన్ మస్క్ తీసుకొచ్చిన స్టార్ లింక్ సేవలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే స్టార్ లింక్ సేవలు దేశంలో అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

## అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యం
## ఎలెన్ మస్క్ కి సాయం చేస్తున్న జియో, ఎయిర్ టెల్
## ఇప్పటికే అన్ని అనుమతులు ఇచ్చిన కేంద్రం
## ఇక కొండకోనల్లో ఉపగ్రహ అంతర్జాలం

సుదూర భూస్థిర ఉపగ్రహాలపై ఆధారపడే సంప్రదాయ ఉపగ్రహ సేవల మాదిరిగా కాకుండా.. లియో (లో ఎర్త్ ఆర్బిట్) ఉపగ్రహాల ద్వారా స్టార్ లింక్ ఈ సేవలను అందిస్తోంది. భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలో స్టార్లింక్కు చెందిన 6,000 ఉపగ్రహాలు పరిభ్రమిస్తుంటాయి. భూమి నుంచి ఈ ఉపగ్రహాలు తక్కువ దూరంలో ఉండడం వల్ల తక్కువ లేటెన్సీతో ఇంటర్నెట్ సేవలను ఆస్వాదించొచ్చు. మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలందించేందుకు స్టార్ లింక్ ఉపయోగపడుతుంది. ఇప్పటికే 100o దేశాల్లో ఈ సేవలు లభిస్తున్నాయి. త్వరలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది. ఇండియాలోని టెలికాం దిగ్గజాలైన జియో, ఎయిర్టెల్ గంటల వ్యవధిలోనే ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్ లింక్ శాటిలైట్ సర్వీసెస్తో డీల్ చేసుకోవడంతో.. ప్రస్తుతం ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. దశాబ్ద కాలంగా టెలికాం మార్కెట్లో నువ్వా నేనా అన్నట్టుగా పోటీపడుతున్న జియో, ఎయిర్టెల్ ఈ విషయంలో ఎందుకింతలా పోటీపడి మరీ ఒప్పందం చేసుకున్నారనే ప్రశ్న ప్రజల మనసులో మెదులుతోంది. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు ఇండియాలో అమల్లోకి వస్తే ఏమవుతుంది? ఇప్పుడున్న ఇంటర్నెట్ సేవలకు, దీనికి తేడా ఏంటి? ఎంత వేగంతో డేటా వస్తుంది ? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలని చాలామంది ప్రయత్నిస్తున్నారు

**ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవలకు లైసెన్స్ :**
ఎలోన్ మస్క్కు చెందిన స్టార్ లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ (సాట్కామ్) సేవలకు లైసెన్స్ పొందింది. స్టార్ లింక్కు 15 నుంచి 20 రోజుల్లో ట్రయల్ స్పెక్ట్రం మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే భారతీయ వినియోగదారులు స్టార్లింక్ సేవలను పొం దేందుకు ఎంత ఖర్చు చేయాలి? అని ఆలోచిస్తున్నారు. గతంలో నెల కు రూ.3,000-రూ.7,000 వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేయగా ప్రమోషనల్ అన్లిమిటెడ్ డేటా ప్లాన్లతో ప్రారంభమవుతుందని 10 డాలర్ల కంటే తక్కువగా స్టార్ లింక్ సేవలను పొందవచ్చని తెలుస్తుంది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.850 మాత్రమే. అయితే స్టార్లింక్ సేవలను భారతదేశంలో నిర్ణీత మొత్తంలో అందుబాటులోకి తీసుకొస్తారని గతంలో అంచనా వేయగా, ఇప్పుడు సాంప్రదాయ బ్రాడ్బ్యాండ్ సేవలతో పోటీ పడేలా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

**ప్లాన్ ధరతో సంబంధం లేకుండా :**
వినియోగదారులు ప్లాన్ ధరతో సంబంధం లేకుండా స్టార్లింక్ హార్డ్వేర్ కిట్ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందులో శాటిలైట్ డిష్, వైఫై రూటర్ ఉంటాయి. ఈ కిట్ ధర రూ.20,000 నుంచి రూ.35,000 వరకు ఉంటుందని అంచనా. స్టార్ లింక్ సేవలను యాక్సెస్ చేయడానికి ఒకేసారి పెట్టుబడి అవసరం అవుతుంది. అయితే ఈ గణాంకాలు ఊహాజనితమైనవి ఎందుకంటే కంపెనీ ఇంకా అధికారికంగా భారతదేశం కోసం దాని తుది ధరల నిర్మాణాన్ని ప్రకటించలేదు. స్టార్లింక్ భూమికి కేవలం 550 కి.మీ ఎత్తులో ఉన్న తక్కువ భూమి కక్ష్యలో ఉపగ్రహాల సమూహాన్ని నిర్వహిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ ఉపగ్రహాల కంటే చాలా దగ్గరగా వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయాన్ని అందిస్తుంది.

స్టార్ లింక్ సేవలు ఇప్పటికే 70 కి పైగా దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత మారుమూల, విపత్తు-ప్రభావిత ప్రాంతాలకు విస్తరించాలని లక్ష్యంగా భారత్లో స్టార్ లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. స్పేస్ఎక్స్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,000 ఎల్ఈఓ ఉపగ్రహాలను మోహరించింది. వీటి సంఖ్యను 40,000 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంఘర్షణ ప్రాంతాల నుంచి విపత్తు ప్రభావిత ప్రాంతాల వరకు అత్యంత మారుమూల, సవాలుతో కూడిన భూభాగాలలో కూడా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తుంది. అయితే స్టార్ లింక్కు దేశంలో ముందస్తు స్పెక్ట్రమ్ ఛార్జీలు ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. స్టార్లింక్ వంటి సేవలకు ఆర్థిక ప్రవేశ అడ్డంకిని సులభతరం చేసేలా ట్రాయ్ ఈ తరహా చర్యలు తీసుకుంది. అయితే భారతదేశంలో ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి భారత ప్రభుత్వం స్టార్లింక్కు లైసెన్స్ ఇవ్వడంతో ఇప్పుడు దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను




ప్రారంభించడానికి వీలు కలుగుతుంది. ఈ టెక్నాలజీతో భారతదేశంలోని అనేక గ్రామీణ, మారుమూల ప్రాంతాలు ఇప్పటికీ బ్రాడ్బ్యాండ్ లేదా మొబైల్ ఇంటర్నెట్కు పరిమిత యాక్సెస్ను కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాలలో కూడా వేగవంతమైన ఇంటర్నెట్ను అందిస్తున్నట్లు స్టార్లింక్ పేర్కొంది. సాంప్రదాయ ఇంటర్నెట్ను అందించడం కష్టతరమైన గ్రామీణ, ఇంటర్నెట్ లేని ప్రాంతాలపై కంపెనీ దృష్టి సారిస్తుంది.

**స్టార్ లింక్ కు జియో ఎయిర్ టెల్ సాయం :**
ఎయిర్టెల్, జియో రెండు సంస్థలు వాటి రిటైల్ స్టోర్లలో స్టార్లింక్ పరికరాలను కస్టమర్లకు అమ్మేలా స్పేస్ ఎక్స్తో డీల్ చేసుకున్నాయి. ఇన్స్టలేషన్, యాక్టివేషన్, నిర్వహణ తదితర సర్వీసెస్ స్టార్ లింక్ ప్రతినిధులుగా అందిస్తాయి. ఈ ఎక్విప్మెంట్ ద్వారా వ్యాపార రంగం, స్కూళ్లు, హెల్త్ కేర్ సెంటర్లు, ప్రత్యేకించి రూరల్ ఏరియాల్లో స్టార్ లింక్ సేవలను విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నాయి. శాటిలైట్ ఇంటర్నెట్ ద్వారా సొంత నెట్వర్క్ను మెరుగుపర్చుకుని కస్టమర్లకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.




ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ డేటా సెంటర్ నుంచి డేటాను స్టార్ లింక్ ఉపగ్రహానికి పంపిస్తుంది. భూమి నుంచి దాదాపు 550 కిలోమీటర్ల ఎత్తులో దాదాపు 7 వేల శాటిలైట్లు నిరంతరం భూమి చుట్టూ వివిధ దిశల్లో కదులుతూ ఉంటుంది. అదే ఇతర ఉపగ్రహాలు అయితే దాదాపు 35,786 కిలోమీటర్ల ఎత్తున స్థిర కక్ష్యలో తిరుగుతూ ఉంటాయి.

**సాధారణ ఇంటర్నెట్ - శాటిలైట్ ఇంటర్నెట్ కు వ్యత్యేశం**
ఎలోన్ మస్క్ స్టార్లింక్ ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహాలను ఉపయోగించి హై-స్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందిస్తుంది. సాధారణ ఇంటర్నెట్ పద్ధతులతో పోలిస్తే ఉపగ్రహ ఇంటర్నెట్ ద్వారా హై స్పీడ్ డేటా ప్రొవైడ్ చేయవచ్చు. ఎందుకంటే ఇంటర్నెట్ కేబుల్స్ లేదా సెల్యులార్ టవర్లపైనే సాధారణ ఇంటర్నెట్ సర్వీసెస్ ఆధారపడి ఉంటాయి. వాతావరణంలో మార్పులు, ఇతర ఆటంకాల వల్ల డేటా వేగంలో తరచూ హెచ్చుతగ్గులు వచ్చే అవకాశం ఉంది. అదే శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసెస్ అయితే ఎలాంటి అడ్డంకులు లేకుండా నేరుగా ఉపగ్రహాలకు కనెక్ట్ అయ్యుంటాయి. ఈ సర్వీసెస్ కోసం వినియోగదారులు రౌటర్, కరెంట్ కేబుల్, మౌంటు ట్రైపాడ్ కిట్ తీసుకోవాల్సి ఉంటుంది. అచ్చం డిటిహెచ్ వ్యవస్థల మాదిరిగానే డిష్ యాంటెన్నాను ఆరుబయట ఏర్పాటు చేస్తారు. ఈ యాంటెన్నా ఉపగ్రహం నుంచి నేరుగా సంకేతాలను తీసుకుని మోడెమ్ ద్వారా మన పరికరాలకు ప్రసారం చేస్తుంది. కస్టమర్లు ఈ సర్వీసెస్ తీసుకున్న తర్వాత సొంతంగా పర్యవేక్షించుకునేందుకు స్టార్లింక్ యాప్ను కూడా అందించనుంది.

**డేటా స్పీడ్ శరవేగం :**
యూజర్ ఆన్లైన్లోకి వెళ్లాలనుకున్నప్పుడు, వారి రిక్వెస్ట్ మొదట ఇంట్లోని డిష్ యాంటెన్నాకు చేరుతుంది. ఇది స్టార్లింక్ ఉపగ్రహానికి సిగ్నల్ను పంపుతుంది. ఆ తర్వాత డేటా ఇంటర్నెట్ ప్రసారమయ్యి యూజర్కు డెలివరీ అవుతుంది. ఈ ప్రాసెస్ మొత్తం మనం గుర్తించలేనంత వేగంగా జరిగిపోతుంది. ఈ పద్ధతిలో యూజర్ 50 ఎంబిపిఎస్ నుంచి 250 ఎంబిపిఎస్ వేగంతో డేటా పొందవచ్చు. అప్లోడ్లు చేసేటప్పుడు 40 ఎంబిపిఎస్ స్పీడ్తో వస్తుంది. ప్రీమియం ప్యాకేజీలను ఎంచుకునే వారికి స్టార్లింక్ 500 ఎంబిపిఎస్ వేగంతో ఇంటర్నెట్ సేవలు అందుకోవచ్చు.

**ఇతర దేశాలలో సేవలు చాలా ఖరీదే**
ప్రపంచవ్యాప్తంగా.. స్టార్లింక్ సేవలు చాలా ఖరీదైనవిగా ఉన్నాయి. యునైటెడ్ స్టేట్స్లో, రెసిడెన్షియల్ లైట్ ప్లాన్ నెలకు దాదాపు 80 డాలర్లు (రూ. 6,800). అయితే కస్టమర్లు 349 డాలర్లతో (రూ. 29,700) వన్ టైమ్ రుసుముతో స్టార్లింక్ స్టాండర్డ్ కిట్ను కూడా కొనుగోలు చేయాలి. అయితే భారతదేశంలో స్టార్లింక్ సర్వీస్ ప్రారంభమైన తరువాత.. దీని ఛార్జీలు నెలకు 10 డాలర్ల (రూ.850) వరకు ఉండే అవకాశం ఉంది. పరిచయ ఆఫర్లలో భాగంగా సంస్థ అపరిమిత డేటాను అందించే అవకాశం ఉంది.

**ఇండియాలో స్టార్లింక్లో-కాస్ట్ ప్లాన్స్ ?**
ఇండియాలో నెలకు 10 డాలర్లు అంటే సుమారు రూ.850తో స్టార్లింక్ తన సేవలను ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే, ప్రపంచవ్యాప్తంగా అత్యంత అఫొర్డిబుల్ శాటిలైట్ బ్రాడ్బ్యాండ్ ఆఫర్లలో ఒకటిగా మారుతుంది. దేశంలో కార్యకలాపాలను ప్రారంభించడానికి ప్రాథమిక అనుమతిని మంజూరు చేస్తూ టెలికమ్యూనికేషన్స్ విభాగం (డాట్) నుంచి స్టార్లింక్ ఇటీవల లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ) పొందింది. గతంలో రెగ్యులేటరీ, లైసెన్సింగ్ సవాళ్ల కారణంగా జాప్యాన్ని ఎదుర్కొన్న స్పేస్ఎక్స్ యాజమాన్యంలోని ఈ సంస్థకు ఈ చర్య ఒక ముఖ్యమైన ముందడుగు.
ఈ లో-కాస్ట్ ప్లాన్స్లో ఇంట్రొడక్టరీ ఆఫర్లలో భాగంగా అపరిమిత డేటా ఉండొచ్చు. స్టార్లింక్కి భారతదేశంలో గణనీయమైన యూజర్ బేస్ని వేగంగా నిర్మించుకోవడానికి ఇది సహాయపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతానికైతే సంస్థ 10 మిలియన్ల సబ్స్క్రైబర్స్ని లక్ష్యంగా పెట్టుకుంది. అధిక ముందస్తు పెట్టుబడి, స్పెక్ట్రమ్ సంబంధిత వ్యయాలను రికవర్ చేసుకునేందుకు ఈ వ్యూహం పనికొస్తుందని సంస్థ అంచనా వేస్తోంది. అయితే, భారత టెలికాం నియంత్రణ సంస్థ టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) మాత్రం పట్టణ వినియోగదారులకు అదనపు సుంకాలను సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ప్రతి పట్టణ కస్టమర్కు నెలకు రూ.500 సర్ చార్జీని ప్రతిపాదించారని తెలుస్తోంది. ఇది సాంప్రదాయ వైర్డ్, వైర్లెస్ ఇంటర్నెట్ సేవలతో పోలిస్తే శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ మొత్తం ఖర్చును పెంచుతుంది.
ఈ ప్రతిపాదిత అర్బన్ ఫీజుతో పాటు, స్టార్లింక్, ఇతర శాటిలైట్ కమ్యూనికేషన్ ప్రొవైడర్లు వారి అడ్జెస్టెడ్ గ్రాస్ రెవెన్యూ (ఎజిఆర్) లో నాలుగు శాతం, బ్లాక్కి కనీస వార్షిక స్పెక్ట్రమ్ ఛార్జీ రూ .3,500, వాణిజ్య సేవలను అందించడానికి ఎనిమిది శాతం లైసెన్స్ ఫీజుకు లోబడి ఉండవచ్చు. అయితే ఈ సిఫార్సులు సంబంధిత అధికారుల నుంచి తుది ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని తెలుస్తోంది




### కేంద్రం అనుమతులు

దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్ మస్క్కు చెందిన స్టార్ లింక్కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్సును టెలికాం విభాగం జారీ చేసింది. దీంతో ఈ లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్ లింక్ నిలిచింది. యుటెల్సాట్ వన్వెబ్, రిలయన్స్ జియో ఇది వరకే ఈ లైసెన్సును పొందాయి. దరఖాస్తు చేసుకున్న 15-20 రోజుల్లోనే ట్రయల్ స్పెక్ట్రమ్ మంజూరు చేస్తామని డాట్ వర్గాలు తెలిపాయి.



# తప్పు చేశా..శ్రేయస్ అయ్యర్ నన్ను చెంపదెబ్బ కొట్టాల్సింది

ఐపీఎల్ 2025 లో పంజాబ్ కింగ్స్ అదిరే ప్రదర్శన చేసి ఫైనల్కు వరకు వచ్చి చివరి మెట్టుపై బోల్తాపడింది. ఫైనల్లో ఆర్సీబీ చేతిలో 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన పంజాబ్.. తొలి క్వాలిఫయర్లో బెంగళూరు చేతిలో ఓడింది. ఇక, కీలకమైన రెండో క్వాలిఫయర్లో ముంబయి ఇండియన్స్ను మట్టికరిపించి ఫైనల్కు దూసుకెళ్లింది. ముంబయితో చావోరేవో లాంటి మ్యాచ్లో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన సహచర ఆటగాడు శశాంక్ సింగ్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కీలక సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి శశాంక్ రనౌట్ కావడంతో శ్రేయస్ సీరియస్ అయ్యాడు. మ్యాచ్ గెలిచిన అనంతరం శశాంక్ కరచాలనం ఇవ్వడానికి ప్రయత్నించగా అయ్యర్ అతనివైపు కోపంగా చూసి ఏదో అన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ విషయంపై శశాంక్ స్పందించాడు.ఆ మ్యాచ్లో ఘోర తప్పిదం చేశానని అంగీకరించాడు. ఆ సమయంలో తనను చెంపదెబ్బ కొట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు 'ప్రస్తుతం టీ20 క్రికెట్లో శ్రేయస్ అయ్యర్ను మించిన కెప్టెన్ లేదు. అతను ఆటగాళ్లకు స్వేచ్ఛను ఇస్తాడు. అందరినీ సమానంగా చూస్తాడు.

శ్రేయస్ అటిట్యూడ్ చూపిస్తాడని ఎవరూ అనరు. డ్రెస్సింగ్ రూమ్లో యువ ఆటగాళ్లతో చాలా సరదాగా ఉంటాడు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు సరైన సలహా ఇస్తే స్వీకరిస్తాడు. ఇలాంటి కెప్టెన్లు ఉండటం చాలా అరుదు. ముంబయితో మ్యాచ్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పు చేశా. అలా చేసినందుకు శ్రేయస్ నన్ను చెంపదెబ్బ కొట్టాల్సింది. మా నాన్న కూడా నాపై సీరియస్ అయ్యారు. ఫైనల్ వరకు మాట్లాడలేదు.



నేను క్యాజువల్గా, బీచ్లో నడిచినట్లు వెళ్లాను. ఇది చాలా కీలక సమయం. నీ నుంచి ఇది అస్సలు ఊహించలేదని శ్రేయస్ నాతో అన్నాడు. కానీ, తర్వాత అతను నన్ను డిన్నర్కు తీసుకెళ్లాడు' అని శశాంక్ సింగ్ పేర్కొన్నాడు.

# కొకోదే ఫ్రెంచ్ కిస్




ప్రపంచ నంబర్ 2 కొకో గాఫ్ ఫ్రెంచ్ ఓపెన్లో విజేతగా నిలిచింది. శనివారం హెూరాహెూరీగా సాగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ఆమె 6-7 (5-7), 6-2, 6-4తో టాప్ సీడ్ సబలెంకా (బెలారస్)పై విజయం సాధించింది. తొలి సెట్ను కోల్పోయాక గాఫ్ గొప్పగా పోరాడింది. సబలెంకా పవర్ గేమ్ సమర్థంగా ఎదుర్కొంటూ ఆమె విజయాన్నందుకుంది. మ్యాచ్లో గాఫ్ మూడు ఏస్లు, 30 విన్నర్లు కొట్టింది. రెండు ఏస్లు, 37 విన్నర్లు కొట్టిన సబలెంకా.. ఏకంగా 70 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. సబలెంకా 6, గాఫ్ 8 డబుల్ ఫాల్టు చేశారు. గాఫ్ 9 సార్లు ప్రత్యర్థి సర్వీసును బ్రేక్ చేసింది. సబలెంక 6 బ్రేకులు సాధించింది. గాఫ్కు కెరీర్లో ఇది రెండో గ్రాండ్స్లామ్. ఇంతకుముందు 2023లో యుఎస్ ఓపెన్ గెలిచింది. అప్పుడు కూడా ఆమె ఫైనల్లో సబలెంకాపై నెగ్గింది. గాఫ్ 2022లో ఫ్రెంచ్ ఓపెన్లో రన్నరప్గా నిలిచింది.

పోరాడిన గాఫ్: తొలి సెట్ నాటకీయంగా సాగింది. పదే పదే సర్వీసు బ్రేకులతో ఆధిపత్యం చేతులు మారుతూ ఉండడంతో సెట్ ఆసక్తిరేపింది. మూడు, అయిదో గేముల్లో బ్రేక్ సాధించిన సబలెంక సెట్ను చేజిక్కించుకునే దిశగా దూసుకెళ్లింది. కానీ 1-4తో వెనుకబడ్డ గాఫ్ అద్భుతంగా పుంజుకుంది. ఆరు, ఎనిమిది గేముల్లో ప్రత్యర్థి సర్వీసును బ్రేక్ చేసిన గాఫ్ 4-4తో స్కోరు సమం చేసింది. కానీ 9వ గేమ్లో తిరిగి బ్రేక్ సాధించిన సబలెంకా 5-4తో ఆధిక్యంలో నిలిచింది. ఆ వెంటనే గాఫ్ కూడా బ్రేక్ సాధించడంతో మళ్లీ స్కోరు సమమైంది. ఆ తర్వాత క్రీడాకారిణులిద్దరూ మరోసారి సర్వీసు బ్రేక్ చేసుకోవడంతో టైబ్రేక్ తప్పలేదు. టైబ్రేక్లో 4-1తో ఆధిక్యంలో నిలిచిన గాఫ్ చక్కని అవకాశాన్ని చేజార్చుకుంది. పుంజుకున్న సబలెంక.. టైబ్రేక్లో గెలిచి సెట్ను చేజిక్కించుకుంది. తొలి సెట్లో సబలెంక నాలుగు, గాఫ్ మూడు డబుల్ ఫాల్టు చేయడం గమనార్హం. మొదటి సెట్ను కొద్దిలో కోల్పోయిన గాఫ్.. ఆ తర్వాత కసిగా ఆడింది. బలంగా పుంజుకున్న ఆమె.. రెండో సెట్లో బలమైన ఫోర్ హ్యాండ్ షాట్లతో అదరగొట్టింది. సర్వీసులు కూడా చక్కగా చేసింది. తొలి, అయిదో గేముల్లో బ్రేకులతో 4-1తో ఆధిక్యంలో దూసుకెళ్లిన ఆమె.. ఆరో గేమ్లో సర్వీసు కోల్పోయినా వెంటనే పుంజుకుంది. తర్వాతి గేమ్లోనే బ్రేక్ సాధించి, సర్వీసు నిలబెట్టుకుని సెట్ను గెలుచుకుంది. మూడో సెట్ కూడా ఆసక్తికరంగా సాగింది. జోరు కొనసాగించిన గాఫ్ మూడో గేమ్లోనే బ్రేక్తో ఆధిక్యంలో నిలిచినా.. ఆరో గేమ్లో బ్రేక్తో సబలెంకా 3-3తో స్కోరు సమం చేసింది. కానీ ఆమె సంతోషం ఎంతో సేపు నిలువలేదు. పట్టుదలగా పోరాడిన గాఫ్.. ఏడో గేమ్లో అలవోకగా బ్రేక్ సాధించింది. తర్వాత సర్వీసు నిలబెట్టుకుంటూ సెట్ను ఛాంపియన్షిప్ను గెలుచుకుంది.

**"నా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు. నాకోసం వాళ్లు ఎంతో చేశారు. నేను సాధించగలననే విశ్వాసాన్నిచ్చారు. నాపై నాకున్న నమ్మకం కన్నా వాళ్లకు నాపై ఉన్న నమ్మకం ఎక్కువ. నా కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు"**

**కొకో గాఫ్**

## భారత ఆర్చర్లకు

# తీవ్ర నిరాశ




అంటాల్యా (తుర్కియే): ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-3లో భారత క్రీడాకారులకు తీవ్ర నిరాశ ఎదురైంది. టోర్నీలో భారత్ ఒక్క పతకమూ లేకుండానే ఇంటిముఖం పట్టింది. గత నెలలో షాంఘై వేదికగా జరిగిన ప్రపంచకప్ స్టేజ్-2లో రెండు స్వర్ణాలు సహా ఏడు పతకాలు సాధించిన భారత ఆర్చర్లు.. అంటాల్యాలో మాత్రం తేలిపోయారు. భారత్ బలంగా ఉండే కాంపౌండ్ విభాగంలో అందరూ నిష్క్రమించగా.. శనివారం రికర్వ్ విభాగంలోనూ వైఫల్యం కొనసాగింది. ఒక్క సిమ్రన్జీత్ కౌర్ మాత్రమే కొంచెం మెరుగైన ప్రదర్శన చేసింది. ఆమె క్వార్టర్స్లో గట్టిగానే పోరాడినా ఓటమి తప్పలేదు. ఆన్ సాన్ (కొరియా)తో క్వార్టర్స్లో సిమ్రన్జీత్ ఒక దశలో 5-3తో ఆధిక్యంలో నిలిచినా.. తర్వాత తడబడి 5-6తో ఓటమి పాలైంది. అంతకుముందు ఆన్ సాన్.. రెండో రౌండ్లో 6-0తో భారత స్టార్ ఆర్చర్ దీపిక కుమారిని చిత్తు చేసింది. సాన్కు దీపికపై వరుసగా ఇది మూడో విజయం. మరో భారత క్రీడాకారిణి అంకిత భాకత్ తొలి రౌండ్లోనే 2-6తో దున్యా ఎనియహాత్ (తుర్కియే) చేతిలో పరాజయం పాలైంది. పురుషుల్లో తెలుగు కుర్రాడు ధీరజ్ బొమ్మదేవర క్వాలిఫికేషన్లో మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ.. తొలి రౌండ్లో 4-6తో చిన్ చున్ (చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయాడు. పార్థ్ సాలుంఖే సైతం తొలి రౌండ్లో 2-6తో లు షువాయ్ (చైనా) చేతిలో ఓటమి చవిచూశాడు. తరుణ్దీప్ రాయ్, అతాను దాస్ సైతం ఆరంభ రౌండ్లలోనే నిష్క్రమించారు

# కోహ్లి-రోహిత్కు ప్రత్యేక వీడ్కోలు

## ఈ దేశం సన్నాహాలు

భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మే 7న టెస్ట్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. హిట్ మ్యాన్ రిటైర్మెంట్ ప్రకటించిన కేవలం 5 రోజుల తర్వాత రన్ మెషీన్ విరాట్ కోహ్లి కూడా మే 12న టెస్ట్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఇద్దరు దిగ్గజ క్రికెటర్లు టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన అనంతరం టీ20 ఫార్మాట్ నుంచి వీడ్కోలు పలికారు. ఇప్పుడు ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లకు క్రికెట్ ఆస్ట్రేలియా అద్భుతమైన వీడ్కోలు పలకడానికి సన్నాహాలు చేస్తోంది.

**కోహ్లి-రోహిత్కు ప్రత్యేక వీడ్కోలు**

టెస్ట్ ఫార్మాట్లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మకు మంచి వీడ్కోలు లభించలేదు. ఇప్పుడు ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో వన్డే ఫార్మాట్లో మాత్రమే కనిపిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు అక్టోబర్లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. అక్కడ టీమిండియా 3 వన్డే మ్యాచ్లు ఆడాల్సి ఉంది.నివేదికల ప్రకారం.. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ పర్యటనను విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వీడ్కోలు సిరీస్గా సిద్ధం చేస్తోంది. ఆటగాళ్లుగా ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లకు ఇది చివరి ఆస్ట్రేలియా పర్యటన కావచ్చు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా కూడా దీనిని చాలా ప్రత్యేకంగా చేయాలనుకుంటోంది.

**వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడనున్న ఇద్దరు దిగ్గజాలు**



భారత క్రికెట్కు సుదీర్ఘకాలం సేవలు అందించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇప్పుడు తమ కెరీర్ చివరి దశలో ఉన్నారు. ఇద్దరు స్టార్ ఆటగాళ్లు వన్డే ప్రపంచ కప్ 2027 వరకు ఆడాలని కోరుకుంటున్నారు. ఇద్దరూ తదుపరి ప్రపంచ కప్పు గెలిచి అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలకాలని కోరుకుంటున్నారు.

విరాట్ కోహ్లి విషయానికి వస్తే ఐపీఎల్ 2025లో కూడా తన ఫామ్ను నిరూపించుకున్నాడు. చివరి మ్యాచ్లలో రోహిత్ శర్మ కూడా తన బ్యాట్తో జట్టు కోసం కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు.

# అల్కరాస్ను ఆపగలడా?




పారిస్: ఫ్రెంచ్ ఓపెన్లో ఆఖరి సమరానికి రంగం సిద్ధమైంది. ఈ తరంలో ఇద్దరు మేటి ఆటగాళ్ల మధ్య రసవత్తర పోరును చూడబోతున్నాం. పురుషుల సింగిల్స్ టైటిల్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్)తో ఇటలీ యోధుడు యానిక్ సినర్ తలపడనున్నాడు. 22 ఏళ్లకే నాలుగు గ్రాండ్స్లామ్ టైటిళ్లతో నవతరం సూపర్స్టార్గా అవతరించాడు అల్కరాస్. స్పెయిన్ దిగ్గజం రఫెల్ నాదల్ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. అతను మట్టి కోర్టులో దూకుడు చూపిస్తున్నాడు. వరుసగా రెండో టైటిల్తో రోలాండ్ గారోస్లో తన ఆధిపత్యాన్ని చాటాలని అతను ఉవ్విళ్లూరుతున్నాడు. మూడు గ్రాండ్స్లామ్లు సాధించడంతో పాటు ప్రపంచ నంబర్వన్గానూ ఎదిగిన సినర్.. వరుసగా 20 గ్రాండ్స్లామ్ మ్యాచ్ విజయాలతో జోరుమీదున్నాడు. నిరుడు ఫైనల్లో అల్కరాస్ చేతిలోనే ఓటమి పాలైన సినర్.. ఈసారి ఆ ఓటమికి బదులు తీర్చుకుని తొలి ఫ్రెంచ్ ఓపెన్ను ఖాతాలో వేసుకోవాలని చూస్తున్నాడు. ఇద్దరి ఫామ్ బాగున్నా.. అల్కరాస్కు మట్టికోర్టుపై ఉన్న పట్టు అతణ్ని ఫేవరెట్గా నిలబెడుతోంది. మరి సినర్ అతణ్ని ఎలా నిలువరిస్తాడో చూడాలి. సెమీస్లో ముసెటి (ఇటలీ)పై అల్కరాస్ పైచేయి సాధించగా.. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ముగిసిన మరో సెమీస్లో సినర్ 6-4, 7-5, 7-6 (7-3)తో వరుస సెట్లలో దిగ్గజ ఆటగాడు జకోవిచ్ను మట్టికరిపించాడు. ఓవైపు వయసు ప్రభావం, ఇంకోవైపు ఫామ్ లేమి, మరోవైపు యువ ఆటగాళ్ల జోరు.. ఈ నేపథ్యంలో దిగ్గజ ఆటగాడు నొవాక్ జకోవిచ్ ఆత్మవిశ్వాసం బాగా సన్నగిల్లినట్లే కనిపిస్తోంది. ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్లో సినర్ చేతిలో వరుస సెట్లలో ఓటమి పాలైన అనంతరం అతను మాట్లాడుతూ.. తాను రోలాండ్ గారోస్లో మళ్లీ బరిలోకి దిగడంపై సందేహం వ్యక్తం చేశాడు. "ఇక్కడ నేను ఆడిన చివరి మ్యాచ్ ఇదే అవుతుందేమో అనిపిస్తోంది. అందుకే మ్యాచ్ చివర్లో ఎక్కువ భావోద్వేగానికి గురయ్యా. ఇదే నా వీడ్కోలు మ్యాచ్ అయితే బాగానే ఉంటుంది. ఎందుకంటే గొప్ప వాతావరణంలో, అభిమానుల నుంచి గొప్ప ఆదరణ మధ్య ఈ మ్యాచ్ ఆడాను. ఇంకా ఆడాలని ఉంది కానీ.. పన్నెండు నెలల తర్వాత ఇక్కడ బరిలో దిగే స్థితిలో ఉంటానా అన్నది తెలియదు" అని జకోవిచ్ అన్నాడు.

# టీమ్ఇండియాకు కొత్త కోచ్

## ఇంగ్లాండ్తో ఐదు టెస్టుల సిరీస్



ఇంటర్నెట్ డెస్క్: త్వరలో టీమ్ఇండియా ఇంగ్లాండ్ గడ్డపై ఐదు టెస్టులు ఆడనుంది. భారత జట్టుకు ఇది కీలకమైన సిరీస్. ఎందుకంటే ఈ సిరీస్తోనే డబ్ల్యూటీసీ 2025 - 2027 ప్రారంభం కానుంది. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమ్ఇండియా కాస్త డీలా పడింది. సీనియర్ల నిష్క్రమణతో జట్టులోకి కొంతమంది యువ ఆటగాళ్లు ఎంట్రీ ఇచ్చారు. శుభ్మన్ గిల్ సారథ్యంలో కొత్త, పాత ప్లేయర్ల కలయికతో ఉన్న జట్టు ఇంగ్లాండ్ను ఏ విధంగా ఎదుర్కొంటుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ టూర్ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ను మార్చింది. ప్రస్తుతం ఈ బాధ్యతలు చూస్తున్న సోహమ్ దేశాయ్ స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన అడ్రియన్ లే రౌక్స్ను నియమించింది. ప్రస్తుతం ఆయన ఇంగ్లాండ్లో భారత జట్టుతో కలిశారు. ఆటగాళ్లతో కసరత్తులు చేయిస్తున్నారు ఆటగాళ్ల స్ట్రెంత్ అండ్ కండీషనింగ్లో అడ్రియన్ లే రౌక్స్కు మంచి అనుభవం ఉంది. ఈయన గతంలోనూ టీమ్ఇండియాకు సేవలందించారు. 2022 జనవరి నుంచి మే 2003 వరకు స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్గా పనిచేశారు. అంతేకాదు ఐపీఎల్లో పంజాబ్ కింగ్స్కు గత ఆరేళ్లపాటు కండీషనింగ్ కోచ్గా వ్యవహరించి తనదైన మార్క్ చూపించారు. వివిధ రకాల వ్యాయామాలు చేయిస్తూ ప్లేయర్ల పురోగతిని పర్యవేక్షించారు. న్యూట్రిషన్ గైడెన్స్ ఇస్తూ ఆటగాళ్ల ఫిట్నెస్ మెరుగుపడేందుకు కృషి చేశారు. ఈ సీజన్లో పంజాబ్ ఫైనల్ వరకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మరోసారి ఆయనకు టీమ్ఇండియా స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్గా అవకాశం దక్కింది.

# పవన్ కల్యాణ్ చేతుల మీదుగా 'సెలూన్ కొనికి' లాంచ్



టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో రామ్ కొనికి పేరు తెలియని సెలబ్రిటీ ఉండరు. అతను ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్కు పర్సనల్ హెయిర్ స్టైలిస్ట్. ఒక్క పవన్ కల్యాణ్కు మాత్రమే కాదు... టాలీవుడ్ టాప్ స్టార్స్, ఆర్టిస్టులు 25 మందికి పైగా రామ్ కొనికి హెయిర్ స్టైలిస్టా వర్క్ చేస్తున్నారు. అతనికి పవన్ అంటే ప్రత్యేకమైన అభిమానం. సెలబ్రిటీలకు హెయిర్ స్టైలిస్టా వ్యవహరించే రామ్ కొనికికి హైదరాబాద్, జూబ్లీ హిల్స్ ఏరియాలో 'సెలూన్ కొనికి' పేరుతో ఒక స్టూడియో ఉంది. ఇప్పుడు ఏపీలో, విజయవాడ ఎంజి రోడ్డులో మరొక స్టూడియో ఓపెన్ చేశారు. పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఆ స్టూడియో లాంచ్ ఆదివారం జరిగింది. హైదరాబాద్లో స్టూడియో లాంచ్ కూడా పవన్ చేతుల మీదుగా జరిగింది. 'రామ్' కొనికి పేరులో రాముడు ఉన్నాడు. కానీ, ఆయన పవన్ కల్యాణ్కు భక్తుడు అని, ఆయన వెంట ఎప్పుడూ కనిపించే హనుమంతుడు అని ఇండస్ట్రీలో దగ్గర నుంచి చూసే వ్యక్తులు చెప్పే మాట.

## 'కుబేర'కు డబ్బింగ్ పూర్తి చేసిన కింగ్ నాగార్జున



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. కుబేర మూవీ జూన్ 20 న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా కింగ్ నాగార్జున 'కుబేర'కు తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో నాగార్జున, శేఖర్ కమ్ముల, నిర్మాత పుష్కర్ రామోహన్ కలసి మాట్లాడుతున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ లెవెల్ కి చేరుకుంది.

## విజయ్ మిల్టన్ దర్శకత్వంలో నటుడు సునీల్

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు మరియు సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ ముఖ్య పాత్రలో నటించనుండటం గర్వకారణంగా ఉంది. తెలుగు చిత్రసీమలో విభిన్న శైలులలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సునీల్, మర్యాద రామన్న, అందాల రాముడు, పుష్ప వంటి విజయవంతమైన చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



ఆయన చేరికతో ఈ చిత్రానికి కొత్త ఉత్సాహం మరియు విస్తృత ప్రజాప్రాచుర్యం లభించనున్నది. ఈ సందర్భంగా దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ సునీల్ గారు ప్రేక్షకుల్లోకి దగ్గరయ్యే నటుడు మాత్రమే కాదు, ఒక సహజ నటనకు నిలువెత్తు ఉదాహరణ. ఈ సినిమాలో ఆయన చేయబోయే పాత్ర ఆయన ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నమైనది. ఇది హృదయానికి హత్తుకునే, చాలా సహజమైన పాత్ర. అని తెలిపారు.

## సర్దార్ 2 షూటింగ్ పూర్తి



హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన సర్దార్కి సీక్వెల్ సర్దార్ 2తో ప్రేక్షకులు ముందుకు రానున్నారు. ఫ్రీక్వెల్కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్2 కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా టీం అందరూ సెట్ లో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్ గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్.

# జూన్ 9న అఖండ 2 : తాండవం ఫస్ట్ లుక్ టీజర్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. తాజాగా కర్స్ డబుల్ అప్డేట్లతో సర్ప్రైజ్ చేశారు. అఖండ 2 ఫస్ట్ లుక్, టీజర్ జూన్ 9న, బాలకృష్ణ పుట్టినరోజుకు ఒక రోజు ముందు విడుదల కానున్నాయి. ఈ పోస్టర్లో నంది, డమరుకంతో కూడిన త్రిశూలం కనిపిస్తుంది, దాని నేపథ్యంలో విశ్వ దిక్సూచి ఉంటుంది. ఇది ఎన్బికె పుట్టినరోజుకు డబుల్ ట్రీట్ అవుతుంది. ఈ పోస్టర్ చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. సినిమా షూటింగ్ షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తుంది. డైనమిక్ ఆది పినిశెట్టి ఇంటెన్స్ పాత్రని పోషిస్తున్నారు.






# జూన్ 27న కన్నప్పను ఆశీర్వదించండి



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' విడుదలకు సిద్ధమవుతోంది. డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణు మంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్రల్లో నటించారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. జూన్ 27వ తేదీన ఈ సినిమా గ్రాండ్గా రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ వేగవంతం చేసిన టీమ్ జూన్ 7న గుంటూరులో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్లో.. డా. మోహన్ బాబు మాట్లాడుతూ .. మా అమ్మకి పుట్టుకతో రెండు చెవులు వినిపించేవి కావు. అందరూ నా వాయిస్ని మెచ్చుకుంటుంటే ఆ మాటలు మా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది అనుకునేవాడిని. జీవితంలో భయం అనేది ఉండకూడదు, తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడకూడదు, మా విద్యాలయాల్లో విద్యార్థులకు అదే నేర్పిస్తున్నాను. కన్నప్ప సినిమాని ఆ పరమేశ్వరుడు ఆశీర్వదించాడు. దాదాపు ఏడెనిమిది సంవత్సరాలు కష్టపడి ఈ సినిమా తీశాము. నా బిడ్డ ఎంత కష్టపడ్డాడు.. ఎలా ఈ సినిమా తీసాడు అనేది నేను చెప్పదలచుకోలేదు. సినిమానే మాట్లాడుతుంది. నా కంటే చిన్నవాడు, నా భావ ప్రభాస్ కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేమిద్దరం బావా బావా అని పిలుచుకుంటాం. మా మధ్య ఎన్నో ఏళ్ళ అనుబంధం ఉంది. మానవత్వం, మంచి హృదయం ఉన్నవాడు ప్రభాస్. ఇండియాలోనే కాదు, వరల్డ్ వైడ్ గా ఉన్న టాప్ హీరోలలో ప్రభాస్ ఒకడు. సినిమాలో నటించాలని కోరిన వెంటనే ఓకే చెప్పారు.

# 'మై లవ్' వీడియో సాంగ్ గ్రాండ్గా లాంచ్

'మై లవ్' అద్భుతమైన కాన్సెప్ట్ తో తీసిన మెలోడియస్ సాంగ్. తప్పకుండా అందరూ చూసి ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాం: సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో కిషోర్ తేజా టీం ప్రతిష్టాత్మక మెగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ సమర్పణలో కిషోర్ తేజా, సాత్విక లీడ్ రోల్స్లో నటించిన మై లవ్ ఆల్బమ్ సాంగ్ గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వాకాడ అప్పారావు నిర్మించిన ఈ ఆల్బమ్ ప్రేక్షకుల మనసులను హత్తుకునే భావోద్వేగంతో కూడిన సంగీతం, రిఫ్రెషింగ్ విజువల్స్తో అదిరిపోయింది. ఈ సాంగ్ కి సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించగా, క్రాంతి ఆచార్య మనసుని కదిలించే సంగీతాన్ని అందించారు. కపిల్ కపిలన్ అద్భుతంగా ఆలపించిన ఈ పాట మ్యూజికల్ లవర్స్ ని మెస్మరైజ్ చేసింది. కిషోర్ తేజా, సాత్విక కెమిస్ట్రీ లవ్లీగా వుంది. రామ్ రెడ్డి పన్నాలా కాన్సెప్ట్, డైరెక్షన్ హార్ట్ టచ్చింగ్ గా వుంది. జయపాల్ రెడ్డి నిమ్మల సినిమాటోగ్రఫీ విజువల్స్ ట్రీట్ ని అందించాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ గా వైరల్ అయ్యింది. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో కిషోర్ తేజ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మా డైరెక్టర్ రామ్ రెడ్డి ఈ పాట కోసం సినిమా స్థాయిలో కష్టపడ్డారు. చాలా అద్భుతంగా చేశారు. మా డీవోపీ జయపాల్ రెడ్డి చాలా హార్డ్ వర్క్ చేసి అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. మేమంతా ఒక టీం గా ఈ సాంగ్ ని చేయడం జరిగింది. అందుకే ఇంత అద్భుతంగా వచ్చింది. ఈ పాట తెలుగు తమిళ్ హిందీ మూడు భాషల్లో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. క్రాంతి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాట చూసి ఎలా ఉందో ఆడియన్స్ డిసైడ్ చేయాలి. మా




టీం కి మీడియా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత వాకాడ అప్పారావు గారు చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తోనే సాంగ్ ఇంత అద్భుతంగా వచ్చింది. చాలా మంచి సాంగ్ ఇది. ఆడియన్స్ అందరూ చూసి లైక్ షేర్ సబ్స్క్రైబ్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.

# తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్గా ఎన్నికైన సునీల్ నారంగ్



## 24 గంటల్లోనే రాజీనామా

తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గా ప్రముఖ నిర్మాత సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు.
ఈ రోజు హైదరాబాద్లో జరిగిన సమావేశంలో కొత్తగా ఎన్నికైన పాలక మండలిని ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్స్గా రవీంద్ర గోపాల, ఉదయ్ కుమార్ రెడ్డి కె, సెక్రటరీగా శ్రీధర్ వి ఎల్, జాయింట్ సెక్రటరీగా చంద్ర శేఖర్ రావు జే, ట్రెజరర్గా సత్యన్నారాయణ గౌడ్.బి ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ని ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారంగ్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకున్న అందరికీ ధన్యవాదాలు. ఐ విల్ దూ మై బెస్ట్'అన్నారు. సెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ.. ఇది 80వ జనరల్ బాడీ మీటింగ్. ది ఓల్డెస్ట్ ఛాంబర్. 80 ఏళ్ల క్రితం ఈ ఛాంబర్ పెట్టారు. నన్ను సెక్రటరీగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు. పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను'అన్నారు. జెమినీ కిరణ్ మాట్లాడుతూ.. సునీల్ అండ్ టీం కి ఆల్ ది వెరీ బెస్ట్. కొత్తగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు'తెలిపారు.

## కట్టలన్ కీలక పాత్రలో సునీల్

బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మార్కో విజయం తర్వాత క్యూబ్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాత షరీఫ్ మహమ్మద్, తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్టా కట్టలన్ ను అనౌన్స్ చేశారు. ఇది పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న హై-యాక్షన్ థ్రిల్లర్. ప్రముఖ నటుడు ఆంటోనీ వర్గీస్ (పేపే) హీరోగా నటిస్తున్నారు. దర్శకత్వం పౌల్ జార్జ్. ఈ చిత్రంలో కీలక పాత్రలో సునీల్ నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సునీల్ స్టయిలీష్ లుక్ లో కనిపిస్తున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది.



## 'పయనం' ప్రారంభం



రోటి కపడా రొమాన్స్ చిత్రంతో కథానాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు పొందిన సుప్రజ్ హీరోగా, 'జనక అయితే గనక' చిత్రంలో తన అభినయంతో మెప్పించిన సంగీర్తన విపిన్ నాయికగా నటిస్తున్న నూతన చిత్రం 'పయనం' ఆదివారం హైదరాబాద్లో ప్రారంభమైంది. ఛాయచిత్రాలు పతాకంపై చందురామ్ దర్శకత్వంలో స్వర్ణ కమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ క్లాప్ నివ్వగా, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక కొత్త కాన్సెప్ట్తో రూపొందిస్తున్న చిత్రమిది. డ్రామా సస్పెన్స్ థ్రిల్లర్గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఆడియన్స్ను సర్ప్రైజ్ చేసే అంశాలు చాలా ఉంటాయి. అవసరాల శ్రీనివాస్ మా చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో కనిపిస్తారు. అంతేకాదు ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ "ఈతరం ప్రేక్షకులు మెచ్చే అంశాలతో రూపొందుతున్న ఓ వైవిధ్యమైన చిత్రమిది. మంచిర్యాల, తమిళనాడు, ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం. జూలై 7 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం' అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044